/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | బుధవారం • 15-3-2022 • సంపుటి:7 • సంచిక:44 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

ఫాల్గుణమాసం, బుధవారం, తిథి: అష్టమి, సా.6.45 వరకు, నక్షత్రం: మూల, ఉ.7.33 నుంచి రేపు ఉ.6.24 వరకు, వర్జ్యం: మ.3.21-4.50 వరకు, దుర్ముహూర్తం: లేదు, రాహుకాలం: మ.12.25-మ.1.54 వరకు

'భోపాల్' అదనపు పరిహారం కేసులో..

## కేంద్రం పిటిషన్ కొట్టివేత



న్యూఢిల్లీ, మార్చి 14: భోపాల్ గ్యాస్ లీకేజీ ప్రమాద(1984) బాధితులకు అదనపు నష్టపరిహారం చెల్లించాలంటూ కేంద్రం దాఖలు చేసిన పిటిషన్‌ను మంగళవారం సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. నాలుగు దశాబ్దాల నాటి అంశాన్ని లేవనెత్తడం వెనక ఉన్న హేతుబద్ధతను ప్రశ్నిస్తూ దానిని కొట్టివేసింది. విష వాయువు లీకేజీ ప్రమాదానికి కారణమైన యూనియన్ క్బాడ్ కార్పొరేషన్ నుంచి ఈ పరిహారం రాబట్టే ఉద్దేశంతో కేంద్రం ఈ పిటిషన్ వేసింది. మూడు వేలకు పైగా మరణాలు, పర్యావరణానికి తీవ్ర హాని కలిగించిన ఈ ఘటనలో అదనంగా ..మిగతా 2లో

పుతిన్ యుద్ధంలో ఓడిపోతే..

## గద్దె దిగాల్సిందే

మాజీ దౌత్యవేత్త కీలక వ్యాఖ్యలు



మాస్కో, మార్చి 14: ఏడాదికాలంగా ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య చేపడుతోంది. రోజుల్లో ముగిద్దామనుకున్న యుద్ధంలో.. ..మిగతా 2లో

# పెద్ద నోట్ల రద్దు అట్టర్ ఫ్లాప్ షో..



దేశానికి రూ. 5 లక్షల కోట్ల నష్టం

కేంద్ర ప్రకటనే దీనికి నిదర్శనం

బీజేపీ చెప్పేదొకటి చేసేదొకటి

నోట్ల రద్దు గొప్పది కాదు కనుకే ఎవరూ మాట్లాడటం లేదు

ప్రస్తుతం కరెన్సీ చలామణి రెట్టింపైంది

రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, మార్చి 14 (మనం న్యూస్): పెద్ద నోట్ల రద్దు అట్టర్ ఫ్లాప్ అయిందని, దీని వల్ల దేశానికి రూ.5 లక్షల కోట్ల నష్టం వాటిల్లిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. పెద్ద నోట్ల రద్దు, దాని పర్యావసానాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని, దేశ ప్రజలకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ ఎల్పీ భవన్‌లో మంత్రి హరీశ్‌రావు మంగళవారం మీడియాతో మాట్లాడారు. బీజేపీ చెప్పేదొకటి, చేసేదొకటి అని, దీనికి పెద్ద ఉదాహరణ పెద్ద నోట్ల రద్దు అని పేర్కొన్నారు. నోట్ల రద్దుపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం నాడు పార్లమెంట్‌లో ఇచ్చిన సమాధానంతో నిజాలు బయటకు వచ్చాయన్నారు. నోట్ల రద్దు అట్టర్ ఫ్లాప్ షో అని కేంద్రం అంగీకరించకనే అంగీ కరించిందన్నారు. బీజేపీ చేసేది చారాన.. చెప్పేది బారానా అని విమర్శించారు. నోట్ల రద్దు గొప్పది కాదు గనుకే బీజేపీ నేతలు దీనిపై మాట్లాడటం లేదని, మౌనం అంగీకారాన్ని ..మిగతా 2లో

తెలంగాణ చరిత్రలోనే

## అత్యధిక విద్యుత్ వినియోగం

15254 మెగావాట్లుగా నమోదు

పెరిగిన సాగు విస్తీర్ణం, పారిశ్రామిక అవసరాల వల్లే

ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్‌రావు



హైదరాబాద్, మార్చి 14 (మనం న్యూస్): తెలంగాణ చరిత్రలోనే ఇవాళ అత్యధిక విద్యుత్ వినియోగం జరిగింది. మార్చి నెలలో అనుకున్న విధంగానే 15000 మెగా వాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైంది. మంగళవారం ఉదయం 10.03 నిమిషాలకు 15254 మెగా వాట్ల విద్యుత్ అత్యధిక ఫీక్ డిమాండ్ నమోదు అయ్యింది. రాష్ట్రంలో రోజురోజుకు విద్యుత్ వినియోగం పెరుగుతోంది. సాగు విస్తీర్ణం పెరగడం, పారిశ్రామిక అవసరాలు పెరగడంతో రాష్ట్రంలో విద్యుత్ వినియోగం పెరుగుతుందని ట్రాన్స్ కో, జెన్‌కో సీఎండీ ప్రభాకర్ రావు వెల్లడించారు. మొత్తం విద్యుత్ వినియోగంలో 37 శాతం వ్యవసాయ రంగానికే వినియోగింపబడుతోంది. దేశంలో వ్యవసాయ రంగానికి అత్యధిక విద్యుత్ వినియోగం చేస్తున్న రాష్ట్రం తెలంగాణ. మొత్తం విద్యుత్ వినియోగంలో దక్షిణ భారతదేశంలో తమిళనాడు మొదటి స్థానం కాగా, రెండో స్థానంలో తెలంగాణ ఉంది. నిన్న 14 138 మెగా వాట్లు కాగా రాష్ట్రం ఏర్పడిన తరువాత అత్యధిక విద్యుత్ డిమాండ్ 15254 మెగా వాట్లు రికార్డ్ స్థాయిలో నమోదు ఇదే. గత సంవత్సరం మార్చి నెలలో 14160 మెగా వాట్ల అత్యధిక విద్యుత్ వినియోగం కాగా, ఈసారి డిసెంబర్ నెలలోనే గత సంవత్సరం రికార్డ్ను అధిగమించి ఈ నెలలోనే 14750 మెగా వాట్ల ఫీక్ విద్యుత్ వినియోగం దాన్ని అధిగమించి 15254 మెగా వాట్ల ఫీక్ డిమాండ్ నమోదైంది. ఈ ఏడాది వేసవి కాలంలో 16 వేల మెగా వాట్ల డిమాండ్ వచ్చే అవకాశం ..మిగతా 2లో



'నాటు నాటు..' అనగానే

## దద్దరిల్లిన రాజ్యసభ..

ట్రిపుల్ ఆర్‌పై సభలో ప్రశంసల జల్లు

'ఆస్కార్' క్రెడిట్ మాత్రం తీసుకోవద్దు ప్లీజ్..!

బీజేపీపై ఖర్గే చమక్కులు

న్యూఢిల్లీ, మార్చి 14: విశ్వ వేదికపై తెలుగును నిలబెట్టిన ట్రిపులార్ చిత్ర బృందంపై ప్రశంసల వర్షం కురుస్తోంది. తెలుగు వారితో పాటు దేశ ప్రజలంతా సాహో రాజమౌళి అంటున్నారు. నాటు నాటు పాట పాటకు ఆస్కార్ ..మిగతా 2లో



## హెచ్3ఎన్2 వైరస్‌తో మరొకరు మృతి..

7కు చేరిన మరణాల సంఖ్య

న్యూఢిల్లీ, మార్చి 14: దేశంలో హెచ్3ఎన్2 ఇన్‌ఫ్లుయెంజా వైరస్ వేగంగా విస్తరిస్తోంది. తాజాగా ఈ వైరస్ బారిన పడిన ఓ మహిళ మరణించింది. దీంతో ఈ వైరస్ కారణంగా మరణించిన వారి సంఖ్య 7కు చేరుకుంది. జనవరి 1 నుంచి మార్చి 5 వరకు దేశంలో 451 హెచ్3ఎన్2 వైరస్ కేసులు నమోదయ్యాయి. తాజాగా గుజరాత్ రాష్ట్రంలో వడోదరలో 58 ఏళ్ల మహిళ హెచ్3ఎన్2 ఇన్‌ఫ్లుయెంజా వైరస్ కారణంగా మరణించింది. గత వారం కర్ణాటక, హర్యానాల్లో ఇద్దరు ..మిగతా 2లో



## నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేసీఆర్

9 ఏళ్లుగా ఉద్యోగ ఖాళీలు భర్తీ కాలేదు

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

నిజామాబాద్, మార్చి 14 (మనం ప్రతినిధి): నిరుద్యోగుల జీవితాలతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చెలగాటమాడుతున్నాడని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో కొనసాగుతున్న హాత్ సే హాత్ జొడో పాదయాత్ర భాగంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిపిసిసి అధ్యక్షుడు ..మిగతా 2లో

## 15న రాలేను.. 18న వస్తా...

ఎందుకు హాజరు కావాలో వివరణ ఇవ్వండి..

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

మహిళా కమిషన్‌కు లేఖ



హైదరాబాద్, మార్చి 14 (మనం న్యూస్): ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండటంతో ఢిల్లీలో బండి సంజయ్ ఉన్నారు. మరి మహిళా కమిషన్ ఇచ్చిన నోటీసులపై ఆయన స్పందించారు. కమిషన్‌కు బండి సంజయ్ లేఖ రాశారు. నేను కమిషన్ ముందుకు హాజరు కావాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? లేఖలో పేర్కొన్నారు. సంబందించిన వివరాలు ఇవ్వాలని కోరారు. నేను విచారణకు హాజరు ..మిగతా 2లో



విజయరామారావు భౌతిక కాయానికి

## నివాళులర్పించిన సీఎం

హైదరాబాద్, మార్చి 14 (మనం న్యూస్): మాజీ మంత్రి, సీబీఐ మాజీ డైరెక్టర్ కే.విజయరామారావు భౌతికకాయానికి మంగళవారం ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు నివాళులర్పించారు. విజయరామారావు సోమవారం మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సీఎం కేసీఆర్ సీబీఐ మాజీ డైరెక్టర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని ఆదేశించిన ఆయన.. ఏర్పాట్లపై అధికారులను ఆరా తీశారు.. ..మిగతా 2లో



అంధకారంలో

## కరాచీ..

40 శాతం నగరానికి పవర్ కట్

విద్యుత్ కష్టాల్లో పాకిస్థాన్

కరాచీ, మార్చి 14: ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న పాకిస్తాన్ మరిన్ని కష్టాలను ఎదుర్కొంటోంది. ఇటీవల ట్రాన్స్‌మిషన్ లైన్ ఫెయిల్యూర్ కారణంగా పాక్ రాజధానితో పాటు ప్రధాన నగరాలు, ఇతర ప్రాంతాల్లో ఒక రోజు పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. తాజాగా మరోసారి పాక్ విద్యుత్ వ్యవస్థ వైఫల్యం చెందింది. పాక్ వాణిజ్య నగరం, అతిపెద్ద నగరం అయిన కరాచీ తీవ్ర విద్యుత్ సమస్యలతో ..మిగతా 2లో

## సచివాలయానికి 3డీ ఎఫెక్ట్..

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నూతన సచివాలయం

ఈ నెల 30న ప్రారంభానికి సన్నాహాలు

తెలుగు తల్లి ఫ్లై ఓవర్ పై నుంచి వెళ్లే వాహనదారులు తెలంగాణ నూతన సచివాలయాన్ని ఆసక్తిగా చూస్తున్నారు



హైదరాబాద్, మార్చి 14 (మనం న్యూస్): సచివాలయం తెలంగాణకు తలమానికంగా సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నూతన సచివాలయాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నారు. అత్యున్నత నాణ్యతా ప్రమాణాలతో తెలంగాణ సచివాలయం రూపుదిద్దుకుంటోంది. త్వరగా పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించడంతో రాత్రి పగలు తేడా లేకుండా పనులు కొనసాగుతున్నాయి. మంత్రుల ఛాంబర్లు, సమావేశ మందిరాల నిర్మాణం శరవేగంగా సాగుతోంది. సీఎం కేసీఆర్ ఆదేశాలతో అధికారులు త్వరగా నిర్మాణాలు పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు, జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ నెల 30వ తేదీన సమీకృత కొత్త సచివాలయం ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు ..మిగతా 2లో



## సకల కళలకు ప్రభుత్వ ఆదరణ

ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ వినోద్‌కుమార్ 2

## నమ్మినవాళ్లే గొంతు కోశారు..

టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డి



2

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు

## సిట్‌కు బదిలీ




హైదరాబాద్, మార్చి 14 (మనం న్యూస్): టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసును సిట్‌కు బదిలీ చేసింది. ఈ కేసును సిట్‌కు బదిలీ చేస్తూ హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు సీపీ ఏఆర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగనుంది. ఇప్పటి వరకు ఈ కేసును బేగంబజార్ పోలీసులు దర్యాప్తు చేశారు.. ..మిగతా 2లో

**మంచిమాట**

డబ్బు ఉన్నప్పుడు ఎడాపెడా ఖర్చు చేయడం, లేనప్పుడు ఇతరుల వద్ద చేయిచాచడం వల్ల మన వ్యక్తిత్వం దెబ్బతింటుంది.

**శుభోదయం**

తెలుగు రాష్ట్రాల్లో

## డేంజర్ బెల్స్..




వేగంగా వ్యాపిస్తున్న హెచ్3ఎన్2 వైరస్

అప్రమత్తం చేసిన ఐసీఎంఆర్

ప్రజలు మాస్కులు వాడటం లేదని ఆందోళన 2



ఉద్యోగ నియామకాల ప్రక్రియపై

## సీఎస్ సమీక్ష

హైదరాబాద్, మార్చి 14 (మనం న్యూస్): రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ నియామకాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్ష నిర్వహించారు. తాత్కాలిక సచివాలయం బీఆర్కే భవన్‌లో నియామక బోర్డుల అధికారులతో శాంతి కుమారి సమీక్ష నిర్వహించారు. టీఎస్పీఎస్సీ భర్తీ చేస్తున్న అసిస్టెంట్ ఇంజినీర్ ప్రశ్నాపత్రం లీకైందని తేలడంతో.. ఉద్యోగ నియామకాలపై సీఎస్ సమీక్ష నిర్వహిస్తున్నారు. ఈ సమీక్షా సమావేశానికి టీఎస్పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్, పోలీసు ..మిగతా 2లో

## 'భోపాల్' అదనపు పరిహారం కేసులో..

(మొదటిపేజీ తరువాయి)

రూ.7,844 కోట్ల మేర పరిహారాన్ని కోరింది. గతంలో జరిగిన సెటిల్మెంట్ సమయంలో ప్రమాద తీవ్రతను సరిగా అంచనా వేయలేదని వాదించింది. అయితే విష వాయువు బాధితులకు రూ.715 కోట్ల పరిహారం చెల్లింపుపై తీర్పు వెలువడి చాలా ఏళ్లు గడిచిన తర్వాత దాఖలైన పిటిషన్‌కున్న విచారణార్హతను ప్రతివాదులు ప్రశ్నిస్తున్నారంటూ గతంలోనే కోర్టు వ్యాఖ్యానించింది. తాజాగా ఈ పిటిషన్ హేతుబద్ధతను కోర్టు ప్రశ్నించింది. 'ఇన్నేళ్ల తర్వాత ఈ సమస్యను లేవనెత్తడానికి సరైన కారణం చూపనందువల్ల కేంద్ర ప్రభుత్వ వాదనతో మేం సంతృప్తి చెందలేదు' అని కోర్టు వ్యాఖ్యానించింది. మోసం జరిగినట్లు తేలితే ఆ సెటిల్మెంట్‌ను పక్కనపెట్టవచ్చని, అయితే ఇక్కడ ప్రభుత్వం అలాంటి వాదనేమీ చేయలేదని పేర్కొంది. ఆ సెటిల్మెంట్ వేళ ఆ మొత్తం సరిపోదని ప్రభుత్వం అనలేదని గత విచారణలో భాగంగా యూసీసీ అనుబంధ సంస్థలు వెల్లడిచాయి.

## పుతిన్ యుద్ధంలో ఓడిపోతే.. గద్దె దిగాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

ఎదురుదెబ్బలు తింటోంది. పశ్చిమ దేశాల సైనిక సాయంతో పుతిన్ సేనల దాడులను ఉక్రెయిన్ తిప్పికొడుతోంది. యుద్ధంలో ఎవరికి విజయావకాశాలున్నాయనేదానిపై మాత్రం స్పష్టత లేదు. ఈ క్రమంలో రష్యా మాజీ దౌత్యవేత్త ఒకరు కీలక వ్యాఖ్యలు చేశారు. 'పుతిన్ ఈ యుద్ధంలో గెలవలేకపోతే.. ఆయన బలవంతంగా గద్దె దిగాల్సి రావొచ్చు. పుతిన్ స్థానంలోకి మరొకరు రావొచ్చు. ఆయన సూపర్ హీరో కాదు. ఆయనకు ఎలాంటి సూపర్ పవర్స్ లేవు. ఆయనొక సాధారణ నియంత. చరిత్రను చూస్తే.. ఇలాంటి నియంతలు తమ పదవులను కోల్పోయిన ఘటనలు కనిపిస్తాయి. అలాగే ఈ దురాక్రమణ దారులు యద్ధంలో ఓడిపోతే, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చకపోతే.. అలాగే వెళ్లిపోతారు' అని వెల్లడించారు. ఈ దౌత్యవేత్త పేరు బోరిస్ బొండారెవ్. రష్యా దురాక్రమణను నిరసిస్తూ ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ప్రస్తుతం బక్ముత్ ప్రాంతంలో ఉక్రెయిన్ రష్యా బలగాలు తీవ్రంగా పోరాడుతున్నాయి. ఇరువైపులా సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారు. రష్యాకు చెందిన ప్రైవేటు సైన్యం అత్యంత క్రూరమైన వ్యూహాలతో ఉక్రెయిన్‌లోని కీలక నగరమైన బక్ముత్ వద్ద పోరాడుతోందని ఇదివరకు వార్తలు వచ్చాయి. దాంతో పెద్దసంఖ్యలో ప్రజలు వలస వెళ్లిపోతున్నారని తెలుస్తోంది.

## హెచ్3ఎన్2 వైరస్‌తో మరొకరు మృతి..

(మొదటిపేజీ తరువాయి)

మరణించారు. దేశంలోనే తొలిసారిగా కర్ణాటకలోని హసన్‌లో 82 ఏళ్ల వ్యక్తి హెచ్3ఎన్2తో మరణించాడు. ఇదిలా ఉంటే కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ హెచ్3ఎన్ 2 వైరస్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మాస్కులు ధరించాలని సూచించింది. మార్చి నెల చివరి వరకు ఈ వైరస్ కేసులు తగ్గుముఖం పడగాయని తెలిపింది. కోవిడ్ లక్షణాలు ఉన్న హెచ్3ఎన్2 ఇన్ఫ్లుయెంజా వల్ల ప్రజలు ఆందోళన చెందున్నారు. శ్వాస సమస్యలతో ఆస్పత్రులకు క్యూ కడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. పరిస్థితిని గమనిస్తున్నట్లు కేంద్ర వైద్యరోగ్య శాఖ తెలిపింది. వ్యాధి బారిన పడినవారు 3 నుండి 5 రోజుల వరకు జ్వరం, నిరంతర దగ్గు, చలి, శ్వాస ఆడకపోవడం, గురక, ముక్కు కారటం, వికారం, గొంతు నొప్పి, శరీర నొప్పి కొన్ని సందర్భాల్లో అతిసార లక్షణాలు కలిగి ఉంటున్నారు. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసీఎంఆర్) వైరస్ సోకిన వ్యక్తులు డాక్టర్లను సంప్రదించకుండా మందులు వాడొద్దని, యాంటీ బయాటిక్స్ వాడకూడదని సలహా ఇచ్చింది. రద్దీగా ఉండే ప్రాంతాల్లో తప్పకుండా మాస్కులు ధరించాలని, దగ్గు, తుమ్ముల ద్వారా ఈ వైరస్ ఇతర వ్యక్తులకు వ్యాపిస్తుందని తెలిపింది. పిల్లలు, వృద్ధుల్లో, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న రోగుల్లో ఈ వైరస్ మరింత ప్రమాదకారిగా మారుతోంది.

## సచివాలయానికి 3డీ ఎఫెక్ట్..

(మొదటిపేజీ తరువాయి)

సన్నాహాలు మొదలయ్యాయి. తెలుగు తల్లి ఫ్లై ఓవర్ పై నుంచి వెళ్లే వాహనదారులు నూతన సచివాలయాన్ని ఆసక్తిగా చూస్తున్నారు.

**ప్రత్యేకతలు ఇవే..**

అద్భుతమైన గ్రీనరీ, వాటర్ ఫౌంటెన్లతో ఇక్కడి ల్యాండ్ స్కేప్ చూపరులకు కనువిందు చేయనుంది. ఎత్తైన ప్రహరీ, విశాలమైన పార్కింగ్ ప్లేస్, హెలిపాడ్లతో సహా అన్ని ఆధునిక హంగులతో ఇంటిగ్రేటెడ్ సెక్రటేరియట్ ను నిర్మించారు. ఉద్యోగుల కోసం, సందర్శకుల కోసం క్యాంటీన్, పోస్ట్ ఆఫీస్, బ్యాంకు, ప్రత్యేకమైన పార్కింగ్ లాంటి సకల సౌకర్యాలను కల్పించారు. బిల్డింగు 6 వ అంతస్తులో ముఖ్యమంత్రి, ఆయన సిబ్బంది కొలువుదీరనున్నారు. సీఎం ఛాంబర్‌కు అనుసంధానంగా ఒక భారీ మీటింగ్ హాలును ఏర్పాటు చేశారు. ప్రధాన కార్యదర్శి, సంబంధిత సిబ్బంది ఛాంబర్లు కూడా ఇదే అంతస్తులో ఉండనున్నాయి. మొదటి అంతస్తును సాధారణ పరిపాలన, ఆర్థికశాఖలకు కేటాయించారు. ఇక క్యాబినెట్ సమావేశాలు నిర్వహించడానికి వీలుగా విశాలమైన హాలు, ఒక బాంక్వెట్ హాలు, మరో పెద్ద ఆడిటోరియం, దేశవిదేశాల నుంచి ముఖ్య అతిథులు, ప్రతినిధులు వస్తే అక్కడే భేటీ అయ్యేలా ఏర్పాట్లు, ప్రతి అంతస్తులో మంత్రుల ఛాంబర్లకు అనుసంధానంగా సమావేశ మందిరాలను కూడా ఏర్పాటు చేశారు. విశిష్ట అతిథులు వస్తే సమావేశం అయ్యేలా తూర్పు వైపు పోర్టికో పై భాగంలోని మధ్య గుమ్మటంలో హుస్సేన్ సాగర్ లేక్ వ్యూతో ఏర్పాటు చేసిన మీటింగ్ హాలు కొత్త సచివాలయంకు హైలైట్ అని చెప్పొచ్చు. ఇక రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు, జాతీయ పండుగల సందర్భంగా సౌధం మొత్తాన్ని విద్యుత్ దీపాలతో వెలిగించడానికి జాతీయ జెండా, ఇతర లైటింగులను శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా విశ్వనగరం హైదరాబాదులో పూర్తి ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోన్న పరిపాలనాసౌధం 3 డీ యానిమేషన్ సచివాలయానికే కనువిందు చేయనుంది.

## నమ్మినవాళ్లే గొంతు కోశారు..

హైదరాబాద్, మార్చి 14 (మనం న్యూస్): అసిస్టెంట్ ఇంజినీర్ పరీక్షపై బుధవారం నిర్ణయం తీసుకోనున్నట్లు టీఎస్పీఎస్సీ ఛైర్మన్ జనార్ధన్ రెడ్డి తెలిపారు. టీఎస్పీఎస్సీ పేపర్ల లీకేజీ వ్యవహారంపై ఆయన మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దురదృష్టకరమైన వాతావరణంలో మీడియా సమావేశం నిర్వహించాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను అరికట్టేందుకు సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. టీఎస్పీఎస్సీ వెబ్‌సైట్‌లో 30లక్షల మంది వన్ టైమ్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఈ విధానాన్ని యూపీఎస్సీ కూడా ప్రశంసించిందన్నారు. యూపీఎస్సీకి 2వేల మంది ఉద్యోగులు ఉంటారని తెలిపారు. ఏపీపీఎస్సీ ఉన్నప్పుడు సగటున ఏటా 4వేల ఉద్యోగాలు భర్తీ చేసేవారని చెప్పారు. తెలంగాణ వచ్చాక దాదాపు 35వేల ఉద్యోగాల భర్తీ అవుతున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ప్రస్తుతం 25వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. గతేడాది ఏప్రిల్లో గ్రూప్-1 నోటిఫికేషన్ ఇచ్చామని, అక్టోబర్ 16న పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా ఎక్కడాలేని విధంగా మల్టిపుల్ జబ్లింగ్ పద్ధతిని అనుసరించామన్నారు. 500 గ్రూప్-1 పోస్టులకు దాదాపు 2.87లక్షల మంది రాశారని చెప్పారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ ప్రశ్నలు, సమాధానాలు మల్టిపుల్ జంబ్లింగ్ పద్ధతిని తీసుకువచ్చామని, ఎట్టిపరిస్థితుల్లోనూ అక్రమాలు జరగొద్దనే ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష అనంతరం అభ్యంతరాల స్వీకరణకు 5 రోజులు సమయం ఇచ్చామన్నారు. నిపుణులను సంప్రదించిన తర్వాత గ్రూప్-1 ఫైనల్ కీ ఇచ్చినట్లు చెప్పారు.

# పెద్ద నోట్ల రద్దు.. అట్టర్ ఫ్లాప్ షో..

(మొదటిపేజీ తరువాయి)

సూచిస్తోందన్నారు. నోట్ల రద్దుతో నకిలీ కరెన్సీ తగ్గకపోగా 54 శాతం పెరిగింది అని ఆర్బీఐ గణాంకాలు చెబుతున్నాయని వివరించారు మంత్రి హరీశ్ రావు. నోట్ల రద్దు మొదటి లక్ష్యం దొంగ నోట్లు అరికట్టడం అని, అయితే, ఇది అట్టర్ ఫ్లాప్ అయ్యిందని ఎద్దేవా చేశారు. కరెన్సీ చలామణి తగ్గించి డిజిటల్ పేమెంట్స్ పెంచడం నోట్ల రద్దు మరో లక్ష్యం అంటూ.. ఇది కూడా అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. కరెన్సీ చలామణి రెట్టింపు అయ్యిందని, నోట్ల రద్దుకు ముందు కరెన్సీ చలామణి జీడీపీలో 11 శాతం ఉంటే ఇపుడు 13 శాతానికి పెరిగిందని పేర్కొన్నారు హరీశ్ రావు. పెద్ద నోట్ల చలామణి నోట్ల రద్దు తర్వాత రెట్టింపు అయ్యిందన్నారు మంత్రి హరీశ్ రావు. 500, 1000 నోట్ల రద్దు అని చెప్పి ఏకంగా, రూ. 2 వేల నోటు తెచ్చారని, ఫలితంగా పెద్ద నోట్ల వినియోగం మరింత పెరిగిందన్నారు. పెద్ద నోట్ల వాడకం పతిమితం చేయాలనుకున్నారని, కానీ విపరీతంగా పెరిగిందన్నారు. సీబీడీటీనే నల్ల ధనం భారీగా పెరిగిందని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. 592 కేసుల్లో రూ.40 వేల కోట్ల నల్లధనం పట్టుకున్నారని, నోట్ల రద్దుతో నల్లధనం ఉండదని లక్ష్యం పెట్టుకుని దాంట్లో కూడా అట్టర్ ఫ్లాప్ అయ్యారని బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు మంత్రి హరీశ్ రావు. నోట్ల రద్దుతో తీవ్రవాద కార్యకలాపాలు, మాదక ద్రవ్యాల రవాణా తగ్గుతాయని భ్రమింపజేశారని విమర్శించారు. ఈ మూడో లక్ష్యం కూడా అట్టర్ ఫ్లాప్ అయ్యిందన్నారు. ప్రణాళిక లేకుండా, ఆలోచన రహితంగా నోట్ల రద్దు చేసి, దేశ ఆర్థిక వ్యవస్థను కుదేల్ చేశారని కేంద్ర ప్రభుత్వ విధానాలను తులనాడారు. దేశ ఆర్థిక వ్యవస్థకు రూ. 5 లక్షల కోట్ల నష్టం జరిగిందన్నారు. నోట్లు మార్చుకోవడానికి లైన్లలో నిలబడి 108 మంది మరణించారని గుర్తు చేశారు మంత్రి హరీష్ రావు. మరెంతో మంది పరోక్షంగా దెబ్బ తిన్నారన్నారు. 62 లక్షల మంది ఉపాధి కోల్పోయారన్నారు. కొత్త నోట్ల ముద్రణకు రూ. 21 వేల కోట్లు ఖర్చు పెట్టారని, ఈ మొత్తంతో ఒక ప్రాజెక్టు పూర్తయ్యి ఉండేదన్నారు మంత్రి హరీష్ రావు. నోట్ల రద్దుతో 50 రోజుల్లో అంతా బాగుంటుందని పెద్దలు భరోసా ఇచ్చారని, 2 వేల రోజులైనా ఏం మార్పు రాలేదని విమర్శించారు హరీశ్ రావు. బీజేపీ వేసే ప్రతి అడుగు పేద ప్రజలపై పిడుగులా మారిందని వ్యాఖ్యానించారు మంత్రి హరీష్ రావు. నీతి ఆయోగ్ నేతి బీర కాయలో నెయ్యి చందంగా మారిందని విమర్శించారు. అప్పులు చేయడం, తప్పులు చేయడం బీజేపీ విధానంగా మారిందన్నారు. కేంద్రం ప్రతి రోజూ చేస్తున్న అప్పు రూ. 4,618 కోట్లు కాగా, కోటీ ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పు మోదీ హయాంలో తెచ్చారన్నారు. రైతుల కోసం తెచ్చిన నల్ల చట్టాలపై క్షమాపణ చెప్పిన ప్రధాని మోదీ.. నోట్ల రద్దు పై కూడా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్విస్ బ్యాంకుల్లో నల్ల ధనం తగ్గకపోగా పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం నోట్ల రద్దుపై తక్షణమే శ్వేత పత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు హరీశ్ రావు. విదేశీ మారక నిల్వలు, రూపాయి విలువ రోజు రోజుకు తగ్గిపోతున్నాయని, అయినా కేంద్ర ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేదని విమర్శించారు మంత్రి హరీష్ రావు. బీజేపీ ది డొల్ల ప్రచారం అని విమర్శించారు. ప్రజలను భ్రమల్లో ఉంచడం బీజేపీ విధానం అని దుయ్యబట్టారు. బీజేపీ వాగ్దానాల అమలుపై శ్వేత పత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు హరీష్ రావు. అన్నింట్లో దేశాన్ని దిగజార్చిన బీజేపీ.. మత పిచ్చి పెంచడంలో మాత్రం విజయం సాధించిందన్నారు. 'బీజేపీ కో హఠావో దేశ్ కో బచావో' అనేదే తమ నినాదం అని మంత్రి హరీష్ రావు నినదించారు. ప్రధాని మీద నమ్మకంతో నాడు పెద్ద నోట్ల రద్దును సమర్థించామని, కానీ, వారు చెప్పిన లక్ష్యాలను ఆచరణలో చూపలేదన్నారు. ప్రజలకు ఎదురైన ఇబ్బందులను ప్రస్తావించి తీరాల్సిందేనన్నారు.

# 'నాటు నాటు..' అనగానే దద్దరిల్లిన రాజ్యసభ..

(మొదటిపేజీ తరువాయి)

అవార్డు దక్కడం దేశ ప్రజల విజయంగా భావిస్తున్నారు. బెస్ట్ ఒరిజినల్ క్యాటగిరీలో ఆస్కార్ అవార్డు అందుకున్న నాటు నాటు సాంగ్‌తో ఆస్కార్ వేదిక దద్దరిల్లిన విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే దేశ గర్వాన్ని విశ్వవేదికపై నిలబెట్టిన ట్రిపులార్ చిత్ర బృందానికి సినీ పరిశ్రమ మొదలు రాజకీయ నాయకుల వరకు శుభాకాంక్షలు చెబుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా పార్లమెంట్ సమావేశాల్లోనూ ట్రిపులార్ చిత్రానికి గౌరవం దక్కింది. ఆస్కార్ వేదిక చరిత్ర సృష్టించిన మన తెలుగు ట్రిపులార్ గురించి రాజ్యసభలోనూ ప్రశంసలు వెల్లువెత్తాయి. రాజ్యసభ ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ ట్రిపులార్ చిత్ర యూనిట్‌ను అభినందించారు.. ఆయన నాటు నాటు అంటూ మొదలు పెట్టగానే సభలో ఉన్న సభ్యుల చప్పట్లతో సభ ఒక్కసారిగా దద్దరిల్లిపోయింది. అలాగే బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ ఫిల్మ్‌గా అవార్డు గెలుచుకున్న 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' టీమ్‌కు కూడా రాజ్యసభ ఛైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ విజయాలు భారతీయ కళాకారుల అపారమైన ప్రతిభ, అపారమైన సృజనాత్మకత అంకితభావాని తెలియజేస్తాయన్నారు. నిజానికి ఇది మన గ్లోబల్ గుర్తింపు అంటూ ప్రశంసించారు. ఇదిలా ఉంటే పార్లమెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాలు నేటి నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. ఆర్థిక బిల్లుకు ఎలాగైనా ఆమోదం పొందాలని అధికార బీజేపీ వ్యూహంగా కనిపిస్తోంది. అదాని వ్యవహారం,. రాజకీయ ప్రత్యర్థులపై దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పడం వంటివి ప్రస్తావించి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని ప్రతిపక్షాలు పక్కా ప్లాన్ చేశాయి.

### మోదీగారు మీ ఖాతాలో మాత్రం వేసుకోకండి..

భారతదేశానికి రెండు ఆస్కార్ అవార్డులు దక్కడంపై రాజ్యసభలో కాంగ్రెస్ ప్రెసిడెంట్ మల్లిఖార్జున్ ఖర్గే స్పందించారు. ట్రిపులార్‌తో పాటు, ది ఎలిఫెంట్ విస్పర్స్ చిత్రయూనిట్స్‌కి ఖర్గే శుభాకాంక్షలు తెలిపారు. అయితే ఈ సందర్భంలో ప్రధాని మోదీకి తనదైన శైలిలో చురకలు అంటించారు ఖర్గే. ఆస్కార్ విజయాలను మోదీ గారు తమ ఖాతాలో వేసుకోకండి అంటూ చమత్కరించారు.

### బీజేపీపై ఖర్గే చమక్కులు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇటీవల లండన్‌లో చేసిన వ్యాఖ్యలపై ఉభయ సభల్లో అధికార, విపక్ష నేతల మధ్య వాడీవేడి వాదనలు జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే.. భారత్‌కు రెండు ఆస్కార్లు రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రాజ్యసభలో చేసిన వ్యాఖ్యలు నవ్వులు పూయించాయి. 'మేమే దర్శకత్వం చేశాం.. స్టోరీ రాశామంటూ ఈ అవార్డుల క్రెడిట్‌ను బీజేపీ, ప్రధాని మోదీ మాత్రం తీసుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నానం'టూ చమక్కులు విసరడంతో సభలోని వారంతా నవ్వుల్లో మునిగిపోయారు. అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ రెండూ దక్షిణాదికి చెందిన చిత్రాలు కావడం తమకెంతో గర్వకారణమన్నారు. అయితే, ఈ అవార్డుల క్రెడిట్‌ను అధికార పార్టీ తీసుకోకూడదనేదే తన ఏకైక విజ్ఞప్తి అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. 'భారతీయ చిత్రాలకు ఆస్కార్ అవార్డులు రావడం గర్వకారణం. అయితే, నా విజ్ఞప్తి ఏంటంటే.. అధికార పార్టీ ఈ క్రెడిట్ తీసుకోకూడదు. మేమే దర్శకత్వం వహించాం.. మేమే రాశాం.. ప్రధాని మోదీ దర్శకత్వం వహించారు.. ఇలా అనొద్దు. అదొక్కటే నా అభ్యర్థన. ఇందులో దేశ సహకారం ఉంది' అని పేర్కొన్నారు.

ఖర్గే వ్యాఖ్యలపై విపక్ష నేతలే కాకుండా.. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్, అధికార పక్షనేత పీయూష్ గోయల్, విదేశాంగ మంత్రి డా.ఎస్.జైశంకర్, ఆరోగ్యశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ తదితరులు నవ్వుతూ కనిపించారు. అంతకుముందు పీయూష్ గోయల్ సైతం ఆస్కార్ విజేతలను అభినందించారు. ఆర్ఆర్ఆర్ చిత్ర రచయిత పార్లమెంట్ సభ్యుల్లో ఒకరంటూ.. విజయేంద్ర ప్రసాద్ పేరును ప్రస్తావించారు. ఆయన సహకారాన్ని గుర్తించాలన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో డేంజర్ బెల్స్..

న్యూఢిల్లీ, మార్చి 14: దేశాన్ని అతలాకుతలం చేసిన కరోనా మహమ్మారిని మరువకముందే మరో వణికిస్తోంది. దేశంలో వైరస్ హెచ్3ఎన్2 వేగంగా వ్యాపిస్తోంది. అన్ని రాష్ట్రాల్లో ఈ వైరస్ కేసులు నమోదవుతున్నాయి. తాజాగా హెచ్3ఎన్2 తెలుగు రాష్ట్రాలకు పాకింది. ఈ మేరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఐసీఎమ్ఆర్ అప్రమత్తం చేసింది. తెలుగు రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున సభలు, సమావేశాలు జరుగుతుండడం, వైద్యం కోసం తెలుగు రాష్ట్రాలకు క్యూకడుతున్న విదేశీయులు, ఊపందుకున్న పర్యాటకం వెరసి..హెచ్3ఎన్2 వైరస్ వేగంగా వ్యాపించేందుకు కారణమవుతున్నాయని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రజలు మాస్కులు వాడటం లేదని కూడా వెల్లడించాయి. కరోనా కేసులు తగ్గిన తర్వాత ఇప్పుడు భారత్‌లో హెచ్3ఎన్2 రకం వైరస్ బారిన పడేవారి సంఖ్య ఎక్కువైంది. సాధారణ జలుబు, ఫ్లూ జ్వరంలాగే దీన్ని కూడా లైట్ తీసుకున్నారు. అయితే, ఇప్పుడు దేశవ్యాప్తంగా వైరస్ విజృంభిస్తోంది. మరణాల సంఖ్య కూడా క్రమక్రమంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తత ప్రకటించింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎత్తున సభలు, సమావేశాలు జరుగుతుండడం, వైద్యం కోసం విదేశీయులు క్యూకట్టడం, పర్యాటకం కూడా ఊపందుకున్న నేపథ్యంలో హెచ్3ఎన్2 వైరస్ వేగంగా వ్యాపించేందుకు కారణమవుతున్నాయని సంబంధిత వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రజలు మాస్కులు వాడటం లేదని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటివరకు 21 హెచ్3ఎన్2 ఇన్‌ఫ్లుయెంజా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. తిరుపతిలోని వీఆర్డీఏల్లో నిర్వహించిన పరీక్షల్లో జనవరిలో 12, ఫిబ్రవరిలో 9 పాజిటివ్ కేసులు నమోదయ్యాయని వైద్య విద్య సంచాలకులు డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. హెచ్3ఎన్2 అనేది ఇన్‌ఫ్లుయెంజా ఎ టైప్ వేరియంట్ వల్ల వచ్చే వైరల్ ఇన్ఫెక్షన్ అని, ఇది శ్వాసనాళంపై ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు. వైరల్ ఇన్ఫెక్షన్ జనసమూహంలో తిరడం లేదా తరగతి గదులు, కార్యాలయాలు, ఇతర బహిరంగ ప్రదేశాల్లో ఉండే వారిని ప్రభావితం చేస్తుంది. ఇది సోకిన వ్యక్తి ద్వారా దగ్గు లేదా తుమ్ము ద్వారా వ్యాపిస్తుంది. వైరస్ సోకిన వారిలో జ్వరం,దగ్గు,గొంతునొప్పి, ముక్కు కారటం, తలనొప్పి, కళ్లు తిరగడం, వాంతులు లాంటి లక్షణాలు ఉంటాయి వైద్యులు చెబుతున్నారు. మరోవైపు తెలంగాణలో కేసులు మరింత పెరిగిన పక్షంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు ప్రారంభించాలనే యోచనలో రాష్ట్ర ఆరోగ్య శాఖ అధికారులు ఉన్నారు. రాష్ట్రంలోని నాలుగు కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వం కూడా పరిస్థితిపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తోంది. ప్రజల్లో హెర్డ్ ఇమ్యూనిటీతో హెచ్3ఎన్2 వ్యాప్తికి అడ్డుకట్ట పడుతుందని కొందరు వైద్యులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం రక్తనమూనాలను వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్కు పంపిస్తున్నట్టు ఫీవర్ హాస్పిటల్ వైద్యులు తెలిపారు. కేసులు సంఖ్య పెరిగితే వ్యాధి నిర్ధారణ పరీక్షలను ఫీవర్ ఆసుపత్రితో పాటూ వరంగల్, ఆదిలాబాద్లోనూ ప్రారంభిస్తామని చెప్పారు. కొవిడ్, చికున్గున్యా నిర్ధారణ పరీక్షల కోసం వినియోగించిన ఎక్విప్మెంట్‌తోనే హెచ్3ఎన్2 వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుపుతున్నట్టు వెల్లడించారు.

## ఉద్యోగ నియామకాల ప్రక్రియపై సీఎస్ సమీక్ష

(మొదటిపేజీ తరువాయి)

నియామక బోర్డు ఛైర్మన్ శ్రీనివాస్ రావు, గురుకుల నియామక బోర్డు కార్యదర్శి మల్లయ్య భట్టు, వైద్య నియామక బోర్డు జేడీ గోపీకాంత్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్ రాస్, జీఏడీ ముఖ్య కార్యదర్శితో పాటు పలువురు అధికారులు హాజరయ్యారు.

## టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు సిట్‌కు బదిలీ

(మొదటిపేజీ తరువాయి)

అసిస్టెంట్ ఇంజినీర్ ప్రశ్నాపత్రం లీకేజీకి సంబంధించి నిందితులపై 409, 420, 120(బీ) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అసిస్టెంట్ ఇంజినీర్ ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో 9 మంది నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించింది నాంపల్లి కోర్టు. ఏ3 రేణుకను చంచల్‌గూడ మహిళా జైలుకు తరలించారు. మిగతా 8 మందిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ నెల 5వ తేదీన జరిగిన అసిస్టెంట్ ఇంజినీర్ రాతపరీక్ష ప్రశ్నాపత్రం లీకైందని సమాచారం అందడంతో.. టీఎస్పీఎస్సీ అధికారులు అప్రమత్తమైన సంగతి తెలిసిందే. ఈ నెల 12న జరగాల్సిన టీపీబీవో, 15, 16 తేదీల్లో జరగాల్సిన వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల రాతపరీక్షలను రద్దు చేసింది టీఎస్పీఎస్సీ. ఏఈ పేపర్ లీక్ కేసులో టీఎస్పీఎస్సీలో సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్ రాజశేఖర్రెడ్డిని ఉద్యోగంలో నుంచి తొలగించారు. అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ప్రవీణ్కుమార్ను సస్పెండ్ చేశారు. గురుకుల ఉపాధ్యాయురాలు రేణుక, ఆమె భర్త డీఆర్డీఏలో టెక్నికల్ అసిస్టెంట్ ఢాక్య, కానిస్టేబుల్ శ్రీనివాస్‌తో పాటు మరో నలుగురిని రిమాండ్‌కు తరలించారు.

## అంధకారంలో కరాచీ..

(మొదటిపేజీ తరువాయి)

సతమతం అవుతోంది. కరాచీ నగరంలో 40 శాతం ప్రాంతాలకు వి ద్యుత్ సరఫరా నిలిచిపోయింది. హైటెన్షన్ ట్రాన్స్‌మిషన్ లైన్ ఫెయిల్యూర్ కారణంగా పాకిస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో నిన్న భారీ విద్యుత్తు అంతరా యం ఏర్పడింది. దీని ఫలితంగా అనేక గ్రిడ్ స్టేషన్లు విఫలమయ్యాయని అక్కడి మీడియా వెల్లడించింది. కరాచీలోని నుమాయిష్ నుమాయిష్ చౌరంగి, సద్దర్, లైన్స్ ఏరియా, పంజాబ్ కాలనీ, గులిస్తాన్-ఎ-జౌహర్, కోరంగి ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. అయితే నగరానికి విద్యుత్ సరఫరా చేస్తున్నకే ఎలక్ట్రిక్ కంపెనీ నుంచి ఇప్పటి వరకు ఎలాం టి అధికార ప్రకటన రాలేదు. మంగళవారం ఉదయం 7.34 గంటలకు నేషనల్ గ్రిడ్ ఫ్రీక్వెన్సీలో ఇబ్బందులు ఎదురయ్యాయి. నేషనల్ గ్రిడ్ ఫ్రీక్వెన్సీలో హెచ్చుతగ్గుల మూలంగా పాకిస్తాన్‌లో విద్యుత్ అంతరాయం ఏర్పడుతోంది. జనవరి నెలలో కరాచీ నగరం ఇలాగే అంధకారంలో చిక్కుకుంది. కరాచీ, ఇస్లామాబాద్, లాహోర్, పెషావర్ తో సహా అన్ని ప్రధాన నగరాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

## జులైలో విశాఖ వెళ్తున్నాం..

(మొదటిపేజీ తరువాయి)

అంశాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించగా, అసెంబ్లీలో ప్రవేశపెట్టే 15 బిల్లులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కొత్త ఇండస్ట్రియల్ పాలసీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 2023-27 పారిశ్రామిక విధానానికి సైతం కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ముందుగా, స్పీకర్ తమ్మినేని సీతారాం అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది. 24 వరకు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని బీఏసీ నిర్ణయించింది. 9 రోజులపాటు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. ఈ నెల 16న బడ్జెట్ ప్రవేశపెట్టాలని బీఏసీలో నిర్ణయం తీసుకున్నారు.

## 24 వరకు అసెంబ్లీ..

(మొదటిపేజీ తరువాయి)

ఈ నెల 16వ తేదీన అంటే గురువారం రోజు అసెంబ్లీలో ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి. మరోవైపు.. ఆదివారం కావడంతో ఈ నెల 19వ తేదీన.. ఉగాది సందర్భంగా ఈ నెల 22వ తేదీన అసెంబ్లీకి సెలవు ప్రకటించారు.. స్పీకర్ అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్, మంత్రులు బుగ్గన, పెద్దిరెడ్డి, జోగి రమేష్, ప్రసాద్‌రాజు, శ్రీకాంత్‌రెడ్డి, టీడీపీ నుంచి అచ్చెన్నాయుడు హాజరయ్యారు. ఈ సమావేశాల్లో 20 అంశాలపై చర్చించాలని అడిగినట్టు అచ్చెన్నాయుడు తెలిపారు. ఇక, గవర్నర్ ప్రసంగాన్ని మధ్యలోనే తెలుగుదేశం పార్టీ సభ్యులు వాకౌట్ చేసిన విషయం విదితమే.. ప్రసంగంలోని అన్ని అబద్ధాలు చెబుతున్నారంటూ నిరసన వ్యక్తం చేసిన టీడీపీ.. ముఖ్యంగా ప్రాజెక్టుల అంశంపై అభ్యంతరం వ్యక్తం చేసింది.. ఈ అబద్ధాలు వినలేమంటూ అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు.

## తెలంగాణ చరిత్రలోనే అత్యధిక విద్యుత్ వినియోగం

(మొదటిపేజీ తరువాయి)

ఉంది. ఎంత డిమాండ్ వచ్చిన సరఫరాకు అంతరాయం లేకుండా సరఫరా చేస్తామని ప్రభాకర్రావు తెలిపారు. మార్చి నెలలో 15000 మెగా వాట్ల విద్యుత్ డిమాండ్ నమోదు అవుతుందని ముందే ఊహించాం. అందుకు సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు విద్యుత్ సరఫరా కు ఏర్పాట్లు చేశాం. రాష్ట్ర రైతాంగంకు,అన్ని రకాల వినియోగదారులకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తామని సీఎండీ అన్నారు.

## 15న రాలేను.. 18న వస్తా...

(మొదటిపేజీ తరువాయి)

అవ్వడానికి ముందే ఆ వివరాలు ఇస్తే నేను కమిషన్ ముందు వివరణ ఇచ్చేందుకు నాకు సులభం అవుతుందని పేర్కొన్నారు. పార్లమెంట్ సమావేశాలు ఉన్న నేపథ్యంలో ఈ నెల 15న హాజరు కాలేనని స్పష్టం చేశారు. ఈ నెల 18న హాజరు అవుతానని తెలిపారు. ఆ రోజు కమిషన్ ఎప్పుడు టైం ఇస్తే అప్పుడు వచ్చి వివరణ ఇస్తానని బండి సంజయ్ లేఖలో వివరించారు. కాగా.. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి రాష్ట్ర మహిళా కమిషన్ సోమవారం నాడు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.. ఈ నెల 15న ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మహిళా కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఢిల్లీ లిక్కర్ స్కాం విషయంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను విమర్శిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారని బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై బండి సంజయ్ పై చర్యలు తీసుకోవాలని కూడా బీఆర్ఎస్ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కూడా బండి సంజయ్ వ్యాఖ్యలను సమర్థించబోనని వ్యాఖ్యనించారు. ఈ వ్యాఖ్యలను సుమోటోగా తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ తీసుకుంది. ఈ నెల 15 తేదీన విచారణకు రావాలని మహిళా కమిషన్ నోటీసులను జారీ చేసింది. అయితే మహిళా కమిషన్ నోటీసులకు బండి సంజయ్ రాసిన లేఖ ఇప్పుడు సంచలనంగా మారింది.

## విజయరామారావు భౌతిక కాయానికి నివాళులర్పించిన సీఎం

(మొదటిపేజీ తరువాయి)

సమావేశంలో ఎమ్మెల్సీలు మధుసూధనాచారి, కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, జీవన్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు శ్రావణ్ కుమార్ రెడ్డి, నారదాసు లక్ష్మణ్రావు, డీజీపీ అంజనీకుమార్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఉన్నారు.

## నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి మాట్లాడారు. విద్యార్థుల బలిదానాలతోనే తెలంగాణ ఏర్పడిందని, 9 ఏళ్లుగా ఉద్యోగ ఖాళీలు భర్తీ కాలేదని, ఆయన ఆరోపించారు. తెలంగాణలో జరిగిన విద్యార్థి ఆత్మహత్య లన్నీ ముమ్మాటికి కేసీఆర్ వల్లే విద్యార్థుల నిరుద్యోగుల హత్యలు జరిగాయని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 30 లక్షల మందినిరుద్యోగులు వివరాలు రహస్యంగా ఉంచారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడం వల్లనిరుద్యోగుల జీవితాలతో కేసీఆర్ చలగాటమాడుతున్నారని ఆయన మండిపడ్డారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ నిర్లక్ష్యం వల్ల పారదర్శకంగా పరీక్షలు నిర్వహించలేని పరిస్థితి సీఎం కేసీఆర్ అసమర్థతకు నిదర్శనం అని ఆయన అన్నారు. పేపర్ లీకేజీ వ్యవహారంలో ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని ఆయన సూచించారు. పేపర్ లీకేజ్ వ్యవహారంపై తక్షణమేసిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పేపర్ లీకేజ్ విషయంలో తమ ఫ్యామిలీకి సంబంధం లేదని కేసీఆర్ నిరూపించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. కేటీఆర్ బంధువులకు ఇంటర్ పేపర్ వాల్యూయేషన్ ఇచ్చారని ఆయన అన్నారు. ప్రశ్నాపత్రాల స్ట్రాంగ్ రూమ్‌లోకి ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఎలా వెళ్ళాడుని, దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుతో పాటు విద్యాశాఖ మంత్రిపై ఉందని ఆయన అన్నారు. తక్షణమే నిందితులను అరెస్ట్ చేసిఈ కేసును పోలీసులు సుమోటాగా స్వీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే సీతక్క, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతి రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, నగేష్ రెడ్డి తోపాటు పలువురు నాయకులు ఉన్నారు.

## సకల కళలకు ప్రభుత్వ ఆదరణ

హైదరాబాద్, మార్చి 14 (మనం న్యూస్): కళాకారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, సకల కళలను ఆదరిస్తుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం ఎల్బీ స్టేడియం ప్రాంగణంలో నటరాజ్ అకాడమీ, మాంగళ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'కేసీఆర్ ఉండగా.. ప్రతి రోజూ కళా పండుగే' అన్న నినాదంతో జానపద కళాకారుల మహా ర్యాలీని వినోద్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ కళలను, కళాకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదరిస్తోందన్నారు. ముఖ్యంగా జానపద కళలు కనుమరుగు కాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలోని యాదగిరిగుట్ట, వేములవాడ, ధర్మపురి, కొండగట్టు, కొమురవెల్లి తదితర ప్రధాన ఆలయాల్లో సాయంత్రం పూట భక్తుల కోసం కళా రూపాలను ప్రదర్శించేందుకు జానపద కళాకారులకు అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని వినోద్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కళాకారుల పాత్ర మరువలేనిదన్నారు. కళాకారుల ను ఆదుకునేందుకు సాంస్కృతిక సారథి సంస్థ ద్వారా సీఎం కేసీఆర్ ఉపాధిని కల్పించారని వినోద్ కుమార్ వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్, ర్యాలీ నిర్వాహకులు బత్తిని కీర్తిలతా గౌడ్, గిరి, శరత్ చంద్ర, గడ్డం శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట అభివృద్ధే ధ్యేయం

**- రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్**

మహబూబాబాద్ టౌన్, మార్చి 14 (మనం న్యూస్) : మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ శశాంక, జడ్పి చైర్మన్ ఆంగోత్ బిందు, మహబూబాబాద్ శాసనసభ్యులు బాణోత్ శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి లతో కలిసి మంత్రి సత్యవతి రాథోడ్ పట్టణంలో విస్తృతంగా పర్యటించి రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాలు, ఇంజనీరింగ్ కళాశాల భవనం నిర్మించేందుకు అనువైన స్థలం పరిశీలించారు.

**మంత్రి సత్యవతి రాథోడ్ వెల్లడి...**





మానుకోట అభివృద్దే ధ్యేయమని, జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కలిసి కట్టుగా పనిచేస్తామని రాష్ట్ర గిరిజన సంక్షేమ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు.ముందుగా మంత్రి రామచంద్రపురం కాలని లో నిర్మించిన రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాలను పర్యవేక్షించారు. ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. పక్కనే గురుకుల భవనం నిర్మించేందుకు కేటాయించిన స్థలాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం బయ్యారం రోడ్‌లోఆర్తి గార్డెన్ వద్దజిల్లాలో నిర్మించ తలపెట్టిన ఇంజనీరింగ్ కళాశాల భవనం కొరకు కేటాయించిన 50 ఎకరాల స్థలాన్ని పరిశీలించారు.

ఈ సందర్భంగా మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ... జిల్లా అభివృద్దే ధ్యేయంగా పెట్టుకొని ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి సమన్వయంతో ముందుకుపోతున్నామన్నారు. ఇప్పటికే జాతీయ రహదారుల అభివృద్ధిలో భాగంగా నర్సంపేట నుండి మహబూబాబాద్ మీదుగా మరిపెడ వరకు నిర్మించడం జరిగిందని, తొర్రుర్ నుండి నెల్లికుదురు మీదుగా మహబూబాబాద్ వరకు జాతీయ రహదారి పనులు మొదలు కానున్నాయన్నారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా రింగ్ రోడ్డు కు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం, మహబూబాబాద్ జిల్లాగా ఏర్పడడం అభివృద్ధి వేగవంతం అయ్యిందన్నారు. పట్టణాన్ని నలుదిక్కులా అభివృద్ధి పరిచేందుకు 50 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ఇప్పటికే మరిపెడకు వెళ్లే జాతీయ రహదారి వద్ద ఉన్న సలార్ తండా వద్ద ఐ.డి.ఓ.సి.భవనాన్ని నిర్మించి ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. అలాగే తొర్రుర్ రోడ్ లో శనిగపురం వద్ద నర్సింగ్ కళాశాలను నిర్మించుకున్నామని, మెడికల్ కళాశాల నిర్మాణంలో ఉందన్నారు. నర్సంపేట రోడ్ కు ఇంజనీరింగ్ కళాశాల నిర్మించుకో బోతున్నామన్నారు. ఆర్వోబి నిర్మాణంతో పట్టణం వెలుపల ఉన్న నెల్లికుదురు, కేసముద్రం రహదారులు కలువనున్నాయని, కేసముద్రం నర్సంపేట రహదారులు మాత్రమే కలుపవలసి ఉందన్నారు.వేశవిలోనే పనులు మొదలవుతాయని, అంచలంచలుగా అభివృద్ధిని వేగవంతం చేస్తా మన్నారు. మంత్రి వెంట ఆర్డీఓ కొమరయ్య, జడ్పి వైస్ చైర్మన్ ఫరీద్, జడ్పిటిసి వెంకట్ రెడ్డి రోడ్లు భవనాల అధికారి తానేశ్వర్, మున్సిపల్ కమీషనర్ ప్రసన్న రాణి, గురుకులాల ఆర్సీఓ రాజ్యలక్ష్మి, తహసీల్దార్ నాగభవాని తదితరులు ఉన్నారు.

## పట్టణాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషిచేయాలి

**-కొత్తపల్లి మున్సిపల్ అభివృద్ధికి 2 కోట్లు కేటాయింపు**

**- మంత్రి గంగుల కమలాకర్**



కొత్తపల్లి,మార్చి14 (మనంన్యూస్): పట్టణాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషిచేసినప్పడే అనుకున్న ఫలితాలు సాధిస్తామని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మంగళవారం కొత్తపల్లి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి ఒక్కరోజులో జరిగేది కాదని, అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషిచేసినప్పుడే అనుకున్న ఫలితాలను సాధించగలుగుతామన్నారు. మున్సిపల్ పరిధిలో అధికారులు నిత్యం సానిటేషన్ పనులు పర్యవేక్షించాలని, మున్సిపాలిటిలో డిమాండుకు సరిపడేలా ప్రతి ఇంటికి నల్లాల ద్వారా తాగునీరు అందించాలని సూచించారు. ప్రాధాన్యత క్రమంలో పనులు పూర్తిచేసుకోవాలని, కొత్తపల్లి మున్సిపల్ అభివృద్దిలో బాగంగా కోటి రూపాయలను సానిటషన్ కొరకు, మరో కొటి రూపాయలను సీసీ రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణాల కొరకు మొత్తం 2 కోట్ల నిధులను కేటాయిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఒక్కో వార్డుకు 15 లక్షలు కేటాయిస్తున్నట్టు వెల్లడించారు. పనులన్నీ మార్చి 31వ తేదీ లోగా పూర్తి చేయాలన్నారు. సీసీ రోడ్ల నిర్మాణానికి ముందు రోడ్ల తవ్వకాలు, పైప్ లైన్ పనులు పూర్తిచేయాలన్నారు. విస్తరిస్తున్న పట్టణంలో గృహనిర్మాణాలకు తగ్గట్టుగా అవసరమైన చోట అదనపు విద్యుత్ పోల్స్ ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. ఇంటిపన్నుతో పాటుగా కమర్షియల్ టాక్స్ ల వసూళ్లు కూడ జరిగేలా చూడాలన్నారు. మున్సిపాలిటిని అభివృద్ధికి అదిక పాదాన్యత ఇవ్వాలని, విశాలమైనరోడ్లతొ పాటు అద్భుతమైన మీడియన్ ఏర్పాటు చేయాలని సూచించారు. నాణ్యతలో ఎక్కడా రాజీపడరాదని, పనులు నాణ్యతగా నిర్వహించి ఏళ్ల తరబడి నిలిచి ఉండేలా చూడాలని, అప్పుడే ప్రజల్లో నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్పించగలమని గంగుల పేర్కొన్నారు. మున్సిపల్ అభివృద్ధి పనులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్యవేక్షించడంతో పాటు ప్రతివారం పనుల ప్రగతిని సమీక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో లో జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, ఆర్డీఓ ఆనంద్ కుమార్ సిపిఓ కొమురయ్య, మున్సిపల్ కమీషనర్ వేణు మాధవ్, తహసీల్దార్ లక్ష్మీ నరసింహారావు, ఇతర అధికారులు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతుంది

**- రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్**



మహబూబాబాద్ టౌన్, మార్చి 14 (మనం న్యూస్) : దేశంలో తెలంగాణ రాష్ట్రంలోనే మహిళా దినోత్సవం సందర్భంగా తీసుకున్న బృహత్తర నిర్ణయం ఆరోగ్య మహిళ కార్యక్రమం.ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని రాష్ట్ర గిరిజన సంక్షేమం, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రారంభించారు.జడ్పి చైర్మన్ ఆంగోత్ బిందు, జిల్లా కలెక్టర్ శశాంక, మహబూబాబాద్ శాసనసభ్యులు బాణోత్ శంకర్ నాయక్ , మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి ఆరోగ్య మహిళ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇకపై ప్రతి మంగళవారం మహిళలదే...మహిళా ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నది. మహిళలకు మహిళా డాక్టర్ లను కేటాయించాము. మహిళల్లో 8 రకాల జబ్బులకు ఉచితంగా పరీక్షలు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ప్రభుత్వం ఏ పథకం ప్రవేశ పెట్టినా మహిళల గురించి ఆలోచన చేస్తుందన్నారు.ప్రతి మహిళ తండ్రి, భర్త, కొడుకు, కూతురు సమక్షంలోనే జీవితం గడిపేస్తుందన్నారు. కుటుంబ బరువు బాధ్యతలతో పలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న మహిళ తన ఆరోగ్యం పట్టించుకోక పోవడమేగాక, శక్తినంతా కుటుంబానికి ధారపోయడంతో తగిన విశ్రాంతి లేకపోవడంతో మహిళలకే ఎక్కువ జబ్బులు వస్తున్నాయన్నారు. అందుకే ప్రభుత్వం గుర్తించి మహిళల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని 8 రకాల అన్ని పరీక్షలు చేయించి ఆరోగ్యంగా ఉంచేందుకు ఆరోగ్య మహిళ కార్యక్రమం రూపకల్పన చేయడం జరిగిందన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు ఎక్కువగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సి సెక్షన్ లను తగ్గిస్తూ సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. అందులో భాగమే ఒక్కరోజులో ప్రభుత్వ డాక్టర్ లు 19 కాన్పులు చేయగా అందులో 15 కాన్పులు సాధారణ ప్రసవాలు జరిగినట్లు తెలిపారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సంబంధిత డాక్టర్ లను మంత్రి ఘనంగా శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఆరోగ్య మహిళ పోస్టర్ లను మంత్రి ఆవిష్కరించారు.రోటరీ క్లబ్ వారిచే క్యాన్సర్ వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి నిరుపేదలకు ఆర్థిక భారం తగ్గించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. హాస్పిటల్ ఆవరణలో 2.40 కోట్లతో నిర్మించి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న రేడియాలజీ హబ్ లను సందర్శించి పరిశీలించారు. ఈ.సి.జి., అల్ట్రా సౌండ్, మెమోగ్రామ్, సి.టి.స్కాన్, ఎక్స్ రే, వంటి ఆధునిక వైద్య సామగ్రిని పరిశీలించి ఆనందం వ్యక్తం చేశారు. హాస్పిటల్ కు కోటి రూపాయలు మంజూరు చేస్తున్నామని అన్ని సౌకర్యాలుతో అందంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రుల పర్యవేక్షకులు శ్రీనివాస్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు వైద్యాధికారి హరీష్ రాజు, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు వెంకట రాములు ఆర్‌ఎంఓ వైదేహి డాక్టర్ జగదీష్ ఇతర డాక్టర్లు వైద్య సిబ్బంది పట్టణ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## అదానీ కుంభకోణాలపై సమగ్ర విచారణకు జేపీసీ వేయాలి

**- ప్రతిపక్షాలు**

**- మోడీ అవలంభిస్తున్న నిరంకుశ విధానాలను నిరసిస్తూ రెండు రోజు పార్లమెంటును బహిష్కరించిన బీఆర్ఎస్,ఇతర ప్రతిపక్షాలు**

**- గాంధీ విగ్రహం వద్ద ప్రతిపక్ష ఎంపీలతో కలిసి ఆందోళనకు దిగిన రవిచంద్ర**




ఖమ్మం, మార్చి 14 (మనం బ్యూరో) : అదానీ ఆర్థిక కుంభకోణాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందని,ఇందుకు గాను సంయుక్త పార్లమెంటరీ సంఘాన్ని (జేపీసీ) నియమించాలని కోరుతూ ప్రతిపక్షాలు పార్లమెంటు సమావేశాలను బహిష్కరించాయి.తీవ్ర ఆర్థిక నేరాలకు పాల్పడిన అదానీని కేంద్ర ప్రభుత్వం వెనుకేసుకు రావడాన్ని, జేపీసీ వేయకుండా మొండి వైఖరి అవలంభించడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ తో ఇతర ప్రతిపక్షాల ఎంపీలు సమావేశాలను బహిష్కరించి పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ఆందోళనకు దిగారు.ఈ నిరసన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే.కేశవరావు, లోకసభలో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామా నాగేశ్వరరావు, ఎంపీలు సంతోష్ కుమార్,పీ.రాములు,కే.ఆర్.సురేష్ రెడ్డి,బీ.బీ.పాటిల్,కొత్త ప్రభాకర్ రెడ్డి, బడుగుల లింగయ్య యాదవ్,రంజిత్ రెడ్డి, పసునూరి దయాకర్,కవిత,మన్నె శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు 'జేపీసీని నియమించాలని', 'కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడాలని', 'నిరంకుశ, నియంతృత్వ విధానాలు నశించాలంటూ'పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వార్షికోత్సవం ముగింపు వేడుకలు

**- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అడిషనల్ కలెక్టర్ స్నేహలత**



మధిర టౌన్, మార్చి 14 (మనం న్యూస్): మధిర మున్సిపాలిటీ కార్యాలయం నందు నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం వార్షికోత్సవం ముగింపు కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ స్నేహలత పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు ఆటలు నిర్వహించారు .ఆటల్లో గెలుపొందిన వారికి అడిషనల్ కలెక్టర్ , మున్సిపల్ కమిషనర్ అంబటి రమాదేవి మరియు మధిర మున్సిపల్ చైర్మన్ మొండితోక లత చేతుల మీదుగా బహుమతులును బహుకరించటం జరిగినది.అనంతరం మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని , మున్సిపాలిటీ పరిధిలోని శృతి వనంని, నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను మరియు వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని పరిశీలించడం జరిగినది.ఈ కార్యక్రమంలో 19 వవార్డు కౌన్సిలర్ మాధవి , ఏఈ నరేష్ రెడ్డి , మేనేజర్ రవీందర్ , ఆర్ ఐ రాము , మెప్మా టీఎంసీ ఉపేంద్రమ్మ , డి ఎం సి సుజాత, మెప్మా సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చప్లతండాలో సర్వే నిర్వహించిన కేంద్ర బృందం



డోర్నకల్, మార్చి 14 (మనం న్యూస్) : డోర్నకల్ మండలంలోని చప్లతండ గ్రామపంచాయతీలో గతంలో రెండుసార్లు ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డు తీసుకున్న తర్వాత మంగళవారం కేంద్ర బృందం మరోసారి సర్వే నిర్వహించింది. గ్రామ సర్పంచ్ పాండు నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 12 వేల గ్రామపంచాయతీలో చప్లతండ గ్రామపంచాయతీ పోటీపడుతుండడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్రంలోనే కాదు దేశంలోనే గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీగా మారుస్తానని దానికి అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన అవకాశాన్ని మేము సద్వినియోగం చేసుకొని గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు,ఆశ వర్కర్లు,డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## ప్రతి మహిళకు ఆరోగ్య మహిళా గురించి అవగాహన కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్**

కరీంనగర్,మార్చి14(మనంన్యూస్ ) తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మహిళా ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా అందించే వైద్య సేవలు, పరీక్షలను గురించి ప్రతి మహిళలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆర్. వి. కర్ణన్ అన్నారు.జిల్లా కేంద్రం బుట్టిరాజారాం కాలనీ లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్యమహిళా కేంద్రాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ సంద ర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు ప్రధానంగా ఎదుర్కొనే 8 రకాల ఆరోగ్య సమస్యలకు వైద్యం అందించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్య మహిళ కార్యక్రమం గురించి ప్రతి మహిళకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్యమహిళా కార్యక్రమంలో బాగంగా ప్రతి మంగళవారం ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించే సిబ్బంది అందరు మహిళలే ఉండేలా చూడాలని, సమస్య తీవ్రతను బట్టి అవసరం ఉన్నవారిని జిల్లా ప్రదాన ఆసుపత్రికి పంపించాలని తెలిపారు. అనంతరం కేంద్రంలో అందించే వైద్య పరీక్షలు, హాజరు వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. జిల్లా వైద్యాదికారి డా. జువేరియా, వైద్యులు,ఇతర సిబ్బంది పాల్గోన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ**



పెద్దపల్లి,మార్చి14(మనంప్రతినిధి)రెసిడెన్షియల్ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ సంబంధించిన అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి మండలంలోని రంగంపల్లిలో ఉన్న రెసిడెన్షియల్ బ్రిడ్జి పాఠశాలను జిల్లా కలెక్టర్ మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలను పరిశీలించిన కలెక్టర్ కిటికీలకు జాలీలు ఏర్పాటు, ఇంకుడు గుంత నిర్మాణం, స్లాబ్ మరమ్మత్తులు, త్రాగునీరు కోసం ఆర్వోప్లాంట్ లేక వాటర్ ప్యూరీఫైర్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, హాజరు అంశాలను కలెక్టర్ పరిశీలించారు. 5వ తరగతిలో విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తూ, తెలుగు,హిందీ, మ్యాథ్స్ సబ్జెక్టులలో విద్యా బోధన గురించి విషయ పరిజ్ఞానంపై ప్రశ్నలు వేసి సమాధానాలు అడిగి తెలుసుకున్నారు. ఆహారం నాణ్యత వివరాలను విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు సిబ్బంది మరింత కృషి చేయాలని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు విద్యార్థులు కొంత సమయం మానసిక ఉల్లాసం కోసం క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. ఈపర్యటనలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్, పి.ఆర్.డి.ఈ శంకరయ్య, సఖీ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ స్వప్న, పాఠశాల ఇంచార్జీ డి.సతీష్, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**కరాటే పోటీలలో నైపుణ్యం ప్రదర్శించిన చిన్నారులు అభినందించిన అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ**



కరాటే పోటీలలో నైపుణ్యం ప్రదర్శించిన చిన్నారులను అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణ అభినందించారు. మార్చి-12న వేములవాడలో నిర్వహించిన 3వ ఇంటర్ స్టేట్ ఓపెన్ కరాటే పోటీలలో కటాఫ్ విభాగంలో 12ఏళ్లలోపు పోటీలలో బంగారు, వెండి,కంచు పతకాలు సాధించిన పెద్దకల్వల నోబెల్ పాఠశాలకు చెందిన 10మంది విద్యార్థినీ, విద్యార్థులను మంగళవారం జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్ అభినందించి, వారికి మోడల్స్ ప్రశంస పత్రాలు అందజేశారు. క్రీడలతో పాటు విద్యలో సైతం రాణించాలని విద్యార్థులకు అదనపు కలెక్టర్ వి. లక్ష్మీనారాయణ సూచించారు. ఈకార్యక్రమంలో కరాటే మాస్టర్ లక్ష్మణ్, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు వేసిన నాలుగు రోజులకే ...



కొత్తగూడ, మార్చి 14 (మనం న్యూస్) : గంగారం మండలం నుండి కామారం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి (బి టి రోడ్డు ) ఒక కిలో మీటరు మేర ధ్వంసం కావటంతో అట్టి రోడ్డును 42 నలభై రెండు లక్షల భారీ వ్యయంతో పునరుద్దరణ పనులు అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకుడు చేపట్టాడు కేవలం వారం రోజుల్లో పనులు పూర్తి చేసి చేతులు దులిపేసుకున్నాడు, ఇంకేముంది ఆ రోడ్డు పై పోసిన డాంబర్ తారు పూర్తిగా కంకర మీద కాకుండా మట్టి పై పొయటంతో అట్టి బి టి వాహనాల రాక పోకలకు తెప్పలు తెప్పలుగాలేచిపోతుండటంతో స్థానికులుగమనించి రోడ్డు మరమ్మత్తులు చేసే క్రమంలో పర్యవేక్షించాల్సిన అధికారులు కాసుల కక్కుర్తితో కాంట్రాక్టర్లతో కుమ్మక్కయి ప్రజా ధనాన్ని నిలువున దోచుకొని సామాన్య ప్రజా రవాణా వ్యవస్థను కూడా అస్త వ్యస్తం చేస్తున్న సదరు సంబంధిత పంచాయతీ రాజ్ శాఖ అధికారి, మరియు కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొవాలని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# వైద్యుల సూచనలు పాటిస్తూ మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతులుకావాలి

**-రక్తహీనత నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన**

**-జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ**

పెద్దపల్లి,మార్చి14(మనంప్రతినిధి)వైద్యుల సూచనలు పాటిస్తూ మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ కోరారు. మంగళవారం చీకురాయి రోడ్డులో గల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కేంద్రాన్ని కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేపట్టారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్య కేంద్రాల ద్వారా 8విభాగాల్లో మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ జరిగిన వారికి తదుపరి చికిత్సను పూర్తి ఉచితంగా అందించేందుకు ఆరోగ్య మహిళా కేంద్రాలు దోహదపడుతాయని అన్నారు. మహిళ ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం అనే లక్ష్యంతో మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా 100ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించిందని, పెద్దపల్లి జిల్లాలో 3ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతి మంగళవారం ఈకేంద్రాలలో మహిళలకు పరీక్షలు నిర్వహించి తదుపరి చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళా క్లినిక్‌లో క్యాన్సర్ స్క్రీనింగ్ జరుగు తుందని, అనుమానితులకు, లక్షణాలు ఉన్న వారికి జిల్లా స్థాయిలో పరీక్షలు చేసివ్యాధి నిర్ధారణ జరిగిన పక్షంలో రిఫర్ చేసి చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళా క్లినిక్ వచ్చే పేషెంట్ల వివరాలు ప్రత్యేక యాప్‌లో పకడ్బందిగా నమోదు చేయాలని, యాప్‌లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాలకు వచ్చిన మహిళలతో కలెక్టర్ మాట్లాడుతూ వైద్యుల సూచనలు తప్పకుండా పాటించా లని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా



వైద్యారోగ్య అధికారి డా.ప్రమోద్ కుమార్, డా.బి.మహేందర్‌కుమార్, ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారి డా.స్వప్న, ఏఎన్ఎంలు, ఆశాలు, డాటా ఎంట్రీ ఆపరేటర్‌లు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దయాకర్‌రావును కలిసిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సదానందం



పెద్దవంగర, మార్చి 14 (మనం న్యూస్): పంచాయతీరాజ్ మరియు ఆర్డబ్ల్యుఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ను పెద్దవంగర మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుల్లపల్లి సదానందం తన 45వ పుట్టినరోజు సందర్భంగా కలిశారు మంత్రి దయాకర్ రావు పుట్టినరోజు శుభా కాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేశారు.

## టీఎన్‌జీవీఏ 2023 నూతన డైరీ ఆవిష్కరణ



మహబూబాబాద్ టౌన్, మార్చి 14 (మనం న్యూస్): తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నేరియన్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పశు వైద్య, పశు సంవర్థక శాఖ కార్యాలయంలో జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ టి. సుధాకర్ టిఎన్‌జివిఏ 2023 నూతన డైరీని మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఉత్తమ ఉద్యోగ సేవలు అందించిన వారిని టిఎన్‌జివిఏ మేమొంటో, శాలువాలతో సన్మానం చేశారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరీయన్ అసోసియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బింగి సురేశ్ మొదటి సారిగా మహబూబాబాద్ జిల్లాకు వచ్చిన సందర్భంగా ఆయనను సన్మానించినట్లు తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నేరీయన్ అసోసియన్ జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రములో సహాయ సంచాలకులు డాక్టర్ మల్లయ్య, జిల్లా టిఎన్‌జిఓ అధ్యక్షులు వడ్డేబోయిన శ్రీనివాస్, టిఎన్‌విఏ రాష్ట్ర అధ్యక్షులు బింగి సురేష్, విఏఎస్ అధ్యక్షులు డాక్టర్ అశోక్, టిజిఓ, టిఎన్‌జిఓ కార్యదర్శులు డాక్టర్ రాజేష్, రోహిత్, రాష్ట్ర టిఎన్‌జివిఏ ఉపాధ్యక్షులు ఎండీ అజీమ్, వెంకటేశ్వర్లు, తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నేరీయన్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వి.ఉపేందర్, సెక్రెటరీ జి.అరుణ్ కుమార్, రాందాన్, రమేశ్, రాజశేఖర్, సులేమాన్, చంద్రయ్య, సంధ్య, సోమనాథం, సుమన్, రాజేష్, శ్రావణి, వి.భాస్కర్, సరోజ, శోభారాణి, జిల్లా పారవెట్స్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## ముగిసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం



డోర్నకల్, మార్చి 14 (మనం న్యూస్): డోర్నకల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో డోర్నకల్ పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు చివర రోజున ఘనంగా నిర్వహించారు. సమాజంలో మహిళల యొక్క స్థానం గొప్పదని వివరించారు. మహిళలు చట్టసభల్లోను ఉద్యోగాలలోను ముందుకు రావాలని,మహిళల కోసం ప్రత్యేక రక్షణ కల్పించాలని, మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టాలని లని ఉన్నారు. మహిళలకు ఆటలు, పాటలు ఆయా రంగాలలో పోటీలు నిర్వహించి బహుమతులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, కౌన్సిలర్ ఫోటు జనార్ధన్,మహిళ కౌన్సిలర్లు,అంగన్వాడి కార్యకర్తలు,ఆశా వర్కర్లు,డోక్రా మహిళలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ నీరుడి వీరభద్రం కుటుంబాన్ని పరామర్శించిన డోర్నకల్ మండల కాంగ్రెస్ నాయకులు



డోర్నకల్, మార్చి 14 (మనం న్యూస్): ఈరోజు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం తోడెళ్లగుడెం గ్రామ మాజీ సర్పంచ్ నీరుడి వీరభద్రం కుటుంబానికి డోర్నకల్ మండల కాంగ్రెస్ నాయకులకు పరామర్శించారు. గత కొన్ని రోజుల క్రితం కాళ్ల ఆపరేషన్ చేయించు కున్న వీరభద్రం ఆరోగ్య సేమలు అడిగి తెలుసుకున్నారు.వీరభద్రం తోరగా కోలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు డి ఎస్ జగదీష్, దేవసింఘ్, బానోతు శ్రీను, అనంతుల ఉపేందర్,ఇశ్లవత శ్రీను ,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన బిల్లా సుధీర్ రెడ్డి



రాయపర్తి, మార్చి 14, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణా భివద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అదేశాలు మేరకు మంగళవారం రాయపర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఐత గణేష్ కుమారుడు ఐత దినేష్ అనారోగ్యంతో మరణించగా, ఐత కుమార్ తండ్రి ఐత ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబలను బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో స్థానిక సర్పంచ్ గారె నర్సయ్య, స్థానిక ఎంపీటీసీ ఐత రామ్‌చందర్, మండల పార్టీ నాయకులు పోగులకొండ వేణు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత

- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నెక్కొండ, మార్చి 14, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పి స్తున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా పలువురు మహిళలకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన మహిళలకు మంగళవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఆటల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను అంద జేసి వారిని అభినందించారు. మహిళల ఆత్మ గౌరవాన్ని పెంచేందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగు తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు అందించడం జరుగు తుందన్నారు. అనంతరం మండలం లోని పలు గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు ఆయన 12 లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వరంగల్ జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంగని సూరయ్య, ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, జడ్పిటిసి సరోజనహరికిషన్, నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము, నాయకులు చల్ల చెన్నకేశవరెడ్డి, నరేందర్ రెడ్డి, మాజీ పిఏసీఎస్ చైర్మన్ కొమ్మరెడ్డి రవీందర్ రెడ్డి, తాటిపల్లి శివకుమార్, దాసరి శ్రీనివాస్, సురేందర్, మహిళా సంఘం సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లికి పూజలు చేసిన ఎమ్మెల్యే ..... మండలంలోని అప్పల్ రావుపేట గ్రామంలో యాదవ కులస్తుల కులదైవమైన గంగమ్మ తల్లి బోనాల పండుగకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ యాదవ సంఘం కులపెద్ద బోళ్ల సాంబయ్య, బీరం చిన్న భిక్షపతి, అధ్యక్షులు బొడ్డు రాజు, ఉపాధ్యక్షులు బీరం వెంకన్న, ప్రధానకార్యదర్శి బోళ్ల రమేష్, యాదవ కులస్తులు భూపాల్, రమేష్, లక్ష్మణ్, అశోక్, కుమారస్వామి, స్వామి, బీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు దామోదర్, సొసైటీ మాజీ వైస్ చైర్మన్ యాసం బాలకష్ణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎండాకాలం పంటలకు సమృద్ధిగా నీరు అందిస్తాం

- రైతులు నీటి వధాను అరికట్టాలి
- పంట పొలాలకు నీటిని పొదుపుగా వాడుకోవాలి...
- నియోజకవర్గ సాగునీటి అధికారులతో, ప్రజాప్రతినిధులతో సమీక్షా సమావేశం
- ఎమ్మెల్యే శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి



వరంగల్, మార్చి 14, మనం ప్రతినిధి : నర్సంపేట నియోజకవర్గంలోని రైతుల పంట పోలాలకు సాగునీరు అందిస్తున్న రంగయ్య చెరువు, పాకాల చెరువు, మాదన్నపేట చెరువు ఎస్ఆర్ఎస్‌పి కాలువలు, డిబిఎం 38, 40, 48 కాలువలలో, ఇతర చెరువులలో నీటి లభ్యతపైన నేడు నియోజకవర్గ ఇరిగేషన్ అధికారులతో క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ఈ సంవత్సరం నర్సంపేట నియోజకవర్గంలో అత్యధికంగా ఎండాకాలం పంట సాగు చేయబడుతుంది. పాకాల చెరువు కింద 100 శాతం ఆయకట్టుకు నీరు ఇవ్వడం జరుగుతుంది అదేవిధంగా రైతులు కాలువల కింద మొక్కజొన్న ఎక్కువ సాగు చేయబడుతుంది నీరు కూడా ఎక్కువగా అవసరం ఉన్నది కావున నీటి వధాను అరికట్టి పొదుపుగా నీటిని వాడుకోవాలని రైతులను నేను వ్యక్తిగతంగా కోరారు. సమీక్షలో ఎంపిపిలు, జెడ్పిటిసిలు, ఇరిగేషన్ ఎస్ఈ, ఈఈ, డిఈ లు, ఏఈ లు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా మహిళా క్రీడోత్సవాలు



వరంగల్, మార్చి 14, మనం ప్రతినిధి : అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఓసిటీ ఇండోర్ స్టేడియం యొక్క ప్రాంగణంలో మహిళా క్రీడోత్సవాలను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ మంచి కుటుంబం నుండే మంచి సమాజం ఏర్పడుతుందని కుటుంబాన్ని సంస్కార వంతంగా తీర్చిదిద్దడంలో మహిళల పాత్ర అద్వితీయని దేశ అభివద్ధికి, పునర్నిర్మాణానికి మహిళా సహకారం ఎంతో అవసరమన్నారు వారి సాధికారత దేశానికి, సంస్కతికి గర్వ కారణమన్నారు. మహిళలకు ఇంటితో పాటు ఎన్నో బాధ్యతలతో సతమతమవుతుంటారని అందుకోసమే ఆహ్లాదకరంగా ఉల్లాసంగా ఉత్సా హంగా గడిపేందుకు ఈ క్రీడోత్సవాలు నిర్వహి స్తున్నామని మహిళలందరు స్నేహ పూర్వక వాతావరణంలో క్రీడల్లో పాల్గొని బహుమతులు గెలుచుకోవాల్సిందిగా కోరారు. ఇందులో భాగంగా కబడ్డీ, ఖోఖో, చెస్, క్యారమ్, షటిల్ తో పాటు 16 రకాల క్రీడలను మహిళలు పాల్గొని ఉల్లాసంగా గడపాలని కోరారు. ఇదే స్ఫూర్తితో మహిళా సాధికారత పెంపొందించే విధంగా మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు.

వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని గత పాలకులు విస్మరించారని పోలీస్ స్టేషన్ పంచాయితీలు తప్ప అభివద్ధి శూన్యమని నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నియోజక వర్గాన్ని గొప్పగా అభివద్ధి చేస్తున్నామని 1100 కోట్లతో హాస్పిటల్, 75 కోట్లతో బస్ స్టేషన్, కలెక్టరేట్, వాడవాడన సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ తో పాటు మరెన్నో అభివద్ధి కార్యక్ర మాలు చేస్తున్నామన్నారుఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా కార్పొరేటర్లు ఓని స్వర్ణలత, కావటి కవిత, పల్లం పద్మ,భోగి సువర్ణ, బస్వరాజ్ శిరీష, ముష్కమల్ల అరుణ, లీలావతి, ఇతర డివిజన్ల కార్పొరేటర్లు, జిల్లా స్పోర్ట్స్ అధికారి ఇందిరా, మెప్మా డిఎంసి రేణుక, పద్మ,కైలాష్ యాదవ్, డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, ఆర్పీలు, మహిళామణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాన్న నీతో వచ్చేస్తాను నాటికలో ఆకట్టుకున్న సన్నివేశం

- ఆహుతులను ఆకట్టుకుంటున్న ఆహ్వానిత నాటికలు



తొర్రూర్ టౌన్, మార్చి 14 (మనం న్యూస్): చైతన్య కళా సమైక్య ఆధ్వర్యంలో 11వ జాతీయ తెలుగు ఆహ్వానిత నాటిక పోటీల రెండో రోజు కార్యక్రమాలు సంఘ అధ్యక్షులు మన్నూరి ఉమా నేతృత్వంలో జరిగిన కార్యక్రమానికిపురపాలక సంఘ వైస్ చైర్మన్, సమాక్య వర్కింగ్ ప్రెసిడెం ట్,సురేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పినాకపాణి తో పాటు తొర్రుర్ పుర పాలక కౌన్సిలర్లు అతిధులు గా పాల్గొని జ్యోతిని వెలిగించి నాటిక పోటీలను ప్రారంభించారు సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రముఖ కేంద్రమైన తొర్రూరు పట్టణానికి చైతన్య కళాశాల విశిష్ట స్థానాన్ని తెచ్చిపెట్టిందని ఇందుకు కృషి చేస్తున్న సంఘ బాద్యులను అభినందిస్తున్నా మన్నరు సమావేశ అనంతరం13 సోమవారం రోజున శ్రీ అమృత లహరి థియేటర్ ఆరట్స్ గుంటూరు వారిచే నాన్న నేను వచ్చేస్తా, మయూరి ఆర్ట్ క్రియేషన్స్ వరంగల్ వారిచే ఉన్నది ఒకటే జీవితం నాటికలను ప్రదర్శించారు

ఆహుతులను ఆకట్టుకున్న నాటికలు

నాన్న నేను వచ్చేస్తా, నాటిక ఇతి వృత్తం కుటుంబంలో నేపథ్యంలో తమ కూతురు ప్రేమించిన వ్యక్తితో వివాహం తప్పించడానికి తల్లి తన భర్తను తమ కూతురు ప్రేమించిన వ్యక్తితో కూతురు వివాహం భర్తను ఒప్పించి వివాహం చేస్తుంది తల్లి. తన కూతురు తన భర్తని వదిలేసి పుట్టింటికి వచ్చేస్తుంది ఈ నేపథ్యంలో భర్తను వదులుకోవడానికి కూతురు సిద్ధపడుతుంది. వెంటనే భర్తకు చెప్పకుండా పుట్టింటికి వచ్చేసింది కూతురు. నాటిక మొత్తం ఈ కథలోనే నడుస్తుంది చివరికి తల్లి తనకు వివాహమైన మొదట్లో భర్తతో అందించ సర్దుకుపోయి చివరికి తన బాధలను తన తల్లిదండ్రులకు చెప్పుకోలేక వెళ్లదీసుకుంటూ వచ్చానని కూతురుకి చెప్తుంది తన బాధను మనోవేదనను తన తల్లిదండ్రులకు చెప్పుకోవాలని ఉత్తరాలుగా రాసి పోస్ట్ చేయకుండా తన వద్దని భద్రపరచుకుంటుంది అయితే కూతురు కూడా తన బాధలను చెప్పు కో వడానికి తన భర్తకు చెప్పకుండా అర్ధరాత్రి వచ్చేసింది. ఈ విషయంలో తల్లిదండ్రులు తమ కూతుర్ని నిలదీసి అడుగుతారు ఈ విషయాన్ని కూతురు తన భర్త తనకి స్వేచ్ఛ లేకుండా చేశాడని ప్రేమించి పెళ్లి చేసుకున్నా, పెళ్లికి ముందు ఉన్న స్వేచ్ఛ పెళ్లి అయిన తర్వాత తన భర్త తల్లిదండ్రుల దగ్గర రాబోతుంది ఈ విషయాన్ని అల్లుడిని నిగదీసి అడగాలని తండ్రి, భార్య అల్లుడి మీద విరుచుకుపడుతూ నిగ్గదీసి అడగాలని అంటాడు ఈ భార్యాభర్తల తగాదా విషయంలో తల్లి ఒక అడుగు ముందుకు వేసి తన అల్లునికి ఫోన్ చేసి జ్వరంగా ఉందని చెప్పడంతో ఆ భర్త అత్తవారింటికి చేరుకుంటాడు ఆ సమయంలో తన భార్య కులాసాగా ఉండడంతో విస్తూ పోతాడు. తన భార్యను ఎంతో బాధపడి వేడుకుంటాడు మనం కలిసిందాము ఇంతకు మునుపు ఎలా ఉన్నామో అలాగే ఉందామని చెబుతాడు. భార్య వినకపోవడంతో తన తండ్రిని కూతురు నిలదీసి అడుగుతుంది చిన్నప్పుడు ఏ విషయంలోనైనా తనకు నచ్చకపోతే నాన్న నీతో వచ్చేస్తాను చెప్పినప్పుడు ప్రతిసారి ప్రత్యామ్నాయ ఆలోచనలు కూతురు కి వస్తాడు చివరికి కూతురు చిన్నప్పుడే తనను దండించి సర్దుకుపోయి ఉండాలని చెప్తే తనకు పెళ్లి అయ్యాక ఈ పరిస్థితి వచ్చేది కాదు అని ప్రేమ ఉండాలి తప్ప మొండిగా అయ్యేంతగా చూడకూడదు అని కూడా చెబుతుంది చివరికి ఇవన్నీ చెప్పిన మంచి మాటలకు పరివర్తన చెందిన కూతురు తమ విడాకుల నిన్న ఉపసంహరించుకొని కుటుంబంలో చిన్న చిన్న దాకా తీసుకురావద్దని మంచి సందేశాన్ని చక్కగా జీవించి ప్రదర్శించారు ఈ నాన్న నీతో వచ్చేస్తా నాటికలో.. కూతురు తల్లి పాత్రలు.నాటికకు సజీవము పోసింది రెండవ ప్రదర్శన ఉన్నది ఒకటే జీవితం నాటికలో నాటికలో భార్యాభర్తల జీవితం సజావుగా క్రమంలో,భర్త కు అనుమానం అనే పెనుభూతం ఆవహించి తన భార్యను సూటిపోటు మాటలతో చిత్రహింసలకు గురిచేస్తుండడంతో పుట్టింటికి వచ్చేస్తుంది భార్యను కోల్పోయిన భర్త, తన కూతురిపై మమకారంతో జీవితంలో ఎలా సర్దుకుపోవాలో తల్లి పెంపకంలో లేని కూతురు కు బాగోగులు చెప్పలని స్థితిలో ఉన్నాడని చెబుతూ ఉండడంతో భర్త పెట్టే చిత్రహింసలను తండ్రితో చెప్పుకోలేక పోతుంది అనుకోకుండా ఒక రోజు వచ్చిన స్నేహితుడితో తన భార్య ఉత్సాహంగా చూసి ఇంకా అనుమానాన్ని పెంచుకుంటాడు. తన భార్య గర్భంలో పెరుగుతున్న శిశువు కు తన స్నేహితుని కారణం చేస్తూ భార్యను మరింత వేధిస్తాడు ఈ క్రమంలో కానీ చివరిలో తన తల్లిని ఉద్యోగాన్ని కోల్పోయి ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో తను స్నేహితుని కూడా చంపాలని చూస్తాడు తానే ఉరి పెట్టుకొని చనిపోవాలని చూస్తాడు భర్త. ఇలా అనుమానం పెంచుకునే భర్తలు ఉన్నంతకాలం తనలాంటి వారికి జీవితం ప్రశ్నార్థకంగా మారుతుందని, గ్రహించి భక్తతు హితబోధ చేస్తూ జీవితమంటే అడుగు అడుగున అనుమానం కాదని అవగాహనతో మెదలాలని ప్రతి ఇంట్లో ఒక అనుమానపు భర్త ఉంటే భార్యల పరిస్థితి భారతి వివాహ సంస్కృతికి విలువ ఏమిటని ప్రశ్నిస్తుంది

పరివర్తనకు చెందిన భర్త తాను ఇన్ని రోజులు తన భార్యను పెట్టిన తనను క్షమించమని భార్య కాళ్ల మీద పడతాడు. చివరికి గత సుఖాంత మొహరంతో నాటికను చూసినా ప్రేక్షకులు రిలాక్స్ ఫీల్ అయ్యి ఊపిరి పీల్చుకుంటారు ఈ రెండు నాటికలు కూడా ప్రతి కుటుంబంలో జరిగే విజృత నేపథ్యంగా ఉన్న నాటికలు కావడంతో ప్రేక్షకులను పాత్రల పాత్రధారుల నటలను ఆకట్టుకున్నాయి. ఆలోచింపచేసాయు, నాన్న నీతో వచ్చేస్తాను నాటికలో ఆకట్టుకున్న సన్నివేశం .

# ఉమ్మడి వరంగల్ జిల్లా

## మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అట్టెం రమేష్



మహాముత్తారం, మార్చి 14, (మనం న్యూస్): మంగళవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి జన్మ దినం సందర్భంగా హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్ లో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డా. బండ ప్రకాష్ తో కలిసి టిఆర్ఎస్వి మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అట్టెం రమేష్ ముదిరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.తెలంగాణ ఉద్యమం సమయములో మంథని నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం తరుపున అట్టెం రమేష్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ఉద్యమం చేసినా విషయాన్ని మంత్రికి బండ ప్రకాష్ వివరించారు.పార్టీ కోసం కష్టపడితే పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మంత్రి ప్రశాంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అట్టెం రమేష్ ను అభినందిస్తూ గ్రామ గ్రామన ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ నాయకులు రాజ్ కుమార్, హైదరాబాద్ బిఆర్ఎస్ నాయకులు సతీష్ పాల్గొన్నారు.

## ఇంటి స్థలాలకు పట్టాలు అందజేత



మహాముత్తారం, మార్చి 14,(మనం న్యూస్): ప్రభుత్వ స్థలంలో గతంలో ఇంటి నిర్మాణాలు చేపట్టిన వారికి 58, 59 సర్వ్యులర్లో భాగంగా పట్టాలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకు దరఖాస్తులు చేసుకున్న వారికి మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి,జిల్లా కలెక్టర్ భవేష్మిశ్రా,జెడ్పీచైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణిలు పట్టాలు అందించారు.జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో మహాముత్తారం మండలం యామన్పల్లికి చెందిన గోగికర్ రాజయ్య,అంకరి శ్రీనివాస్, బోర్లగూడెం గ్రామానికి చెందిన లక్ష్మిలకు పట్టాలను అందించారు.దీంతో వాళ్ళ సంతోషానికి అవధులు లేకుండా పోయింది,పట్టాలు ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే గండ్రకు వినతి పత్రం



మొగుళ్లపల్లి, మార్చి 14, మనం న్యూస్:రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే గండ్ర రమణ రెడ్డిని మొగుళ్ళపల్లి మండల డీలర్ల కమిటీ కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా మొగులపల్లి మండల అధ్యక్షులు నిమ్మల భద్రయ్య మాట్లాడుతూ మేము అతి తక్కువ కమిషన్తో బ్రతకలేక,వదిలి వెళ్ళలేక అధిక వడ్డీలకు లోబడి రేషన్ షాపులను నడుపుతున్నామని,మా జీవితాలు ఎదుగుబోదుగు లేక ఆరోగ్య భద్రత లేక పని భద్రత లేక ఎన్నో అవమానాలు భరిస్తున్నామని,మా బాధలను చెప్పుకోలేక లేబర్ యాక్ట్ చెందక దిగుమతి చార్జీలు సైతం మేము చెల్లిస్తున్నామని తెలిపారు.ఎమ్మెల్యే పాయింట్లు నుండి వచ్చే ప్రతి బస్తాకు ఒక కేజీ నుండి మూడు కేజీల బియ్యం తూకంలో తక్కువగా వస్తున్నందున నిర్వహణ భారం మోయలేక మా బాధలు బయటకు చెప్పుకోలేక మనోవేదనకు గురవుతున్నామన్నారు . ఇది తట్టుకోలేక కొందరు రేషన్ డీలర్లు చనిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయని,రేషన్ డీలర్లకు కనీస గౌరవ వేతనం 30000 చెల్లించాలని , ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యలను తీసుకువెళ్లి మాకు న్యాయం జరిగే విధంగా చేయగలరని కోరుకుంటూ మా యొక్క డిమాండ్స్ రేషన్ షాపులను మినీ సూపర్ మార్కెట్లుగా గుర్తించి మరిన్ని నిత్యవసర సరుకులను అందుబాటులోకి తేవాలి రేషన్ సరుకులకు దిగుమతి పై డీలర్ల వద్ద నుండి హమాలీలు వసూలు చేసే క్వింటాల్ 10 రూపాయలు ప్రభుత్వమే భరించాలి నెలసరి సరుకులు ఒకటవ తేదీ లోపు అన్ని రేషన్ షాపులకు పంపే విధంగా ఏర్పాట్లు చేయాలి.కారుణ్య నియామకం ద్వారా నియమితులైన వారసుల వయోపరిమితి 40 సంవత్సరాల నుండి 50 సంవత్సరాలకు పెంచాలని,జిల్లా వ్యాప్తంగా రేషన్ షాపులకు గోధుమలు ఇవ్వాలి.గ్రామీణ ప్రాంతాలలో ఎనిమిది వందల రేషన్ కార్డులు పట్టణ ప్రాంతంలో 1200 రేషన్ కార్డులపైబడి ఉన్న రేషన్ షాపులను మాత్రమే విభజించాలని,ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి చేపట్టే ఆతరైజేషన్ రెన్యువల్ను రెండు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు పొడిగించాలని,రేషన్ షాప్ నిర్వాహకులకు డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేయాలని,మూడు నుండి నాలుగు కిలోల బియ్యం క్వింటాలు కు తక్కువ వస్తున్నాయి. కావున డీలర్ల పై విజిలెన్స్ దాడులను ఆపాలని,డీలర్లకు గ్రూపు ఇన్సూరెన్స్ వర్తింప చేయాలనీవిజ్ఞప్తి చేస్తూ మా సమస్యలను కేటీఆర్, కెసిఆర్ వద్దకు తీసుకువెళ్లి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బుచ్చు పాని, నేరెళ్ల ఎల్ల స్వామి, బజ్జూరు చంద్రమౌళి, పెళ్లి సునీతారామిరెడ్డి, బుచ్చు లక్ష్మీ, ప్రభాకరు, గంగరవెనిరవీందర్, నగలగాని విజయ, గోపాల్ రావు, ఉడుత రజిత రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

మహబూబాబాద్ టౌన్, మార్చి 14 (మనం న్యూస్): మహబూబాబాద్ పట్టణంలోని 19వ వార్డులోని ప్రభుత్వ పాఠశాలలో 19, 33, 34 వార్డులకు సంబంధించిన కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక కౌన్సిలర్లతో కలిసి ప్రారంభించిన...మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కేసీఆర్ ప్రవేశ పెట్టిన ఈ కంటి వెలుగు పథకం 2వ దశ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని ప్రజలు ఈ కంటి వెలుగును సద్వినియోగం చేసుకో వాలని అన్నారు. అనంతరం క్షయ వ్యాధి బారిన పడి ప్రభుత్వం సూచిం చిన మందులను రెగ్యులర్ గా వాడి పూర్తిగా నివారించుకున్న రత్నావత్ విజయ్ కుమార్ ను అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో 33వ వార్డు కౌన్సిలర్ బోనగిరి గోపి రత్నం గంగాధర్ , 34వ వార్డు కౌన్సిలర్ గుండా స్వప్న రాజశేఖర్ , డా.జగన్మోహన్‌రావు , చిదిరాల శరత్, గోపాల్ జవార్ , ఎడ్ల శ్రీను, మెప్మా డీఎంసీ విజయ , డా.అబ్దుల్ రౌఫ్, హెచ్ఈఓ రామకృష్ణ గారు, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి , జగన్, మందుల రఘు, మెప్మా ఆర్పీలు, అంగన్వాడీ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్‌లోని రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్లకు
# 17, 18 తేదీలలో బహిరంగ వేలం

తాండూర్, మార్చి 14, మనం న్యూస్ వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం యాలాల్ మండలం, కొకట్ గ్రామ పరిధిలో గల మనోహర టౌన్ షిప్ లో గల రాజీవ్ స్వగృహ ఓపెన్ ప్లాట్లు, గృహాలకు ఈనెల 17, 18 తేదీలలో బహిరంగ వేలం వెయ్యనున్నట్లు తాండూర్ ఆర్డిఓ అశోక్ కుమార్ తెలియజేశారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రీ బిడ్డింగ్ రెండవ విడత సమావేశంలో అయన పాల్గొని మాట్లాడుతూ అప్రూవ్డ్ లేఅవుట్, అన్ని సదుపాయాలతో ఎలాంటి సమస్యలు లేని 54 గృహాలు, 14 ఓపెన్ ప్లాట్లకు ఈనెల 17, 18 తేదీలలో బహిరంగ వేలం వేయనున్నట్లు ఆర్డిఓ తెలియజేశారు. ఇందులో మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్తు లాంటి అన్ని సదుపాయాలు సమకూర్చడం జరిగిందన్నారు. ఔత్సాహికులు వేలం పాటలో అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. 100 గజాల నుండి 250 గజాల విస్తీర్ణం గల ప్లాట్లను మధ్యతరగతి వారికి ఉపయోగపడే విధంగా ఉంటాయని అన్నారు. గతంలో బహిరంగ వేలం నిర్వహించి విక్రయించిన



తర్వాత మిగిలిపోయిన ప్లాట్లను, గృహాలను మరొకసారి బహిరంగవేలం నిర్వహించి విక్రయించడం జరుగుతుందన్నారు. వేలం పాటలో అత్యధిక పాట పాడి ప్లాట్లను దక్కించుకునే వారు మొత్తం డబ్బులు ఒకేసారి చెల్లించిన వారికి రెండు శాతం సబ్సిడీ అందించడం జరుగుతుందని, అలాగే 90 రోజులలో మూడు విడతలుగా కూడా చెల్లించవచ్చని తెలియజేశారు. ఇట్టి బహిరంగ వేలంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్లాట్లు, గృహాలను సొంతం చేసుకోవాలని అన్నారు. ఇట్టి మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వేలంపాటలో పాల్గొనదల్చిన వారు పదివేల



రూపాయల డీడిని అందజేయవలసి ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు అడిగిన ప్రశ్నలకు ఆర్డీవో అశోక్ కుమార్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చిన్న అప్పల నాయుడు, ఎంపీడీవో సుదర్శన్ రెడ్డి టి ఎస్ ఐఐ సి జోనల్ మేనేజర్ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడుపై దాడిని ఖండిస్తున్నాం

- ఉమ్మడి వరంగల్ జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు కంది శ్రీనివాస్



కాజీపేట, మార్చి14, మనం న్యూస్ : హనుమకొండ పట్టణంలోని కాళోజీ సెంటర్ గీత హెటల్ దగ్గర సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, ఆల్ ఇండియా వడ్డెర సంఘం గౌరవాధ్యక్షుడు ఆలకుంట్ల ఎల్లయ్యపై గుర్తుతెలియని వ్యక్తులు దాడికి ప్రయత్నించడం సిగ్గుచేటని ఉమ్మడి వరంగల్ జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడు కంది శ్రీనివాస్ కాజీపేటలోని తన కార్యాలయంలో మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. దమ్ము,ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలి కానీ గుండాలచే దాడి చేయించడం పిరికితనం అని ఆయన తెలిపారు. ఆలిండియా వడ్డెర సంఘం గౌరవ అధ్యక్షుడు ఆలకుంట్ల ఎల్లయ్య ప్రాణానికి ముప్పు ఉన్నందున పోలీస్ రక్షణ కల్పించగలరని ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ను ఆయన కోరారు.

## నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



తొర్రూరు, మార్చి 14, (మనం న్యూస్): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సతీమణి పై మరియు బీజేపీ నేతల సతీమణులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,అతనిపై కేసు నమోదు చేయాలని ఈరోజు బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ గండ్రతి సతీష్ గార్కి ఫిర్యాదు చేయడం జరిగింది.భాధ్యత కలిగిన ప్రజా ప్రతినిధి గా, సీనియర్ ఎమ్మెల్యే గా ఉండి మహిళ లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ను వెంటనే బీఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర మహిళా కమీషన్ వెంటనే స్పందించి మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే పైచట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.మహిళల పట్ల బీఆర్ఎస్ పార్టీ వైఖరి ఏమిటో ఈ వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి అని తెలిపారు.సాక్షాత్తూ గవర్నర్ పై బీఆర్ఎస్ పార్టీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానపరిచిన విషయం ప్రజలు మరిచిపోలేదు అని,మహిళల పట్ల కనీస గౌరవ భావం లేని బీఆర్ఎస్ పార్టీ నుంచి మహిళా లోకం క్షమించదని ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, అర్బన్ నాయకులు పైండ్ల రాజేష్, వినయ్ కుమార్ శర్మ, నూకల నవీన్,గంధం రాజు, జలగం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు క్యాంపును తనిఖీ చేసిన డిప్యూటీ డీఎంహెచ్ఓ



మధిర, మార్చి 14 (మనం న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డిప్యూటీ డీఎంహెచ్వో )డాక్టర్ రాంబాబు మండలం పరిధి లోనీ పీహెచ్సీ దెందుకురును ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికారడ్స్ రిపోర్ట్ లు పరిశీలించి ప్రజలు కు అందించే ఆరోగ్య సేవలు గురించి పిహెచ్సి వైద్యులు డా. పృథ్విని, పారా మెడికల్ సిబ్బందినీ అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు పట్టిక, ఓపి సేవలు డెలివరీలు మొదలగు విషయాలు వైద్య సిబ్బందినీ అడిగినారు. ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భరత్ అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా పిహెచ్సి పరిధి లో పలు చోట్ల టీబీ పై ప్రజలకు పారా మెడికల్ సిబ్బంది ద్వారా అవగాహన టీబీ పేషెంట్ల సేవలు గురించి టీబీ సిబ్బందికీ పలు సూచనలు ఇస్తూ ఒక టీబీ పాజిటీవీ వ్యక్తికీ వైద్య పరీక్షలు చేసి వ్యక్తి గత కౌన్సలింగ్ డా. రాంబాబు నిర్వహించడం జరిగింది. అనంతరం మధిర టౌన్ లో రాయపట్నం రోడ్డు లో షాధిఖానా లో జరుగుతున్న తెలంగాణ కంటి వెలుగు ప్రోగ్రాం సందర్శించి కంటి మిషన్ పని తీరు సిబ్బంది అందించే సేవలు గురించి అరా తీశారు.ఏది ఏమైనా ప్రజలకు అందుబా టులో ఉండి పారా మెడికల్ సిబ్బంది వైద్య సిబ్బంది సంపూర్ణ ఆరోగ్య సేవలు అందించాలి అని డా. రాంబాబు సూచించారు. ఈ కార్యక్రమంలో డా. పృథ్వి కంటి వెలుగు డా. ప్రశాంత్ డాక్టర్ సునీత, పి హెచ్ ఎన్ గోలి రమాదేవి, హెచ్ఈవో సనప గోవింద్, హెచ్ ఎస్ సుబ్బలక్ష్మి, హెచ్వి కౌసెల్య, టీబీ ట్రీట్మెంట్ సూపర్ వైజర్ సందీప్, ల్యాబ్ సూపర్ వైజర్ శివ, పిహెచ్సి స్టాఫ్, ఇతర పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థుల పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అవ్వాలి

- తాండూర్ ప్రేయర్ నూతన ఫేలోషిప్ పాస్టర్ల ప్రత్యేక ప్రార్థనలు
- పరీక్ష కేంద్రాలకు వెళ్లే విధంగా చూడాలని ఏసుక్రీస్తు ప్రభువు పేర



తాండూర్, మార్చి 14, మనం న్యూస్: ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలు ప్రశాంత వంతమైన వాతావరణంలో ప్రారంభం అవ్వాలని తాండూర్ ప్రేయర్ ఫేలోషిప్ పాస్టర్ల బృందం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తాండూర్ పాస్టర్ వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలో మిరాకిల్ గాస్పల్ చర్చ్ పాస్టర్ స్టీవెన్సన్ సతీష్, మారనాథ చర్చ్ పాస్టర్ రవి కిషోర్ ల సమక్షంలో ఏర్పాటు చేసిన ప్రేయర్ ఫెలోషిప్ బృందం బుధవారం నుంచి జరగనున్న వార్షిక పరీక్షలకు విద్యార్థులు మంచి ఆరోగ్యంతో పాటు ఉత్సాహంగా మంచి జ్ఞానోదయంతో పరీక్ష కేంద్రాలకు వెళ్లే విధంగా చూడాలని ఏసుక్రీస్తు ప్రభువు పేర ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈనెలలో జరిగే ఇంటర్ మొదటి రెండు సంవత్సరాల పరీక్షలతో పాటు మరో రెండు నెలల పాటు కొనసాగే అన్ని పోటీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించి మంచి భవిష్యత్తును విద్యార్థులకు ప్రసాదించి ఉన్నతమైన ఫలితాలు సాధించే విధంగా ప్రభువైన ఏసుక్రీస్తు అనుగ్రహిం చాలని ప్రతీక ప్రార్థనలో పోస్టర్ల బృందం వేడుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు నెహెమ్యా, కత్తి విక్టర్ మోజస్ గౌడ్, స్టీఫెన్, బ్రదర్ గిద్యోన్. బ్రదర్ ప్రభాకర్ రెడ్డి, హనుమంతు, సామ్యూల్ జాన్, రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రార్థన సమూహాలు నిరంతరము ఎడతెగకుండా కొనసాగుతాయని తెలియజేశారు.

## వ్యవసాయ పరిశోధన స్థానం సందర్శించిన మహారాష్ట్రకు చెందిన మహిళ రైతులు






తాండూరు, మార్చి 14, మనం న్యూస్: ఆత్మ ప్రాజెక్టులో భాగంగా మహారాష్ట్రలోని ఔరంగాబాద్ జిల్లాకు చెందిన 40 మంది మహిళా రైతులు వ్యవసాయ కడప జిల్లా తాండూర్ వ్యవసాయ పరిశోధన స్థానం మంగళవారం సందర్శించినారు. ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన స్థానం తాండూరులో కుసుమ, కంది మరియు జొన్న పంటలపై జరుగుతున్న పరిశోధన కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. అదేవిధంగా కుసుమ నూనె మరియు ఆర్గానిక్ కందిపప్పు తయారీ యూనిట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తమ పంట ఉత్పత్తులను నేరుగా మార్కెట్లో అమ్మే కంటేవాటిని ప్రాసెసింగ్ చేసి ఆహార ఉత్పత్తులుగా మార్చి అమ్మినట్లయితే అధిక లాభాలు గడించవచ్చు అని పరిశోధనా స్థానం హెడ్ డాక్టర్ సి. సుధారాణి తెలిపారు. ఈ సందర్భంగా నూనె మిల్లు మరియు పప్పు తయారీ యంత్రాల గురించి డాక్టర్ సి. సుధాకర్ మహిళా రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో టి. రాజేశ్వర్ రెడ్డి మరియు ఆత్మ ఔరంగాబాద్ జిల్లా అధికారి పల్లవి గైక్వాడ్ లు పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ యాత్రలో భాగస్వాములు కావాలి

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్




ఖమ్మం, మార్చి 14 (మనం బ్యూరో) : అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఈ నెల 16న ప్రారంభించనున్న హాత్ సే హాత్ యాత్రలో భాగస్వాములు కావా లని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అఖిలభారత కాంగ్రెస్ ఆదేశాల మేరకు సీఎల్పీ నేతగా ఖమ్మం జిల్లా నుంచి భట్టి విక్రమార్క రాష్ట్రవ్యాప్త పాదయాత్ర నిర్వహించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో నియోజకవర్గం బజార్హత్నూర్ మండలం పిప్పిరి గ్రామంలో ప్రారంభమై ఖమ్మం జిల్లాలో ముగుస్తుందని 39 నియోజకవర్గాలలో 1365 కిలోమీటర్ల మేర యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. యాత్రలో భాగంగా మూడు బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంచిర్యాల, హైదరాబాద్ శివార్ తో పాటు, ఖమ్మంలో పాదయాత్ర ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగా ణ ప్రజల గుండెచప్పుడు, అవసరాలు, ఆశయాలను కాంగ్రెస్ ఎజెండాగా మార్చుకొని ముందుకు వెళ్తుందని తెలిపారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తమ శక్తి మేరకు సీఎల్పీ నేత బట్టి విక్రమార్కతో కలిసి అడుగులో అడుగు వేయాలని పార్టీ ని మరింత బలోపేతం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.... అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు కొనసాగింపు గా సీఎల్పీ నేత, మధిర అసెంబ్లీ నియోజక వర్గ ఎమ్మెల్యే భట్టి విక్రమార్క నిర్వహించ తలపెట్టిన హత్ సే హత్ పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. బీఆర్ఎస్ అరాచకాలను రాష్ట్రవ్యాప్తంగా ఎండ గట్టడానికి మన ఖమ్మం జిల్లా వాసికి దక్కడం చాలా సంతోష కరమ న్నారు. భట్టి విక్రమార్క కి మద్దతుగా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ముందుకు రావాలని కోరారు. నీలో నిధులు నియామకాలు ఆత్మగౌరవం తెలంగాణ లక్ష్యాలు కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని పాద యాత్రలో భట్టి విక్రమార్క ప్రజలకు వివరించనున్నారు. ఈ కార్య క్రమంలో వీరితోపాటు వైరా నియోజకవర్గ పి సి సి సభ్యులు వడ్డే నారా యణరావు, నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు దుదుకూరి వెంకటేశ్వర్లు,మలీదు వెంకటే శ్వర్లు, పల్లెబోయిన భారతీచంద్రం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్,జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి,బానోత్ బాలాజీ నాయక్, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి కుమార్ తదితరులున్నారు.

## బాలల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




కల్లూరు, మార్చి 14 (మనం న్యూస్): ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీ ద్వారా మండలంలోని యర్రబోయినపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ సింగిశాల పద్మ ప్రసాద్ సమక్షంలో గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలల పరిరక్షణ విభాగము జిల్లా సోషల్ వర్కర్ జె అన్నపూర్ణ పాల్గొని అవగాహన కల్పించారు. సమాజంలో జరుగుతున్న సంఘ టనలను వివరించారు. మానవత్వాన్ని మరిచి మానవ అక్రమ రవాణా జరుగు తుందని, ముఖ్యంగా బాలికలు ఇటువంటి ఘటనలకు గురవుతున్నారని తెలిపారు. పిల్లల విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఇటువంటి ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. కొంతమంది అవగాహన లోపంతో ఆర్థిక స్థితిగతులను ఆసరాగా చూపించి ,పిల్లలను బడి నుంచి దూరం చేసి వారి జీవితాన్ని పని బాటలకే పరిమితం చేసి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేస్తు న్నారని అన్నారు. ఇప్పటికీ గ్రామాల్లో డ్రాప్ అవుట్ పిల్లలు ఉంటున్నారంటే కేవలం తల్లిదండ్రులు శ్రద్ధ చూపించకపోవడమే ప్రధాన కారణమని అన్నారు. బాధ్యత తీర్చుకునే విధంగా పిల్లలకు బాల్య వివాహాలు చేసు ్తన్నారని, చిన్నతనంలోనే పిల్లలను కనడం వల్ల అతి తక్కువ వయసులోనే అనారోగ్య పాలై జీవితాలు చిన్నాభిన్నమవుతున్నాయని తెలిపా రు. ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే సెక్షన్ 9 ప్రకారం తల్లిదండ్రులకు, సహకరించిన వారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగు తుందని అన్నారు. అందుకని బాల్య వివాహాలను ప్రోత్సహించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అమర్లపూడి సామ్రాజ్యం, ఏసిడిపిఓ రత్తమ్మ, సూపర్ వైజర్ జై సుజాత, అంగన్వాడి టీచర్లు పి విజయలక్ష్మి, యశోద, ఆదిలక్ష్మి ,ఆశ వర్కర్లు కే మణి, కే తిరుమల, ఎం సువార్త గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

## రాజకీయాల్లో మహిళలు మరింత చురుకైనా పాత్ర పోషించాలి



చట్ట సభల్లోనూ మహిళలకు రిజర్వేషన్ కల్పించేందుకు కాంగ్రెస్ పోరాటం: కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి మల్ రెడ్డి రామిరెడ్డి. ఎల్బీనగర్, మార్చి 14, (మనం న్యూస్): రాజకీయాల్లో మహిళలు మరింత చురుకైన పాత్ర పోషించాలని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్రెడ్డి రామిరెడ్డి అన్నారు. మంగళవారం రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ హక్కుల సాధన కోసం మహిళలు రాజకీ యాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. మహిళా సాధికారితతోనే సమానవ త్వం సాధ్యం అవుతుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ తీసుకొచ్చిందని అని అన్నారు. రాష్ట్రంలో మహిళలకు రాజకీయ ప్రాధాన్యత లేకుండా పోయిందని,మహిళల పట్ల బీఆర్ఎస్ సర్కార్ వివక్ష ప్రదర్శిస్తుందని విమర్శించారు. మహిళలకు రాజకీయ రంగంలో అధిక ప్రాధాన్యతనిచ్చింది కాంగ్రెస్సేనని తెలిపారు. మహిళల వంటింటి కష్టాలను తీర్చేందుకు 500లకే గ్యాస్ సిలిండర్ ను కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సరఫరా చేస్తున్నారని.. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోమల్ రెడ్డి అనురాధ, మాధవి, ఉదయ్ శ్రీ రెడ్డి, శ్రీలత రెడ్డి, అప్పమ్మ రాంరెడ్డి, కొట్టం మధుసూదన్ రెడ్డి ,బుట్టమ్ మాదవ రెడ్డి, వెలపాటి సంధ్యా రెడ్డి, లిక్కి శ్రీనివాస్ రెడ్డి, పుష్ప లతా రెడ్డి, చందనా రెడ్డి, జ్యోతి రెడ్డి, సోమిరెడ్డి, మంజుల రెడ్డి, సురేందర్ రెడ్డి, జయపాల్ రెడ్డి, మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్ల అందజేత పై స్పష్టత ఇవ్వాలి



ఇల్లంతకుంట, మార్చి 14, (మనం న్యూస్): మండల కేంద్రంలో ఉన్న డబల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే అర్హులకు అందించాలని అదేవిధంగా ఇంటి ఖాళీ స్థలాలు కలిగి ఉన్నవారికి ఐదులక్షల రూపా యలు ఇళ్ల నిర్మాణానికి అందించాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నాగసముద్రాల సంతోష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని, ఇంటి స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని స్థితిలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ఇప్పిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ ఎక్కడ కూడా అమలు కావడం లేదని ఆరోపించారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు పూర్తి అయి ఐదు సంవత్సరాలు గడుస్తున్న లబ్ధిదారులకు అందించలేదన్నారు.మండల శాఖ ఆధ్వర్యంలో పలుమార్లు వినతిపత్రాలు, నిరసనలు నిర్వహించినప్పటికీ డబుల్ బెడ్ రూం లు ఎప్పుడు ఇస్తారనే అంశంపై స్పష్టత రావడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం లు, ఇంటి ఖాళీ స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షలు అందించాలని డిమాండ్ చేశారు.

## నియోజకవర్గ స్థాయి క్రీడలను ప్రారంభించిన ఎంపీపీ



కొత్తపల్లి, మార్చి 14, (మనం న్యూస్): కొత్తపల్లి మండలంలోని మల్కాపూర్ గ్రామంలో పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ లో జరుగుతున్న కరీంనగర్ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలను కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు . ఈ సందర్భంగా కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తూ ఒక విద్య పైనే కాకుండా విద్యార్థులలో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయాలని ఇటువంటి ఆటల పోటీలు నిర్వహించడం చాలా సంతో షకరమని అన్నారు. సందర్భంగా కార్యక్రమానికి సహకరించిన కాసర్ల జీవన్ రెడ్డిని మరియు ఉపాధ్యాయ బృందాన్ని ఎంపీపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో డి ఇ వో జనార్దన్ రావు, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి పండుగ గంగవ్వ, నరసయ్య, ఎంఈఓ మధు సూదనా చారి, మాజీ సర్పంచులు కాసారాపు శ్రీనివాస్ గౌడ్ ,బొమ్మ ఈశ్వర్ గౌడ్ , ప్రధానోపాధ్యాయులు స్వదేశీ కుమార్ ,అశోక్ రెడ్డి లక్ష్మారెడ్డి, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు , పీఇటీలు లక్ష్మణ్ , రామ్ రెడ్డి రామానంద తీర్థ, శ్రీనివాస్,దివాకర్, శంకరయ్య ఉస్మాన్ భాష వివిధ గ్రామాల, క్రీడాకారులు, ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## కారల్ మార్క్స్ స్ఫూర్తితో ఉద్యమించాలి

- సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు

దుమ్ముగూడెం, మార్చి 14 (మనం న్యూస్): ఈరోజు దుమ్ముగూడెం మండలంలో ములకపాడు సెంటర్ ఎలమంచి సీతారామయ్య భవనం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన కారల్ మారక్స్ 140వ వర్ధంతి సభలో ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కారల్ మారక్స్ 140వ వర్ధంతిని జరుపుకుంటున్నారని పెట్టుబడిదారుల గుండెలను రైలు లాగా పరిగెత్తించిన మహా నాయకుడు కారల్ మారక్స్ స్ఫూర్తితో ఉద్యమించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు మానవజాతి చరిత్ర మలుపులు గుట్టు విప్పిన మహానుతుడు కారల్ మారక్స్ అని అంతా అతీత శక్తుల పుణ్యపురుషుల సృష్టిగా ఘోషిస్తుంటే ,మానవుడే చరిత్ర నిర్మాత అని మహోన్నత వ్యక్తి కారల్ మారక్స్ అని అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు పిట్టల రవి, జిల్లా కమిటీ సభ్యులు కె, బ్రహ్మాచారి, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, జిల్లా కమిటీ సభ్యులు రమేష్,మర్మం చంద్రయ్య, చిలకమ్మ,యలమంచి శ్రీను బాబు, బోల్లి సత్యనారాయణ, కుమరికుంట్ల సాంబశివరావు, చిన్ను, సున్నం వెంకటేశ్వర్లు, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ
### సూర్యాపేట-యాదాద్రి

# సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన

హాలియా, మార్చి 14 (మనం న్యూస్) : చిన్న అనుముల గ్రామస్తులు నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే నోముల భగత్ గారికి నీరాజనం కెసిఆర్ గారి వెంటే మేము అంటూ ర్యాలీగా బయలుదేరి పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికిన గ్రామస్తులు గతంలో పాలించిన నాయకులు ఏరోజు మాకు పట్టించుకోలేదు.. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే భగత్ గారి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి జై బిఆర్ఎస్ ,జై కేసీఆర్,జై కేటీఆర్,జై జగదీశ్ రెడ్డి, జై నోముల అనే నినాదాలతో మార్మోగిన చిన్న అనుముల సీసీ రోడ్డు, డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన చేసిన నాగార్జున సాగర్ శాసనసభ్యులు నోముల భగత్ గారు.. హాలియా పట్టణం, అనుముల 8 వార్డు లో పట్టణ అభివృద్ధి కొరకు రూ.20 లక్షల వ్యయంతో నూతన సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణాన పనులకు శంకుస్థాపన చేసి నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ గారుఅనంతరం ఎల్లమ్మ తల్లి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... మున్సిపాలిటీలు అభివృద్ధి లక్ష్యంగా హాలియా పట్టణం లో అభివృద్ధి పరుస్తూ గత ప్రభుత్వాలు ఏనాడూ హాలియా పట్టణాన్ని గతంలో పాలించిన నాయకులు పట్టించుకున్న దాకలు లేవని గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతూనే బంగారు తెలంగాణ లక్ష్యంతో గ్రామాలలో వైకుంఠధామాలు, రైతు వేదిక లు, పల్లె ప్రగతి లు ఏర్పాటుచేసి దీనికి ప్రజలు అధికారులు సహకరించాలని కోరారు. గ్రామాలలో ప్రజలు, అధికారులు సహకరిస్తే హాలియా



మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుతుంది. సీఎం కేసీఆర్ గారి నాయకత్వంలో హాలియా పట్టణం రూపు రేఖలు మారుతున్నాయి. పట్టణం అభివృద్ధి కొరకు వెజ్ నాన్ వెజ్ మార్కెట్, మినీ స్టేడియం, లైబ్రరీ, డిగ్రీ కళాశాల హాలో అభివృద్ధి పనులు కెసిఆర్ గారి నాయకత్వంలో హాలియా పట్టణం అభివృద్ధి చెందుతుంది.గతంలో పాలించిన నాయకులు ప్రజలను ఓటు బ్యాంకుకు తప్ప ఏనాడు ప్రజల గురించి పట్టణ అభివృద్ధి గురించి పట్టించుకున్న దాఖాలు లేవు. సీఎం కేసీఆర్ గారి నాయకత్వంలో ఇప్పుడు పల్లెలు, పట్టణాల రూపురేఖలు మారుతున్నాయి. ఇలాంటి నాయకుడికి ప్రజలు ఆశీర్వదిస్తే ఇలాంటి అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు ప్రజలకు ఇంకా ఎన్నో ప్రవేశపెడతారని అన్నారు. ఈ కార్యక్రమం లో జడ్పి వైస్ ఛైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి,హాలియా మున్సిపల్ ఛైర్మన్ వెంపటి పార్వతమ్మ -శంకరయ్య, హాలియా మార్కెట్ ఛైర్మన్ జవాజీ వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నల్లగొండ సుధాకర్, మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, హాలియా పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు,మండల ప్రధాన కార్యదర్శి యనమల సత్యం, కౌన్సిలర్ ప్రసాద్,అన్నేపాక శ్రీను,హాలియా కో -అప్షన్ మెంబర్లు రావుల లక్ష్మమ్మ -లింగయ్య, చాపల సైదులు, 8వార్డు అధ్యక్షుడు బొడ్డుపల్లి ఈదయ్య, కౌన్సిలర్ లు నల్లబోతు వెంకటయ్య, అన్నేపాక శ్రీను, జింకల ప్రసాద్,గుర్రపోడ్ పీఏసీఎస్ ఛైర్మన్ ఆవుల వెంకన్న యాదవ్, నియోజకవర్గ యాదవ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నడ్డి బాలరాజు, పట్టణ యూత్ అధ్యక్షుడు సైదా చారి,డైరెక్టర్ ప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు మెండే సైదులు, పట్టణ ఎస్సీ సెల్ పట్టణ ప్రధాన కార్యదర్శి బుర్రి మొగులయ్య,జింకల ప్రసాద్,7వార్డు ఇంచార్జి దుర్గారావు,బొడ్డుపల్లి మురళి,రెడ్డిపల్లి జానకి రాములు,నాగార్జున సాగర్ నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు పిల్లి అభినయ్ యాదవ్, బీఆర్ఎస్వీ నాయకులు హుస్సేన్,గొర్ల సైదయ్య, రావుల శేఖర్, రావుల శంకర్, చంద నాగిరెడ్డి,జూపల్లి కృష్ణ, సింగం కోటి,చంటి,అఖిల్,పిల్లి వెంకట్ యాదవ్, గుండెబోయిన భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాటు పూర్తి
### డిపార్ట్మెంటల్ ఆఫీసర్ కె వెంకటేశ్వరావు



నాగార్జునసాగర్, మార్చి 14 (మనం న్యూస్) : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ కె వెంకటేశ్వరావు తెలిపారు ప్రథమ ఇంటర్ పరీక్షకు 507 మంది హాజరుకానున్నారని తెలిపారు..హిల్ కాలనీ ప్రభుత్వ జూనియర్ కళాశాల, బీసీ గురుకుల కళాశాల, పెద్దవూరకి చెందిన న్యూ విజన్, కేజీవీబీ, ఎస్టీ మైనార్టీ కళాశాల విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు.ఈరోజు పరీక్ష విధివిధానాలపై ఇన్విజిలేటర్లతో తో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో చీఫ్ సూపరెండెంట్ ప్రిన్సిపాల్ పాండయ్య పాల్గొన్నారు

### టి.ఎస్.పి.ఎసి నిర్వహించిన
## అన్ని పరీక్షలపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలి



నల్లగొండ, మార్చి 14 (మనం న్యూస్) : తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన అన్ని పరీక్షలకు సంబంధించి సిట్టింగ్ జడ్జి చేత న్యాయ విచారణ జరిపించాలని తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు డిమాండ్ చేసారు. కానీ అన్ని డిపార్ట్మెంట్లో అవినీతి పేర్కొనపోయిందని లంచగొండితనం విలాయ తాండవం చేస్తుందని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. పరీక్షల నిర్వహణలో ప్రభుత్వం యొక్క నియంత్రణ కొరవడినట్లు స్పష్టంగా కనబడుతుందన్నారు అందుకు నేడు బయటపడిన భాగోతమే నిదర్శనం అన్నారు.ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన రంగం లోకి దిగి విచారణ ను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

## కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే భగత్



హాలియా, మార్చి 14 (మనం న్యూస్) : హాలియా పట్టణం 4 వ వార్డు ఆకాంక్ష స్కూల్లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే నోముల భగత్ .శిబిరానికి సంబంధించిన ఏర్పాట్లపై అధికారులను, ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. యంత్రాలను ఆయన స్వయంగా పరిశీలించారు. మున్సిపాలిటీలో ఇప్పటివరకు జరిగిన శిబిరాల వివరాలు మరియు రిజిస్టర్ల నిర్వహణ తదితర విషయాలపై చర్చించారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలిగించకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ ఛైర్మన్ ఇరిగి పెద్దులు గారు, ఛైర్ పర్సన్ వెంపటి పార్వతమ్మ శంకరయ్య గారు మున్సిపల్ కమిషనర్ గారు, పీహెచ్సీ సిబ్బంది. మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

### హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్రను
## విజయవంతం చేయాలి : ముస్కు శ్రీనివాస్ రెడ్డి



అనంతగిరి, మార్చి 14 (మనం న్యూస్) : హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ టీపీసీసీ మాజీ అధ్యక్షులు నల్గొండ ఎంపీ కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి టిపిసిసి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఉత్తంపద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని గ్రామాలలో 16-03-2023 నుండి 20-03-2023 తేదీ వరకు హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్ర ప్రారంభించడం జరుగుతుందని అందులో భాగంగా 16-03-2023 ఉదయం ఎనిమిది గంటలకు అనంతగిరి మండలంలోని గొండ్రియాల గ్రామంలో పాదయాత్ర ప్రారంభించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కోదాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుగుల గోపాల్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు డేగ కొండయ్య సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరావు బాబురావు జొన్నలగడ్డ కోటేశ్వరావు వినయ్ సురేష్ రామకోటయ్య హట్యా పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం కొబ్బరికాయల అమ్మకం వేలంపాట



హుజూర్‌నగర్, మార్చి14,మనం న్యూస్ః మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలోని వేంచేసి ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద కొబ్బరికాయల దుకాణం నిర్వహణ కొరకు ఆలయ ప్రాంగణంలో 16వ తేది గురువారం వేలం పాటను నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి తుమ్మల వెంకట చలపతి, ఆలయ చైర్మన్ సాతులూరి వెంకటేశ్వర్లులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద ఉన్న దుకాణంలో కొబ్బరికాయలు, పూలు, పూజా సమాగ్రి విక్రయించేందుకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వేలం పాట నిర్వహించడం జరుతుందన్నారు. గత పాతదారుడు రెండు సంవత్సరాల సమయం పూర్తి అయిందన్నారు. రానున్న 2సంవత్సరాలకు కొబ్బరికాయల దుకాణం వేలం పాట నిర్వహించబడుతుందని, వేలం పాటలో పాల్గొనేవారు గురువారం మధ్యాహ్నం 12గంటల లోపు రూ. 30వేలు డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు. అదేరోజు మధ్యాహ్నం 12గంటలకు వేలంపాట జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు నిడిగొండ నారాయణ, నేలపట్ల రాఘవయ్య, పొదిల గోపాలకృష్ణ, పేరూరి వెంకటేశ్వర్‌రావు, చీకూరి సైదయ్య, నందిగామ సైదమ్మశ్రీను, ఎక్స్ఎక్స్ అఫిషియో మెంబర్ అలహరి నర్సింహచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 25లక్షల సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన



మేళ్ళచెర్వు,మార్చి14,మనంన్యూస్ః మండల పరిధిలోని రామాపురం గ్రామంలో రూ. 25లక్షలతో మంజూరైన సీసీరోడ్డు పనులకు మంగళవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంతర్గత రహదారుల నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ నిధులు మంజూరు చేస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ది సంక్షేమ పథకాలే మళ్ళి బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఇప్పటికి రూ. 3700వేల కోట్లతో అభివృద్ది పనులు చేపట్టానన్నారు. అనంతరం మేళ్ళచెర్వు మండల కేంద్రానికి చెందిన కర్నాటి రజిని కుటుంబానికి మంజూరైన రూ. 1లక్ష 50వేల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కంటివెలుగు ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్ ,మార్చి14,మనంన్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటివెలుగు -2వ విడత కార్యక్రమాన్ని పట్టణంలోని 13వ వార్డులో మంగళవారం కౌన్సిలర్ తేజవత్ రాజానాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం ద్వారా 8సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల నుండి వద్దుల వరకు ఎటువంటి దృష్టిలోపం ఉన్న ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు శస్త్రచికిత్స, కళ్ళా అద్దాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కంటివెలుగు శిభిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల పరిధిలో కంటివెలుగు ఆపరేషన్లు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆర్పీలు, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు. కరక్కయలగూడెంలో..... మండల పరిధిలోని కరక్కయలగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిభిరాన్ని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, సర్పంచ్ కీత జయమ్మ ధనమూర్తితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో



ఎస్‌కే. మౌలానా, ఎంపీటీసీ మచ్చా వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ చింతకుంట కల్పన, కీత అప్పారావు, రామయ్య, పంచాయితీ కార్యదర్శి సతీష్, వైద్య, గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

### జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో
## నిరుపేద కుటుంబానికి చేయూత



హుజూర్‌నగర్, మార్చి 14 ,మనం న్యూస్ః మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో నిరుపేద కుటుంబానికి జనచైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం 25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను అందజేయడం జరి గింది. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వహకులు వంశీ, సాయి, శివశంకర్‌లు మాట్లాడుతూ... జనచైతన్య ట్రస్ట్ ద్వారా రక్తదాన కార్యక్రమాలు చేపడుతూ ఆపదలో ఉన్నవారికి, నిరుపేదలకు సేవలందిస్తున్నామని, 13వ వార్డులో ఉన్న ఎస్‌కే. కాశీమా భక్త చినిపోయి 10నెలలు కుటుంబం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుకుని జనచైతన్య ట్రస్ట్ ద్వారా బియ్యం, నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ట్రస్ట్ తరుపున ఈ కార్యక్రమానికి సహకరించిన పబ్బా సాయిపవన్‌ను ట్రస్ట్ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ సభ్యులు బీవీ శ్రీపతి,అహ్మద్, కాశీ విశ్వనాథ్,కుక్కడపు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



గరిడేపల్లి,మార్చి14, మనం న్యూస్ః మండల పరిధిలోని పొనుగోడు గ్రామంపలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా, వివిధ శాఖల అధికారు లుగా సహచర విద్యార్థులకు పాఠశాలు బోధించి చక్కటి అభినయం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భావిభారత పౌరులు గా సమాజంలో మంచి వ్యక్తులుగా తీర్చిద్దిడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జోగి సరోజినమ్మ, ఎస్ఎంసీ చైర్మన్ సన్నాయిల రేణుక, బత్తిని సూర్యం, ఉపాధ్యాయులు సత్యానారాయణ, సందీప్ కుమార్, కోటేశ్వర్‌రావు, సుధాకర్, రాజశేఖర్, కృష్ణారెడ్డి, పుష్పమ్మ, విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

## డిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదానం



హుజూర్‌నగర్,మార్చి14,మనంన్యూస్ః సూర్యపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఒక మహిళ ఆపరేషన్‌కు ఏ పాజిటీవ్ రక్తం అత్యవసరం కాగా మంగళవారం డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావుకు తెలుపగా తక్షణమే స్పందిచి డోనర్ తేజవత్ రవినాయక్‌ను హస్పిటల్ వద్దకు వెళ్ళి ఏ పాజిటివ్ రక్తదానం చేయడం జరిగింది. డిఎస్ఆర్ ట్రస్ట్ తరుపున మహిళకి రక్తదానం చేయడం పట్ల ట్రస్ట్ సభ్యులు తేజవత్ రవినాయక్‌ను అభినందించారు. ఈ సందర్భంగా రక్తం అవసరం ఉన్న వారికి డిఎస్ఆర్ బ్లడ్ డోనేషన్ టీం అన్ని వేళల అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రతిఒక్కరూ రక్తందానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దగ్గుపాటి సుశీల, సత్యానందం, ప్రసాద్, తిరుపతి, కళ్యాణ్, సురేష్, అశోక్ కుమార్, రాజేష్, కవిత, రాజేష్‌లు పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



తిరుమలగిరి, మార్చి 14(మనం న్యూస్)ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామాల్లో అందరు వినియోగించుకోవాలని ఎంపీపీ నెమురగొమ్ము స్నేహలత అన్నారు. మంగళవారం మండలంలోని కొక్యాతండాలో ఆరోగ్యమేళా, కంటి వెలుగు శిబారిన్న ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి చూపు మందగించిన వారి కోసం ప్రభుత్వం ఉచితంగా శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు కంటి అద్దములు అందజేస్తున్నారన్నార. ఈకార్యక్రమంలో సీహెచ్‌వో బిచ్చునాయక్, సర్పంచ్ గుగులోతు తారమ్మ, క్యాంప్ డాక్టర్ సమతరాణి,సూపర్ వైజర్ రామచంద్ర, లలిత, పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, సరిత, రజిత, ఏల్లేష్, ప్రేమ్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్సు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి



తిరుమలగిరి, మార్చి14(మనం న్యూస్)ః మండలంలోని తొండ గ్రామ సమీపంలో తిరుమలగిరి-తొర్రూర్ రోడ్డులో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి చెందాడు. ఎస్ఐ శివకుమార్ తెల్పిన వివరాల ప్రకారం తొండ గ్రామం నుండి తిరుమలగిరి వైపుకు వస్తున్న ఆటోను తొర్రూర్ వైపు వెళుతున్న టాటా ఏసీ ఢీ కొట్టడంతో ఆటో డ్రైవర్ నూనె సంపత్ (36) తీవ్ర గాయాలు అయ్యాయని తెలిపారు. గాయపడిన సంపత్‌ను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించగా మృతి చెందాడని తెలిపారు. మృతుడు దేవరుప్పల మండలం న్పహాడ్ గ్రామానికి చెందిన వాడని తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. టాటా ఏసీ డ్రైవర్ ఆవుల వీరయ్యపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తాన్నామని తెలిపారు.

## కంటి వెలుగుపై కళాజాత



జాజిరెడ్డిగూడెం, మార్చి14(మనం న్యూస్)ః జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తొట్టిబాయ్‌తండా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు హరితహారం, సీజనల్ వ్యాధుల పరిసరాల పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణపై వివిధ శాఖలపై తెలంగాణ సాంస్కృతిక సారధి సూర్యాపేట జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు కళాబృందంచే ఆటాపాట మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో వెన్నల నాగరాజు, గడ్డ ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పల్లెల రాములు, పాక ఉపేందర్, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు హాని కలిగించే
## కాలుష్య పరిశ్రమలు వెంటనే తరలించాలి



భూదాన్ పోచంపల్లి, మార్చి 14 (మనం న్యూస్): మండల పరిధిలోని దోతిగూడెం గ్రామంలో ఉన్న దాదాపు ఏడు కంపెనీలను వెంటనే బయటికి తరలించాలని లేకపోతే తీవ్ర స్థాయిలో ధర్నాలు ఉంటాయని గ్రామస్తులు హెచ్చరించడం జరిగింది మంగళవారం దోతి గూడెం పరిధిలోని జూల కంపెనీ ముందు దోతి గూడెం రైతులు గ్రామస్తులు పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగింది, పగిళ్లరామిరెడ్డి, రావుల శేఖర్ రెడ్డి, పగిళ్ల సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ సొమ్మును వెంటనే రికవరీ చేయాలి

## పిఎసిఎస్ జరిగిన అవినీతిపై అధికారుల నిర్లక్ష్యం: సీపీఎం

భూదాన్ పోచంపల్లి, మార్చి 14 (మనం న్యూస్): అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని జూలూరు గ్రామంలో పీఏసీఎస్ ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి మంగళవారం రోజున ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోటా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సింగల్ విండోలో అవినీతి జరిగిందని 2022 సంవత్సరంలో అధికారులు చాలా వివరింగా ఆడిట్ రిపోర్టులో పొందుపరచడం జరిగింది కానీ ఇప్పటివరకు దాని విషయంలో అధికారులు ఎలాంటి స్పందన లేకుండా వ్యవహరిస్తూ ఉన్నారని ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం వారి సంక్షేమం కోసం ప్రాథమిక వ్యవసాయ సంఘాలను ఏర్పాటు చేస్తే అట్టి సంఘాలను కొందరు దుర్వినియోగం పాల్పడుతూ ఆరు కాలం కష్టపడి పంట పండించిన రైతుల కష్టాన్ని ఎంతో నమ్మకంతో సింగల్ విండో లో అమ్మకం కొనుగోలు జరుపుతుంటే వారు ఎదేచ్ఛగా వచ్చిన లాభాలను దుర్వినియోగం చేస్తూ పూట గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పలుమార్లు స్థానిక సింగల్ విండో డైరెక్టర్లు అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు సింగల్ విండోలో ఎలాంటి సమాచారాలు లేకుండా వ్యవహరిస్తున్నారని చెప్పుకున్న ఫలితం లేకపోవడంతో వారు గతంలో డైరెక్టర్లకు రాజీనామా చేస్తామని అనడంతో కొన్నిసార్లు సింగల్ విండో వారితో చర్చలు జరిపి చర్చలకు విఫలమైనట్లు తెలిపినారు కానీ అధికారులు ఇంత అవినీతి జరుగుతున్న రైతుల సొమ్మును కుల్లగొట్టి దుర్వినియోగానికి పాల్పడిన ఒదుకు స్పందించడం లేదని రైతుల సొమ్మును దుర్వినియోగానికి పాల్పడితే సహించేది లేదని వెంటనే అవినీతికి పాల్పడిన డబ్బును వెంటనే రికవరీ చేయాలని అధికారులు తగిన విచారణ జరిపి అవినీతికి పాల్పడిన



వారిపై పది రోజులలో చట్టరీత్యా చర్యలు తీసుకొని డబ్బులను రికవరీ చేయాలని లేని పక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో సింగల్ విండో లో రైతులందరినీ పెద్ద ఎత్తున సమీకరించి జిల్లా కేంద్రంలో ఉన్న కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నామని వారు అధికారులను హెచ్చరించారు వీరితో పాటు ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి సింగల్ విండో మాజీ డైరెక్టర్ బాణాల ఎల్లారెడ్డి. డైరెక్టర్లు అందెల జ్యోతి బొబ్బల బాలకృష్ణారెడ్డి గట్టు రామ్ రెడ్డి ఉడుతల జంగయ్య యాదిరెడ్డి రైతు సంఘం జిల్లా నాయకులు పగిళ్ల లింగారెడ్డి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు రైతు సంఘం నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి నెల కంటి జంగయ్య కల్కూరి బిక్షపతి వారాల మల్లారెడ్డి వీరారెడ్డి పగిళ్ల లావణ్య పత్తి బిక్షపతి దాసరి రాజు నవీన్ బుగ్గ లక్ష్మయ్య జంగారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కందడి రాంరెడ్డి కాసుల పన్నీరు అంజయ్య నాగరాజు రైతులు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుపై దాడిని నిరసిస్తూ రాస్తారోకో



మెట్ పల్లి, మార్చి 14 (మనం న్యూస్): మెట్‌పల్లికి చెందిన విలేఖరి మెన్నేని వేణురావుపై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం ఐజెయు అనుబంధ టియుడబ్ల్యుజె జగిత్యాల జిల్లా సహాయ కార్యదర్శి దాసం కిషన్ ఆధ్వర్యంలో ఎస్సారెస్పీ కెనాల్ బ్రిడ్జిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న జర్నలిస్టులపై దాడులకు పాల్పడడం హేయమైన చర్య అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టి, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఐజెయు సభ్యులు, మెట్ పల్లి మన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఆగ సురేష్ మాట్లాడుతూ విలేఖరిపై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐ లక్ష్మీనారాయణ, ఎస్సై శ్యామ్‌రాజ్‌లు ధర్నా ప్రాంతానికి చేరుకొని ఆందోళన విరమించాలని కోరారు. నిందితులను అరెస్ట్ చేసి శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో విలేకరులు ధర్నా విరమించి సిఐ లక్ష్మీనారాయణ కు వినతి పత్రం అందజేశారు. సుమారు గంట పాటు జరిగిన రాస్తారోకోతో జాతీయ రహదారిపై రెండు వైపులా సుమారు కిలో మీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. ప్రెస్ క్లబ్ సభ్యులు చేపట్టిన ఆందోళనకు బిజెపి, కాంగ్రెస్, ఎమ్ఐయం నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి మన ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి భూరం సంజీవ్, ఉపాధ్యక్షులు మాసుల ప్రవీణ్, మహ్మద్ అజీమ్, గౌరవ అధ్యక్షుడు, ఐజెయు జిల్లా సంయుక్త కార్యదర్శి దాసం కిషన్, సంయుక్త కార్య దర్శులు జంగం విజయ్, తరి రాజశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఓంకారి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ఎస్.కె.రఫీఉల్లా, ఎస్.కె సాజిద్, సోయల్ హుస్సేన్, ఎండి అజీముద్దీన్, మోసిన్, శ్రీనివాస్, ఫిరోజ్ ఖాన్, బిజెపి, కాంగ్రెస్, ఎంఐయం పార్టీ నాయకులు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా, చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, బొడ్ల రమేష్, సాంబారి ప్రభాకర్, శ్రీరామ్ శివ, అఖిల్, అక్రమ్, పెంట ప్రణయ్, బత్తుల ప్రసాద్, జెట్టి లక్ష్మణ్, అరుణ్, షేర్ భరత్, మెట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## సమష్టి కృషితో బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

- ఆర్డిఓ హరిసింగ్

ఇల్లందకుంట, మార్చి 14 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలను అన్ని శాఖల అధికారులు సమిష్టి కృషితో విజయవంతం చేయాలని ఆర్డీవో హరిసింగ్ సూచించారు. అపరభద్రాద్రిగా పేరుగాంచిన శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలను అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దేవస్థానం ఆవరణలో వివిధ శాఖల అధికారుల తోటి సమీక్షా సమావేశం ఆర్డిఓ హరి సింగ్, ఆలయ ఈవో సుధాకర్‌ల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరిసింగ్ మాట్లాడుతూ ఆలయ ఆవరణలో వాహనాల పార్కింగ్ కోసం ప్రైవేటు స్థలాలను గుర్తించి పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని, తక్షణమే ఎక్కడెక్కడ ఖాళీ స్థలాలున్నాయో గుర్తించి వాటిని వినియోగలను తీసుకురావాలని సూచించారు. కళ్యాణం జరిగే ప్రాంతంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, భారీకేడ్లను ఏర్పాటు చేసి భక్తులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులను బ్రహ్మోత్సవాల ఏర్పాటుకు ఉపయోగించుకోవాలని సూచించారు. మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటులో 50 కౌంటర్లు ఏర్పాటు చేయాలని, అన్నదాన కార్యక్రమ నిర్వహణ కోసం స్థలాన్ని గుర్తించాలన్నారు. జమ్మికుంట కూడళ్లలో సిరిసేడు, మల్యాల కూడలిలో ఆలయ రూట్ మ్యాప్‌ను ఉంచాలని ఈవోకు సూచించారు. స్వామి వారి కళ్యాణం జరిగే మండపంలోని కళ్యాణ దాతలకు వివిధ కేటాయించిన స్థలాలను విశాలంగా ఉండేటట్టు చూడాలని, ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేయాలని ఆలయ కోనేరు వద్ద గజ ఈతగాలను నలుగురిని అందుబాటులో ఉంచాలని, వివిఐపి తూర్పు ద్వారం గుండా ఆలయంలోకి రావాలని దానికి పోలీస్ సిబ్బంది సహకరించాలని సూచించారు. డిప్యూటీ డిఎంహెచ్‌వో చందు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి 108, 104 వాహనాలు అందుబాటులో ఉంటాయని ప్రాథమిక హెల్త్ ఇష్యూ గురించి రెండు సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ కంకణాల శ్రీలత, ఎంపిటిసి సభ్యులు దంసాని విజయ, హుజురాబాద్ ఏసిపి వెంకట్ రెడ్డి, ఇల్లందకుంట తహసిల్దార్ మాధవి, జమ్మికుంట తహసిల్దార్ రాజేశ్వరి, మునిసిపాలిటీ కమిషనర్ సమ్మయ్య, హుజురాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ సమ్మయ్య, జమ్మికుంట ఎంపిడివో కల్పన, ఇల్లందకుంట ఇంచార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎన్‌జివో ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



జమ్మికుంట, మార్చి 14 (మనం న్యూస్): జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మహిళా అభివృద్ధి సొసైటీ ఎన్ జివో ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎన్‌జివో జిల్లా కో-ఆర్డినేటర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈ సృష్టిలో మహిళాల ప్రాధాన్యత చాలా ముఖ్యమని, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ఒక అమ్మగా, చెల్లిగా, అక్కగా, భార్య గా బాధ్యతలు నిర్వర్తిస్తూ, బయట ప్రపంచంలో ఉద్యోగ బాధ్యతలను కూడా నిర్వరిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు, పాటలు వంటి కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, సీఎల్ ఆర్పీలు మంజుల, జ్యోతిలతో పాటు ఆర్పీలు, సమాఖ్యల ఓబీ లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కంటివెలుగు కార్యక్రమానికి విశేషస్పందన



వీణవంక, మార్చి 14, (మనం న్యూస్): మండలంలోని కొండపాక, ఎలుబాక, బేతిగల్ గ్రామాలలో రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యములో నిర్వహిస్తున్న కంటివెలుగు కార్యక్రమానికి ప్రజల నుండి విశేషస్పందన లభించింది. మంగళవారం కంటి వైద్యులు దాదాపు 300మందికి పైగా కంటి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు ,ఆరోగ్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిజాం గుండెల్లో రణభేరి మోగించిన అణభేరి

- ఇందుర్తి మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి



చిగురుమామిడి, మార్చి 14, (మనం న్యూస్): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు కామ్రేడ్ అనబెరి ప్రభాకర్ రావు అని సిపిఐ జాతీయ నాయకులు ఇందుర్తి మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి అన్నారు. అనబేరి ప్రభాకర్ రావు 75 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండలంలో సుందరగిరి నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని 17 గ్రామాల సిపిఐ కార్యకర్తలు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. సుందరగిరి డిపో వద్ద అనభేరి ప్రభాకర్ రావు విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే చాట వెంకటరెడ్డితో కలిసి జిల్లా కార్యదర్శిలు మంద పవన్, మర్రి వెంకట స్వామి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో సిపిఐ చిగురుమామిడి మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి మాజీ జెడ్పీటిసి అంద స్వామి, రాజిరెడ్డి, సదాశివ, గూడెం లక్ష్మి, చిన్న స్వామి, కాంతాల శ్రీనివాస్ రెడ్డి, ఉస్మాన్, బింగి స్వామి,బందెల శ్రీనివాస్ ,జీల సంపత్, చంద్రయ్య, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు శిబిరాలను ప్రారంభించిన మేయర్

- 12వ డివిజన్‌లో పర్యటన



కరీంనగర్, మార్చి 14, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగులో భాగంగా కరీంనగర్ లో మంగళవారం రోజు మేయర్ యాదగిరి సునీల్ రావు 12 వ డివిజన్ల లో పర్యటించారు. భగత్ నగర్ బృందావన్ గార్డేన్ సమీపంలో స్థానిక కార్పొరేటర్ తోట రాములుతో కలిసి కంటి వెలుగు శిభిరాన్ని ప్రారం భించారు. అనంతరం కంటి పరిక్షలు చేయించారు. అనంతరం వృద్దులకు కళ్ళజోడును అందించారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిదిలో పలు డివిజన్లలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలు విజయవంతంగా సాగుతున్నాయన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో దాదాపు 80 వేల మందికి శిభిరాల ద్వారా కంటి పరిక్షలు చేసినట్లు తెలిపారు. కంటి వెలుగు శిభిరాల లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నగరపాలక సంస్థ ద్వారా అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. ఇంత గొప్ప గొప్ప కార్యక్రమాలతో ప్రజల సంక్షేమాన్ని కోరుతున్న ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కేసీఆర్ కు అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిభిరం ప్రారంభం



పెద్దపల్లి, మార్చి 14, (మనం ప్రతి నిధి): మండలంలోని రాఘవాపూర్ గ్రామం లో గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాలకు చెందిన 60మంది వాలెం టీర్స్‌తో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నిర్వహించారు. జాతీయ సేవ పథకం ప్రత్యేక శిబిరంలో మొదటిరోజు ముఖ్య అతిథిగా కొండ రవియాదవ్ జాతీయ యువజన అవార్డు గ్రహిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద అడుగు జాడల్లో యువత నడవాలని, ముఖ్యంగా సామాజిక సేవా భావం అలవ ర్చుకోవాలని అన్నారు. మత్తు పదార్థాలు, గుట్కా,పాన్, డ్రగ్స్ చెటు అల వాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం దేశ భక్తి పాటలు, జాన పద పాటలు పాడి ఆలరించారు. మధ్యాహ్నం జడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్ ఆవరణలో కలుపు మొక్కలు తీయడం, పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల ఆధినేత అల్లెంకి శ్రీనివాస్, స్థానిక ఎంపిటీసీ శ్రీనివాస్, వార్డు సభ్యులు కె. శ్రీనివాస్,ఎన్ఎస్ఎస్ ఫ్రోగ్రాం అధికారి సమద్, అధ్యాపకులు రాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గణితం పట్ల భయాన్ని వీడాలి



వీణవంక, మార్చి 14, (మనంన్యూస్): విద్యార్థులు రానున్న పదవతరగతి వార్షికపరీక్షల భయాన్ని వీడాలని, ముఖ్యం గా గణితం పట్ల ఎలాంటి భయాందో ళనలకు గురి కాకుండా ఉన్నసమయాన్ని వృధా చేసుకోకుండా ఇష్టపడి చదువుకుంటే అన్ని సబ్జెక్టులు సులభంగానే ఉంటాయని ఆంధ్ర మహిళాసభ పాఠశాల ఉపాధ్యాయురాలు చిట్టిరెడ్డి ఉమాదేవి మంగళవారం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. మానవజీవితంలో గణితశాస్త్రమునకు చాలా ప్రాధాన్యత ఉందని, అన్ని శాస్త్రాలలో దాని అవసరం ఎంతగానో ఉంటుందని, ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపి విద్యార్థుల్లో లెక్కలపై ఆందోళన పోగొట్టి మెరుగైనఫలితాలు సాధించేదిశగా కృషిచేయాలని అన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి వెంటనే వేతనాలు చెల్లించాలి

వీణవంక, మార్చి 14, (మనం న్యూస్):మండలంలోని వివిధ గ్రామాపంచాయతీలలో పని చేస్తున్న ఉద్యోగులు, కార్మికులు, కారోబారులు మల్టీపర్పర్స్ హెల్త్‌వర్కర్స్‌లకు ఉన్న పెండింగ్ వేతనాలను రాష్ట్రప్రభుత్వం వెంటనే చెల్లించాలని మండల కారోబారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు.

మంగళవారం మండలంలోని కిష్టంపేట గ్రామంలో ఆయన మాట్లడుతూ గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న వారికి వేతనాలు సకాలంలో రాకపోవడంతో ఆర్థికంగా, మానసికంగా ఒత్తిడిలకు గురై పలువురు సిబ్బంది ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. కారోబారులనుమల్టీపర్పస్ వర్కర్స్ విభాగం నుండి తొలగించి ప్రత్యేక విభాగంలో చేర్చలని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే అందించని ఎడల మరిన్ని ఆత్మహత్యలు జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

## జిల్లా విద్యాధికారికి పదవ తరగతి గణిత మెటీరియల్ అందజేత



ఇల్లంతకుంట, మార్చి 14 (మనం న్యూస్): అనంతగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయులు మొహమ్మద్ ఫరీదుద్దీన్ చే రూపొందించి రాష్ట్రంలో చాలా పాఠశాలల్లో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉన్న పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం గణిత మెటీరియల్ ను నూతనంగా విచ్చేసిన జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ కు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా డిఇవో మాట్లాడుతూ అత్యంత ఉపయోగకరమైన గణిత మెటీరియల్ తయారు చేసిన ఫరీదుద్దీన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు లకావత్ మోతిలాల్ , మండల విద్యాధికారి బన్నాజీ, జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ అబ్దుల్ అజీమ్ , అనంతగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రవణ్ కుమార్, టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు మహేందర్ రెడ్డి, ఎస్టీయు జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి సత్యప్రకాష్, ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్ రావు, జిల్లాలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్‌కు ఆస్కార్ అవార్డు రావడం పట్ల రసమయి హర్షం





తిమ్మాపూర్, మార్చి 14 (మనం న్యూస్): ఆర్ ఆర్ ఆర్ సినిమాలోని 'నాటు నాటు' పాట కు ఉత్తమ ఒరిజనల్ సాంగ్ విభాగంలో ఆస్కార్ అవార్డు రావడం పట్ల రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ శాసన సభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆర్ఆర్ఆర్ చిత్రం యూనిట్ తో పాటు తెలంగాణ ముద్దు బిడ్డ, సినీ పాటల పూదోట, అస్కార్ అవార్డు గ్రహీత రచయిత చంద్రబోస్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విశ్వ సినీ వేదిక మీద ఒక తెలుగు సినిమా సత్తా చాటుతూ, ప్రపంచ చలనచిత్ర రంగంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డును గెలుచుకోవడం తెలుగువారిగా మనందరికీ గర్వకారణమని రసమయి పేర్కొన్నారు.

## ఫీజు బకాయిల పేరిట విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వకపోతే సహించం

కరీంనగర్ టౌన్, మార్చి 14, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో రేపటినుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు, ఏప్రిల్ లో జరగనున్న పదవ తరగతి పరీక్షలకు ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థులు ఫీజు చెల్లించ లేదనే కుంటి సాకుతో హాల్ టికెట్ ఆపి మానసిక ఆవేదనకు గురి చేస్తే సహించబోమని ఎ ఐ ఎస్ బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గవ్వ వంశీధర్ రెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులు



పూర్తిస్థాయి ఫీజు చెల్లించలేదని కారణంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు హాల్ టికెట్ ఇవ్వకుండా మానసిక వేదనకు గురి చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని బేషరతుగా అందరికీ హాల్ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కళాశాలలు చదువులు చెప్పే సంస్థలు కాదని, చదువులు కొనుక్కుని సంస్థలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఎవరు కూడా ఆందోళనకు గురికా వద్దని ఎ ఐ ఎస్ బి మీకు అండగా ఉంటుందని అన్నారు.పరీక్ష పత్రం లీక్ కావడం వల్ల టిఎస్ పిఎస్‌సి ప్రతిష్ట దెబ్బ తిన్న దని ఎన్నో ఆశలతో కటోర దీక్షతో సన్నద్ధమైన అభ్యర్థులకు న్యాయం జరగాలని విచారణ వ్యక్తం చేశారు. గతంలో కూడా తెలంగాణ రాష్ట్రంలో ఎంసెట్ పరీక్ష పత్రాలు లీక్ అయ్యాయని అధికారుల నిర్లక్ష్యం వలన గతంలో ఇంటర్మీడియట్ విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. తక్షణమే దీనిపై పూర్తి విచారణ జరిపి అభ్యర్థులకు న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలోఎ ఐ ఎస్ బి నాయకులు రమేష్, హరీష్, వినయ్, కార్తీక్, శ్రీధర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పెద్దపల్లి

## ట్రాన్స్ జెండర్ లు 'ఇనామ్' కోసం దౌర్జన్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

- పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బ రాయుడు



కరీంనగర్ బ్యూరో, మార్చి 14, (మనం న్యూస్): కొంతమంది ట్రాన్స్ జెండర్ వర్గానికి చెందిన వారు పట్టణంలో ఎక్కడ శుభకార్యం జరిగినా వారి ఇంటి ముందు వాలిపోయి ఇంటి యజమానికి చుక్కలు చూపిస్తూ, దౌర్జన్యంగా వేలకు వేలు డబ్బులు గుంజుతున్న సంఘట నలు తమ దృష్టికి వస్తున్నవని పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బా రాయుడు తెలిపారు. ఎవరైనా ఇటువంటి వేధింపులకు గురైతే బాధితులు వెంటనే డయల్ 100 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి వివరాలు తెలియజేస్తే బాధితుల సమక్షంలోనికి దగ్గరలో వున్న బ్లూ కోల్ట్స్ సిబ్బంది , మరియు పెట్రో కార్ సిబ్బంది చేరుకొని వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని తెలియజేస్తున్నాము.

## సీసీ కెమెరాల తోనే నేరాల నియంత్రణ

- ఏసీపీ కరుణాకర్ రావు
- గ్రామంలో12 సీసీ కెమెరాలు ప్రారంభం



చిగురుమామిడి, మార్చి 14, (మనం న్యూస్): నేరాల నియంత్రణలో, నేర పరిశోధనలో సీసీ కెమెరా ఎంతగానో ఉపయోగపడుతుందని కరీంనగర్ రూరల్ ఎసిపి కరుణాకర్ రావు అన్నారు. మండలంలోని ఉల్లంపల్లి గ్రామంలో ఇటీవల దాతల సహకారంతో ఏర్పాటు చేసిన 12 సీసీ కెమెరాలను, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎసిపి కరుణాకర్ రావు ప్రారంభించారు.గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇకనుండి గ్రామమంతా నిఘా నీడలో ఉంటుందని ప్రతి ఒక దృశ్యాన్ని కెమెరా ద్వారా బంధించవచ్చు అని గ్రామంలో దొంగతనాలు జరిగినప్పుడు అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడు కెమెరా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని తెలిపారు. మండలంలో దాదాపు అన్ని గ్రామాలలో సిసి కెమెరాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరంఎంపిపి ఎంపీపీ కొత్త వినీత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వచ్చాక ఫ్రెండ్లీ పోలీస్ తో పాటు పట్టణాలకు దీటుగా గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తూన్నారని, నేరాల నియంత్రణలో, నేర పరిశోధనలో సీసీ కెమెరా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ సైతం సీఎం కేసీఆర్ ఏర్పాటు చేశారన్నారు. దీని ద్వారా ఎక్కడినుండైనా దృశ్యాలను సిసి కెమెరాల ద్వారా చూడవచ్చు అన్నారు. మండలం లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ఎస్ఐసుధాకర్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాల ను ఏర్పాటు చేయాలని , దాతలు కూడా ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సిఐ పి.రమేష్,, జెడ్పీటిసి గీకురురవీందర్, స్థానిక సర్పంచ్, ఎంపిటిసి. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు వార్డు సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## వరిలో అగ్గి తెగులు, పాడి తెగులు నివారణ



ఇల్లందకుంట, మార్చి 14 (మనం న్యూస్): మండలంలోని పలు గ్రామాల్లోని వరి పంట పొలాల్లో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వలన అగ్గి తెగులు, పొడ తెగులు, ఆకు ముడతలను గమనించడం జరి గిందని వ్యవసాయ అధికారి గుర్రం రజిత తెలిపారు. అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లో జూల్ 0.6 గ్రాము, ఐసోప్రోధ మోలిన్1.5 మిల్లీలీటర్ చొప్పున ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. పొడ తెగులు నివారణకు హెక్సా కొనజోల్ గానీ, వ్యాలీడా మైసిన్ గానీ 2 మిల్లీ లీటర్ల ప్లాంటమైసిన్‌లో కలిపి పిచికారి చేయాలని, ఆకుముడత నివారణకు కోరాజిన్ 80మిల్లీ లీటరు ఎకరానికి, ఫ్లూటీంజమైడ్ డెల్టా మేకింగ్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు.


మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో స్టాఫ్ రిపోర్టర్లు & రిపోర్టర్లు గా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగు భాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

మంచిర్యాల, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి జిల్లాలలో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు రిపోర్టర్లు కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యాలయం
ఇ.నెం. 1-6-169, మమత థియేటర్ ప్రక్కన,
కలెక్టరేట్ రోడ్, భగత్‌నగర్, కరీంనగర్.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు
కె. తిరుపతి రెడ్డి
సెల్: 83339 98076

మనం



## మానేరు వాగు మృతుల కుటుంబాలకు మంత్రి గంగుల ఆర్థిక సహాయం



కరీంనగర్ బ్యూరో,మార్చి 14 (మనం న్యూస్): హోలీ పండుగ సందర్భంగా ప్రమాద వశాత్తు కరీంనర్ మానేరు వాగులో చనిపోయిన ముగ్గురు పిల్లల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం, మంత్రి గంగుల కమలాకర్ అండగా నిలిచారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున మూడు లక్షల రూపాయలు అందిస్తామని సిఎం కెసిఆర్ ప్రకటించగా, తన సొంత నిధుల నుండి మరో 2 లక్షలు కలిపి మొత్తం 5 లక్షల పరిహారాన్ని చెల్లిస్తామని మంత్రి గంగుల ప్రకటించారు. ఇచ్చిన హామి మేరకు మంగళవారం నష్టపరిహారానికి సంబంధించిన చెక్కులను బాధిత కుటుంబాలకు కలెక్టర్ సమావేశ మందిరంలో అందించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ చనిపోయిన పిల్లలను తాము తిరిగి తెచ్చి ఇవ్వలేమని, తమ వంతుగా ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని హామి ఇచ్చారు. హోళీ పండుగ రోజు ముగ్గురు పిల్లల మృతి చెందడం బాధాకరమని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలంటూ ఇప్పటికే పోలీసులకు, అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

## తడి, పొడి పద్ధతి వరి సాగుతో రైతులకు అధిక దిగుబడి

జమ్మికుంట రూరల్, మార్చి 14 (మనం న్యూస్): తడి పొడి పద్ధతిలో వరి సాగు చేయడం ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని దీని ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని క్లస్టర్ కో-ఆర్డినేటర్ కొండల్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి రైతు వేదికలో సిసిఎక్స్ పద్మపాని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తడి పొడి వరి సాగు నీటి యాజమాన్యంపై మంగళవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. పొలంలో నీరు పెట్టడం, ఆరబెట్టే పద్ధతులను అవలంబించడం ద్వారా వరి సాగులో 15 నుండి 30 శాతం నీటి వినియోగం తగ్గుతుందని తెలిపారు. వాతావరణ కాలుష్య కారకమైన కార్బన్ మీథేన్ వాయువు విడుదల ఈ పద్ధతిని అవలంబించడం వల్ల తగ్గుతుందన్నారు. ఈ విధానంలో వరి సాగు చేయడం ద్వారా వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెంది వరి చేను కింద పడకుండా బలంగా ఉంటుందని చీడపీడల బెడద తగ్గుతుందని తెలిపారు. రైతులు సరియైన యాజమాన్య పద్ధతులు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇరవేన రమ రాజయ్య, మండల కో-ఆర్డినేటర్ కనమల్ల రామకృష్ణ, రైతు సమన్వయ సమితి సభ్యులు పింగిలి శ్రీనివాస్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం

ఇల్లందకుంట, మార్చి 14 (మనం న్యూస్): మండలంలోని మల్యాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ గురికుంట్ల సాంబయ్య, ఎంపిటిసి సభ్యులు ఆరెల్లి జోస్నా శ్రీనివాస్‌లు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధత్వరహిత రాష్ట్రంగా తెలంగాణను రూపొందించేందుకు కెసిఆర్ అమలుపరుస్తోన్న కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 131 మందిని పరీక్షించగా, 22 మందికి కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, క్యాంప్ ఆఫీసర్ డాక్టర్ దివిజ, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, అసిస్టెంట్ దామోదర్, హెల్త్ సూపర్వైజర్ అనిత, ఆప్తమాలజిస్ట్ రశ్మిత, డీఈవో రామనాథం, పంచాయతీ సెక్రెటరీ రాజేష్, ఇతర వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అబుల్ కలాం విగ్రహ ఏర్పాటుపై నిర్లక్ష్యమెందుకు..?

కరీంనగర్, మార్చి 14 (మనం న్యూస్): బొమ్మకల్ ఫ్లై ఓవర్ బ్రిడ్జి మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల గత ఎనిమిది సంవత్సరాలుగా నిర్లక్ష్యమెందుకు చేస్తున్నారని నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. కొంతమంది స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విగ్రహం ఏర్పాటు చేయడానికి యత్నిస్తే, పోలీసుల ద్వారా అడ్డుకోవడం సరైంది కాదన్నారు. ఫ్లైఓవర్ బ్రిడ్జి క్రింద కూడలిలో ఏర్పాటు చేసిన దిమ్మను పరిశీలించారు. అనంతరం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పాలకులు జాతీయ నాయకుల విగ్రహాల ఏర్పాటు పై నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. సవరన్ స్ట్రీట్ కూడలి వద్ద నెహ్రూ విగ్రహం రోడ్డు మరమ్మతుల సందర్భంగా తొలగించి రెండు సంవత్సరాలుగా తిరిగి ఏర్పాటు చేయడం లేదని, గాంధీ చౌక్ వద్ద గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడానికి రెండు సంవత్సరాలు పట్టిందన్నారు. ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆవిష్కరించడానికి నాయకులకు సమయం దొరుకడం లేదని విమర్శించారు. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రధాన భూమిక పోషించిన నాయకుల విగ్రహాల విషయంలో నిర్లక్షం వీడి వెంటనే విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రహ్మత్ హుస్సేన్, లింగంపల్లి బాబు, ఖంరొద్దిన్, రాంరెడ్డి, షాయిద్, సర్వర్, ఎండి.చాంద్, షబానా మహమ్మద్, జీడీ రమేష్, సలిమొద్దిన్, షేహెన్ష, నదిమ్, ముల్కల కవిత, ఆమేర్, జాఫర్, అశ్రాఫ్, మహమ్మద్ భారీ, హనీఫ్, అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాలలో భారీగా పిడిఎస్ బియ్యం పట్టివేత

చిట్యాల, మార్చి 14 (మనం న్యూస్): చిట్యాల మండల పరిధిలో ని వనిపాకల గ్రామంలో భారీగా రేషన్ బియ్యంను సోమవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వనిపాకల గ్రామంలో బత్తాయి తోటలో లీజులు తీసుకొని అక్రమంగా రేషన్ బియ్యం డంప్ చేసి చుట్టుపక్కల ఫామ్ లకు అర్ధరాత్రులు సరాఫరా చేస్తున్నారు.సోమవారం రాత్రి బియ్యాన్ని సూర్యాపేట జిల్లాలోని రైస్ మిల్లులకు కోళ్ల ఫామ్ ఆంధ్ర కు తరలిస్తురనే పక్కా సమాచారం మేరకు సీ ఐ శివరాం రెడ్డి, ఎస్ ఐ ధర్మ లు పట్టుకున్నారు.

## దొంగల ముఠా ముగ్గురు అరెస్ట్

**- రిమాండ్‌కు తరలించిన మాడుగుల పల్లి ఎస్ఐ కైగూరు నరేష్**

మాడుగులపల్లి, మార్చి 14 (మనం న్యూస్): మాగులపల్లి మండల పరిధి పెద్దదేవలపల్లి గ్రామం లోని గల ఎన్ఎస్పి కెనాల్ కు ఉన్న మోటార్ కేబుల్ దొంగలించిన. మరియు పెద్ద దేవులపల్లి రెడ్డీస్ ల్యాబ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో దొంగతనానికి పాల్పడిన. దొంగల పేర్లు వివరాలు 1) సింగం రమేష్ సన్నాఫ్ కృష్ణయ్య వయసు ( 28 ) కులం బెస్త వృత్తి వ్యవసాయం,2) చందనబోయిన వెంకటేష్ సన్నాఫ్ రామచంద్ వయసు (28) కులం ముదిరాజ్, 3) మంత్రి నాగరాజ్ సన్నాఫ్ రామచంద్ర వయసు ( 28 ) కులం ముదిరాజు వృత్తి వ్యవసాయం, అందరూ పెద్దదేవులపల్లి గ్రామానికి చెందినవారు వారి నుండి 50 కేజీల కాపర్ వైర్ రికవరీ చేసి వాటి విలువ సుమారు 70 వేల రూపాయలు ఉంటుంది. వారిని మాడుగుల పల్లి ఎస్ఐ కైగూరి నరేష్ రిమాండ్ కు తరలించామని తెలిపారు.

## క్రీడాకారుల శక్తిని ప్రపంచానికి చాటి చెప్పేందుకే

# ఖేలో ఇండియా.. జీతో ఇండియా పోటీలు

**- బిజెపి నాయకులు వాసుదేవరెడ్డి, లోకేష్**




కరీంన గర్, మార్చి 14 (మనం న్యూస్): క్రీడా పోటీలు యువత ప్రతిభ , నైపుణ్యానికి మార్గంగా నిలిపి, క్రీడాకారుల శక్తిని ప్రపంచానికి చాటి చెప్పాలనే ఉద్దేశంతో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఖే లో ఇండియా జీతో ఇండియా పేరిట క్రీడలను ప్రోత్సహిస్తుందని, అందులో భాగంగా దేశవ్యాప్తంగా అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తోందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, క్రీడా పోటీల కన్వీనర్ కళ్లెం వాసుదేవ రెడ్డి, బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ కటకం లోకేష్ అన్నారు . బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఖేలోకరీంనగర్ జీతో కరీంనగర్ పార్లమెంట్ స్థాయి క్రీడోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు, శారీరక, మానసిక, సామాజిక శ్రేయస్సుకు ముఖ్యంగా యువతలో నైపుణ్యాలను, ప్రతిభను మెరుగుపరచడానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. అందులో భాగంగా క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో, క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు కల్పించాలనే లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోడీ ఖేలో ఇండియా జీతో ఇండియా పేరిట ప్రతి నగరం, పట్టణంలో క్రీడా ఉత్సవాలు నిర్వహించే కార్యక్రమాన్ని 2019లో ప్రారంభించారని తెలిపారు. యువతలో క్రీడా ప్రతిభను ఆవిష్కరించే గొప్ప కార్యక్రమానికి మోడీ ప్రభుత్వం ఈ విధంగా శ్రీకారం చుట్టిందన్నారు. దేశవ్యాప్తంగా నిర్వహి స్తున్న వివిధ క్రీడలు క్రీడాకారుల భవిష్యత్తుకు పునాదిలాంటిదన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల భవిష్యత్తును ప్రపంచానికి పరిచయం చేయాలనే సంకల్పంతో ప్రధాని సూచన మేరకు దేశవ్యాప్తంగా అన్ని పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఇట్టి క్రీడా మహోత్సవాలు అద్భుతంగా కొనసాగుతున్నాయన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో పార్లమెంట్ స్థాయి నియోజకవర్గ క్రీడా పోటీలను కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుందని, దీంతో ఆయా అసెంబ్లీ పరిధిలోని క్రీడాకారుల ప్రతిభ నైపుణ్యాన్నిగుర్తించడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడా ఉత్సవాల్లో క్రీడల్లో పాల్గొనడానికి యువత ఉత్సాహంగా ముందుకు రావడంశుభపరిణామన్నారు . పార్లమెంటు క్రీడోత్సవాలు ఈనెల 20 వరకు కొనసాగుతాయని, ఇందులో క్రికెట్, కబడ్డీ, కోకో, వాలీబాల్, అట్లాంటిక్ ఈవెంట్లతో కూడిన క్రీడా కార్యక్రమాలు ఉంటాయని వారుఈ సందర్భంగా చెప్పారు. కరీంనగర్ క్రీడ పోటీల కన్వీనర్ కార్పొరేట్ బండ సుమారమణ రెడ్డి, చొప్పదండి అసెంబ్లీ క్రీడ పోటీల నిర్వహణ కన్వీనర్ రేకులపల్లి రవీందర్ రెడ్డి, కో-కన్వీనర్, ఉప్పు రామకృష్ణ, వైద రామానుజం, మల్యాల మండల అధ్యక్షుడు శ్రావణ్ రెడ్డి,

గంగాధర మండల అధ్యక్షుడు కోల అశోక్, చొప్పదండి మండల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, మండల ప్రధాకార్యదర్శి శ్రీనివాస్, ఆఘ్రs నాయకులు ఆకుల మనోహర్ తదితరులు పాల్గొన్నా రు.నేడు ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో చొప్పదండి అసెంబ్లీకి సంబంధించి క్రికెట్ టోర్నమెంట్ కి పది టీములు పాల్గొనగా ఫైనల్లో కొడిమ్యాల్, చొప్పదండి మండల టీములో ఆడగా ఫైనల్లో చొప్పదండి (రేవెల్లి)టీం విజయం సాధించింది. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ విజేతలను అభినందించారు.

## ఫోటోలు దిగి ఫోజులు ఇవ్వడం కాదు నీళ్లు రాని సమయంలో రైతులకు అండగా నీళ్లు ఇవ్వాలి

**- అధికారుల నిర్లక్ష్యంతో సాగర్ నీటి పంపిణీ సమస్య తలెత్తుంది**
**- ప్రభుత్వ యొక్క పని తీరిపోయింది గాటుగా విమర్శించారు**
**- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



బోనకల్, మార్చి 14 (మనం న్యూస్): బోనకల్ మండల కేంద్రంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సుడిగాలి పర్యటన చేశారు.ఆళ్ళపాడు గ్రామంలో పర్యటించిన పొంగులేటి బోనకల్ బ్రాంచ్ కెనాల్ పరిధిలోని ఆళ్లపాడులోని సాగర్ ఆయకట్టు కింద ఉన్న చివరి భూములకు సాగర్ నీరందక ఎండిపోయిన 30ఎకరాల మొక్కజొన్న పంటలను స్వయంగా వెళ్లి పరిశీలించారు.ఎండిపోయిన మొక్కజొన్న పంటకు ఎకరాకు 75 ఐదువేలు రూపాయలు,వరి కి 75 ఐదువేలు రూపాయలు, మిర్చి పంటలకు లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వానదేవుడు కరుణించడంతో రైతులు ఈ సంవత్సరం అత్యధికంగా మొక్కజొన్న సాగు చేశారని అన్నారు.నాగార్జునసాగర్ ఆయకట్టులో రైతులు చివరి భూములకు నీళ్లు ఇవ్వక అనేక మంది రైతులు ఇబ్బంది పడుతున్న పరిస్థితిని ప్రత్యక్షంగా చూస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన పొంగులేటి ప్రభుత్వం యొక్క పనితీరుపై ఘాటుగా విమర్శించారు.డిసెంబర్ చివరి వరకు నాగార్జునసాగర్ సర్ ప్లస్ పొజిషన్లో ఉన్నదని, భగవంతుడి దయతో వానదేవుడు కరుణించి ఈ సంవత్సరం పుష్కలంగా వర్షాలు కురిసిన అధికారుల నిర్లక్ష్యంతో సాగర్ నీటి పంపిణీ సమస్య తలెత్తుందని అన్నారు.ప్రభుత్వంలోని ఏ ఒక్క ప్రజా ప్రతినిధి రైతుల కష్టాలను పట్టించుకోకుండా ఉండడమే ఎండిపోతున్న మొక్కజొన్నలు పంటలకు నిదర్శనం అని అన్నారు. బోనకల్ మైనర్ కింద అనేక మైనర్లలో సుమారు వందల ఎకరాల్లో మొక్కజొన్న ఎండిపోతున్న పరిస్థితిని నేనే ప్రత్యక్షంగా చూశానని అన్నారు. సర్పంచ్ తిరుపతిరావు లాంటివారు నిరాహారదీక్షకు కూర్చున్నా కూడా ఎదో మొక్కుబడి కోసం ఒకటి రెండు రోజులు నీటిని ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. నీళ్ల లేక పంటలు ఎండిపోతున్న దౌర్భాగ్యం బాధాకరమని ఈనాడు మండలంలో దాపరించిందని అన్నారు. మొక్కజొన్న సాగు చేయడానికి రైతులు తమ భార్యల మెడలో పుస్తెలు తాకట్టుపెట్టి వడ్డీలకు అప్పులు తెచ్చిపెట్టి సాగు చేసిన పరిస్థితి నెలకొందని ప్రభుత్వం ఒక్క సెంటు భూమి కూడా ఎండిపోకుండా నీరు అందిస్తామని గొప్పలు చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ఆ విధంగా నీరందించిన దాఖలాలు ఎక్కడా కూడా కనపడడం లేదని ఆయన ఎద్దేవా చేశారు.నాగార్జునసాగర్ లో నీళ్లు ఉంటాయి కానీ రైతు పొలంలోకి మాత్రం నీళ్లు రావని అన్నారు. నీళ్లు వచ్చేటప్పుడు కాలువల వద్దకు వచ్చి ఫోటోలు దిగి ఫోజులు ఇవ్వడం కాదు నీళ్లు రాని సమయంలో రైతులకు అండగా నిలవాలని స్థానిక ప్రజాప్రతినిధులకు చురకలంటించారు.వ్యవసాయ శాఖ నీటిపారుదల శాఖలు రెండు శాఖలు రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల్లో ఉన్నాయని కనీసం నీళ్లు మాకు రావడం లేదని ఆ రైతులు మంత్రిగాని అధికారులు గాని చెప్పే పరిస్థితి లేదని అది కేవలం ప్రగతిభవన్లోనే బందీ అయి ఉందని ఆయన ఎద్దేవా చేశారు. మర్డర్ చేస్తేనే అది మర్డర్ కాదు మీరు నీళ్లు ఇవ్వని కారణంగా ఆ పంటలు ఎండిపోవడం కూడా మీరు మర్డర్ చేసినట్టేనని ఆయన దుయ్యబట్టారు.రాష్ట్ర ప్రభుత్వం చివరి భూముల వరకు నీరందిస్తుందనే నమ్మకంతో రైతులు అపోసప్పుచేసి తమ పంటలను సాగు చేసి ఉన్నారని ఇప్పుడు సరిపడ నీటి పంపిణీ చేయలేక చేతులెత్తేసి రైతాంగాన్ని నిండా ముంచేసిన ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మొక్కజొన్న పంటకు ఎకరాకు డెబ్బై ఐదువేలు రూపాయలు, వరి కి డెబ్బై ఐదువేలు రూపాయలు, మిర్చి పంటలకు లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కోటా రాంబాబు,రాపల్లి సర్పంచ్ మందారపు తిరుమలరావు, బోనకల్ సర్పంచ్ భూక్య సైదా నాయక్,జానకిపురం సర్పంచ్ చిలుక వెంకటేశ్వర్లు, ఆల్లపాడు సర్పంచ్ మర్రి తిరుపతిరావు,సీనియర్ నాయకులు ఉమ్మినేని కృష్ణ,కోయినేని ప్రదీప్,భాగం నాగేశ్వరావు,తోటకూర వెంకటేశ్వర్లు,బంధం తిరుపతిరావు,బండి వెంకటేశ్వర్లు ఇతర ముఖ్య నాయకులు రైతులు పాల్గొన్నారు.

# వైరాలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

వైరా, మార్చి 14 (మనం న్యూస్): ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి వైరా మండలంలో మంగళవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా వైరా పట్టణంలోని బాలికల రెసిడెన్షియల్ కళాశాల లో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు పట్టణ కేంద్రంలో శ్రీరాములు కోటయ్య, మేకల వీరభద్రం కుటుంబాలను పరామర్శించారు. ముసలిమడుగు గ్రామంలో ఇటీవల చనిపోయిన వేల్పుల వెంకటమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. కేజీ సిరిపురం గ్రామంలో వైరా మాజీ జెడ్పిటిసి సభ్యులు తూము వెంకటేశ్వరరావు ఇంటి వద్ద ఏర్పాటుచేసిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా గంధం కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించారు. పుణ్యపురం గ్రామంలో వాకదాని కృష్ణయ్య కుమారుడు చనిపోయినందున వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదే గ్రామంలో కంభంపాటి సురేష్, వాకదాని చిన్న వెంకయ్య కుటుంబాలను పరామర్శించి భవిష్యత్తులో వారి కుటుంబాలకు అండదండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట బొర్రా రాజశేఖర్, బానోత్ విజయబాయి, వైరా మున్సిపల్ చైర్మన్ సూతగాని జైపాల్, వైరా మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గుమ్మా రోశయ్య, వైరా మాజీ జెడ్పిటిసి తూము వెంకటేశ్వరావు, నాయకులు మిట్టపల్లి నాగి, ధర్నా రాజశేఖర్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, ఇటుకల మురళి, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు షేక్ రహీం, కన్నెగంటి హుస్సేన్,

పోటు మధు, సామినేని నాగు, కొరివి నరసింహారావు, రాచర్ల శీను, శీలం సురేందర్ రెడ్డి, మచ్చ రామారావు, రేచర్ల సత్యం, జాలాది రామకృష్ణ, ఐలూరి మోహన్ రెడ్డి, పంది సైదులు, కన్నెగంటి వెంకటేశ్వర్లు, తిరుపతి శ్రీను, బండారి తిరుపతిరావు, మోదుగు లక్ష్మయ్య, సంగేపు వెంకన్న, ఏదునూరి వెంకన్న, గుడిపూడి రామకృష్ణ, రేమళ్ళ గాంధీ, పర్సావెంకట్, శ్రీరాములు, బొగ్గుల వాసిరెడ్డి తదితరులు ఉన్నారు.



## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నల్లగొండ, మార్చి 14 (మనం న్యూస్): అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థుల సమ్మెల్ నిర్వహించినట్లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిప్యూటీ డైరెక్టర్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ ధర్మానాయక్ తెలిపారు. మంగళవారం పట్టడంలోని ఆ యూనివర్సిటీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చదివిన అనేకమంది ప్రభుత్వ ఉద్యోగాలు పొందారని అన్నారు. మాక్ వారు త్వరలో ఏ గ్రేడ్ ఇచ్చే అవకాశం ఉందన్నారు. డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ త్వరలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించే తేదీని ప్రకటిస్తామన్నారు. పూర్వ విద్యార్థులు అందరు హాజరు కావాలని కోరారు.

## ఘనంగా ఐన్‌స్టీన్ జయంతి వేడుకలు

లక్ష్మీదేవిపల్లి, మార్చి 14 (మనం న్యూస్): ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రం లక్ష్మీదేవిపల్లి లోని శ్రీ వివేకవర్ధిని పాఠశాల యందు యాజమాన్యం విద్యార్థులకు ఐన్ స్టీన్ భౌతిక శాస్త్రం పై ఆయన కృషి అనే అంశంపై ఉపన్యాస పోటీ నిర్వహించగా పదవ తరగతికి చెందిన విద్యార్థి సత్య తేజ రెడ్డి, నితీష్, 9వ తరగతి యండి ఇర్ఫాన్, భైరవ్, 8వ తరగతి విద్యార్థి కిషన్ లు అద్భుత ప్రదర్శన కనబరిచారు. తదనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ అమ్మ మహేష్ విధ్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఐన్ స్టీన్ ను ఆధర్శంగా తీసుకొని విద్యార్థులు చదువుతో పాటు విజ్ఞాన దృష్టిని కూడా పెంచుకోవాలని ఆయనలాగే గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి, మాతృదేశానికి ఉన్నతమైన సేవలు అందించాలని తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్మికుడు కొంగర బాబు ఆత్మహత్యకు ప్రభుత్వం బాధ్యత వహించాలి

ఇల్లందు, మార్చి 14 (మనం న్యూస్): ఇల్లందు ఐఎఫ్టియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల కార్యదర్శి తొగర సామిల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమం. జిపి కార్మికుడు కొంగర బాబు ఆత్మహత్యకు నిరసన కార్యక్రమం కార్యక్రమం చేపట్టామని అందులో భాగంగా ఇల్లందు కొత్త బస్టాండ్ సెంటర్లో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జట్టంగి వెంకన్న. ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తోడేటి నాగేశ్వరరావు. కొక్కు సారంగపాణి.లు పాల్గొని మాట్లాడుతూ, కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రానికి చెందిన జిపి కార్మికుడు కొంగర బాబు ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్టియు) డిమాండ్ చేసింది.గ్రామపంచాయతీలో వాటర్ సప్లై కార్మికుడిగా పనిచేస్తున్న కొంగర బాబు కు గత నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబం గడవక ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కొంగర బాబు కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షలు చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలను తక్షణమే చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని,30% పిఆర్సిని వర్తింపజేయాలని, చట్టబద్ధమైన హక్కులు,సౌకర్యాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్,చేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల గౌరవాధ్యక్షులు ఆర్.మోహన్రావు, అధ్యక్షులు రామిశెట్టి నరసింహారావు, నాయకులు తాంద్ర కిరణ్, సుమలత, రాము, మల్లయ్య, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామాగా అశ్వారావుపేట నియోజకవర్గం

అశ్వారావుపేట రూరల్, మార్చి 14 (మనం న్యూస్): అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని జమ్మిగూడెం ప్రభుత్వ పాఠశాలలో కంటివెలుగు శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం అశ్వారావుపేట మండల కేంద్రంలో రవాణాశాఖ ఉప కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు వాహనాలు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్న, డ్రైవింగ్ లైసెన్సు పొందాలన్న దాదాపు 100 కిమీ దూరంలో ఉన్న కొత్తగూడెం కార్యాలయానికి వెళ్లాల్సి వస్తున్నదని, ప్రజల సౌకర్యార్థం మండల కేంద్రంలో రవాణా కార్యాలయం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మంగళ, శుక్రవారం రెండు రోజులు ఈ కార్యాలయంలో సేవలు అందుబాటులో ఉంటాయని విడతలు వారిగా పూర్తిస్థాయిలో కార్యాలయం ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యాలయం ఏర్పాటు వల్ల ప్రజలు సుదూర ప్రాంతం వెళ్లాల్సిన అవసరం లేకుండా పోయిందని చెప్పారు. అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అభి వృద్ధిలో ఆదర్శవంతంగా తయారు చేస్తామని చెప్పారు. అశ్వారావుపేటను మున్సిపాల్టీగా ప్రకటించేందుకు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకెళ్లామని త్వరలో మున్సిపాల్టీగా రూపాంతరం చెందనున్నట్లు చెప్పారు. అశ్వారావుపేట మున్సిపాల్టీగా ప్రకటించిన తదుపరి అన్ని సొగబులు అద్ది అందమైన నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఇప్పటికే సెంట్రల్ లైటింగ్, డివైడర్లు ఏర్పాటుకు ప్రభుత్వం 23 కోట్ల 50 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. ఇటీవల మంత్రివర్గ సమావేశంలో శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వ రావు సెంట్రల్ లైటింగ్, డివైడర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారి దృష్టికి తేగానే గంటలో జిఓ విడుదల చేయడంతో పాటు నిధులను సైతం మంజూరు చేశారని చెప్పారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గిరిజన ప్రాంత విద్యార్థులు డిగ్రీ విద్యను అభ్యసించేందుకు సుదూర ప్రాంతం వెళ్లాల్సి వస్తున్నదని, అశ్వా రావుపేటలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని సియం దృష్టికి తీసుకెళ్లారని, విచారణ ప్రక్రియ జరుగుతున్నదని త్వరలోనే డిగ్రీ కళాశాల మంజూరు చేస్తామని ఆయన చెప్పారు. అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని మండలాలను అభివృద్ధిలో అద్భుతంగా తయారు చేస్తామని చెప్పారు. త్రాగునీటి సమస్య ను తీర్చేందుకు మిషన్ బగీరథ చేపట్టామని చెప్పారు. విద్యుత్ కొరతను సైతం అధిగమించామని చెప్పారు. రైతుబంధు ద్వారా రైతులకు సేద్యానికి నిధులు మంజూరు చేస్తున్నామని చెప్పారు. వృధాగా పోతున్న గోదావరి నీటిని సద్వినియోగం చేసుకుని మన జిల్లాతో పాటు ఖమ్మం, మహబూబా బాద్‌కు సమృద్ధిగా సాగునీరందించేందుకు చేపట్టిన సీతారామ ఎత్తిపోతల పథకం పనులు దాదాపు పూర్తయ్యాయని, త్వరలో ప్రారంభోత్సవం నిర్వహి స్తామని చెప్పారు. సీతమ్మ సాగర్ బహుళార్ధ సాధక ప్రాజెక్టు పనులు కూడా ముమ్మరంగా జరుగుతున్నాయని చెప్పారు. పామా యిల్ దిగుమతి చేసుకునే స్థాయి నుండి ఎగుమతి చేసే స్థాయికి చేరాలనే లక్ష్యంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున ఆయిల్పామ్ సాగును ప్రోత్సహిస్తున్నదని చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 10 లక్షల ఎకరాల్లో ఆయిల్పామ్ చేయాలని లక్ష్యంగా కాగా అశ్వా రావుపేట నియోజకవర్గం ఉద్యాన పంటలకు హబ్ గా మారినట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో జీడిమామిడి, కొబ్బరితో పాటు పెద్ద ఎత్తున ఆయిల్పామ్ పంటలను సాగు చేస్తూ వ్యవసాయానికి చిరునామాగా మారినట్లు చెప్పారు. గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రతి పంచాయతీకి 10 లక్షలు ఎస్ ఎఫ్ నిధులను మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ ప్రాంతంతో తన కుటుంబానికి ఎంతో సన్నిహిత సంబంధాలున్నాయని చెప్పారు. తన తండ్రి పువ్వాడ నాగేశ్వరావు ఈ ప్రాంత ప్రజలకు సుపరి చితులని చెప్పారు. అశ్వా రావుపేట ప్రజలు ఎంతో ఆత్మీయులని, తన కుటుంబానికి అనుబంధం ఉందని చెప్పారు. అంతకు ముందు ముష్టిబండ పెద్దచెరువు కట్టపై ఉన్న అభయాంజనేయస్వామిని మంత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అశ్వారావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరావు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాగా ఉన్నపుడు ఆర్టీఓ కార్యాలయం సత్తుపల్లిలో ఉండేదని, నూతన జిల్లాలు ఏర్పాటుతో అశ్వారావుపేట నియోజకవర్గం భద్రాద్రి కొత్త గూడెం జిల్లాకు కేటాయించడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు రవాణా కార్యాల యం దూరమైనట్లు చెప్పారు. అశ్వారావు పేట నుండి కొత్తగూడెం వెళ్లడానికి ప్రజలు ఎంతో వ్యయ ప్రయాసలకు గురవుతున్నారని, దూరం కావడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దృష్టికి తేగానే వెంటనే అశ్వారావుపేట మండల కేంద్రంలో కార్యాలయం ఏర్పాటు చేయ డం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అశ్వారావుపేటలో సెంట్రల్ లైటింగ్, డివైడర్లు ఏర్పాటు చేయాలని సియంను కోరగానే 23.30 కోట్లు నిధులు మంజూరు చేస్తూ తక్షణమే ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. ఈ ప్రాంత విద్యార్థులు డిగ్రీ విద్యను అభ్యసించేందుకు దూరం వెళ్లాల్సి వస్తున్నదని, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరామని, అందుకు ముఖ్యమంత్రి సమ్మతి తెలిపారని చెప్పారు. కళాశాల ఏర్పాటుపై నిపుణుల కమిటి విచారణ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే ఈ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించుటకు డిగ్రీ కళాశాల ఏర్పాటు కానున్నదని చెప్పారు. నియో జకవర్గంలో 30 కోట్లతో సిసి రోడ్లు నిర్మాణాలు చేపట్టినట్లు చెప్పారు. కేవలం ఈ నియోజకవర్గంలోనే కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాల క్రింద దాదా పు 100 కోట్లు రూపాయలు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం



అందించినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు నేటి నుండి రవాణా సేవలు అందుబాటులోకి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. 100 కిమీ దూరంలో ఉన్న కొత్తగూడెంనకు రావడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురయ్యేవారని నేటితో ఆ సమస్య పరిష్కారమయినట్లు చెప్పారు. కంటివెలుగు కార్యక్రమాన్ని గురించి మాట్లా డుతూ అందత్వ రహిత తెలంగాణ లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాలు దిగ్విజయంగా జరుగుతున్నాయని చెప్పారు. జిల్లాలో ఇప్పటి 2.15 లక్షల మందికి కంటి పరీక్షలు నిర్వహించామని, వారిలో రీడింగ్ కంటి అద్దాలు అవరమైన వారికి 59 వేలు పంపిణీ చేశామని చెప్పా రు. అలాగే ప్రిస్కిప్షన్ కంటి అద్దాలు అసరమైన 25 వేల మందిని గుర్తించా మని వారిలో ఇప్పటి వరకు 9 వేల మందికి కంటి అద్దాలు పంపిణీ చేసిన ట్లు చెప్పారు. వేయి అద్దాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, మిగిలిన 15 వేలు రానున్న కొద్ది రోజుల్లో పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. కంటివెలుగు కార్యక్రమంలో ప్రజలు కంటి పరీక్షలు నిర్వహించుకుని, కంటి సమస్యలను పరిష్కరించు కోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాల్లో డిసియంఎస్ ఛైర్మన్ రాయల శేషగిరిరావు, రైతుబంధు జిల్లా కో ఆర్డినేటర్ జోగేశ్వరావు, జిల్లా రవాణా అధికారి వేణు, యంపిపి, తదితరులున్నారు.

## ఆర్ ఆర్ ఆర్ సినిమాలోని 'నాటు నాటు' పాటకు

- ఆస్కార్ అవార్డు లభించడం పట్ల హర్షంతో
- అభ్యుదయ కళా సేవా సమితి ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్



భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 14 (మనం ప్రతినిధి): నాటు నాటు పాటకు ఆస్కార్ అవార్డు రావడం భారతజాతి తెలుగుజాతి మీసం మెలేసి సగర్వంగా తల ఎత్తుకునేలా చేసిందని, అభ్యుదయ కళాసేవ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం బస్టాండ్ వద్ద గల సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మద్దెల శివకుమార్ మాట్లాడుతూ తెలుగు సినిమాలు పాన్ ఇండియా స్థాయికి ఎదిగి ప్రపంచమంతా తలెత్తుకునేలా చేసిన క్రియాశీలక సృజనాత్మక డైనమిక్ డైరెక్టర్ బాహుబలి రాజమౌళి నిర్దేశకత్వంలో అత్యంత వ్యయ ప్రయాసల కోర్చి భారీ నటవర్గంతో భారీ బడ్జెట్ తో చక్కని సబ్జెక్టుతో నిర్మితమై అందరినీ అలరించిన ఆర్ ఆర్ ఆర్ చిత్రంలోని ప్రఖ్యాత మెలోడీ సినీ సంగీత దర్శకులు ఎంఎం కీరవాణి స్వరపరిచిన నాటు నాటు పాటకు రామ్ చరణ్, ఎన్టీఆర్ లు సంయుక్తంగా అదరగొట్టిన అద్భుతమైన డాన్స్ పెర్ఫార్మెన్స్ కు యావత్ ప్రపంచం ఉర్రూతలూగి ప్రపంచంలోనే అత్యున్నత సినీ పురస్కారమైన ఆస్కార్ అవార్డును వరించడం యావత్ భారత జాతి యావత్ తెలుగు జాతి సగర్వంగా తలెత్తుకునేలా చేసిందని అభ్యుదయ కళా సేవా సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు సినీ గీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఉద్ఘాటించారు. సంఘ సభ్యులు అందరూ హర్షాతిరేకాలతో ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సినీ నటులు చిత్రపురి కాలనీ సభ్యులు 24 క్రాఫట్స్ సభ్యులు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాండూర్ ధనరాజ్, సింగరేణి లైసన్ ఆఫీసర్ మరియు సంఘ గౌరవ సలహాదారులు కలవల చంద్రశేఖర్, సంఘ అసోసియేట్ అధ్యక్షులు మరియు నిరంతర సేవ తత్పరులు మంద హనుమంతు, చిరంజీవి సేవా సమితి రాష్ట్ర కార్యదర్శి బి విల్సన్ బాబు, సంఘ సభ్యులు గురువయ్య, నరసింహారావు వంశీ లతోపాటు ప్రత్యేకంగా హైదరాబాద్ నుండి ప్రముఖ సినీ సంగీత దర్శకులు మల్లాడి మాస్టర్ ఘంటాడి కృష్ణ ప్రఖ్యాత కళాకారులు స్వరధుని ప్రభాకర్ వేణు విద్వాంసుడు సురేందర్ ఆల్ రౌండర్ బిక్షపతి శృతిలయ ఆరట్స్ అకాడమీ అధినేత గానకోగల ఆమని ఆదర్శ ఫౌండేషన్ అధ్యక్షులు సమాజ సేవకులు కుసుమ భోగరాజ్ నివేదిత ఆరట్స్ అధినేత మధుర గాయకులు సుభాష్ పల్లవి చరణ్ మ్యూజిక్ అకాడమీ అధినేత మధుర గాయకులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

భద్రాచలం, మార్చి 14 (మనం న్యూస్): పర్యావరణ పరిరక్షణలో ప్లాస్టిక్ రీసైక్లింగ్అనే అంశంపై ఎస్ ఎఫ్ డి భద్రాద్రి కొత్తగూడెం శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ భద్రయ్య , స్థానిక ఎస్ఐ మధు ప్రసాద్ పాల్గొన్నారు.ప్రస్తుత సమాజంలో మన అవసరాలకు ప్లాస్టిక్ వాడకాలు అనివార్యమయ్యాయి కావున వాటిని మళ్లీ మళ్లీ పునరుత్పత్తి చేసి మనం ఉపయోగించుకున్నట్లయితే పర్యావరణాన్ని పరోక్షంగా పరిరక్షించినట్లే అవుతుందని ఈ సందర్భంగా వారు విద్యార్థులకు గుర్తు చేయడం జరిగింది. ప్లాస్టిక్ వాడకాలను సాధ్యమైనంతవరకు తగ్గించే ప్రయ త్నంలో విద్యార్థులంతా సహకరిస్తూ, సమాజానికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత విద్యార్థుల పైన ఉందని తెలియజేయడం జరిగింది. ప్లాస్టిక్ రైతు సమాజం కోసం విద్యార్థులు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాల్లో భాగ స్వాములై భవిష్యత్ తరాలకు అవసరాలను ఎలా మలుచుకోవాలి మార్గ నిర్దేశకులుగా ఉండాలని ఈ సందర్భంగా తెలియడం జరిగింది.ఈ కార్యక్ర మంలో నగర కార్యదర్శి అన్నం సాయి లక్ష్మణ్ ,ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ బానోత్ శ్రీకాంత్ ,ఎస్ ఎఫ్ డి కన్వీనర్ లోకేష్, కళాశాల ప్రెసిడెంట్ బాలాజీ ,వాసవి ఉషా, ఏబీవీపీ పూర్వ కార్యకర్తలు ములిశెట్టి నిఖిల్ , సాయి కిషోర్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ పథకాలు కంటికి కనబడటం లేదా

- ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి, మార్చి 14 (మనం న్యూస్): పేదరికమే గేటు రాయిగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే ప్రభుత్వ పై విమర్శలు చేస్తూ ఉన్నారా, ప్రభుత్వ పథకాలు కంటికి కనిపించడం లేదా అని ఘాటుగా విమర్శిం చారు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, మండల పరిధిలోని రామానగరం గ్రామానికి చెందిన ఒంటెద్దు వెంకటేశ్వర్లు ప్రమాదం చేస్తూ మరణించగా వారికి బీఆర్ఎస్ సభ్యత్వం ఉండటంతో ఇటీవల విడుదలైన రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కులు ఆయన సతీమణి సరోజినీ కుటుంబ సభ్యులకు అందజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో 14 రకాల పింఛన్లతోపాటుగా రైతులకు రైతు బీమా, రైతుబంధు, కెసిఆర్ కిట్టు,తో పాటు ఈ నేల చివరి లోసొంత స్థలంలో ఇల్లు నిర్మించు కోవడానికి మూడు లక్షల రూపాయలు అందజేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు, పథకం అమలు సత్తుపల్లి మండలం రామానగర్ నుంచి ప్రారంభం అవుతుందని, దీనితోపాటుగా సత్తుపల్లి నియోజకవర్గంలో ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, రామానగరం గ్రామానికి 2.50. రెండున్నర కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు మంజూరు చేసిందన్నారు, ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుంటే రాజకీయ పార్టీలకు అభివృద్ధి కంటికి కనపడటం లేదా కావాలని నటిస్తున్నారా, అని విమర్శించారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, మున్సిపల్ ఛైర్మన్ కూసం పూడి మహేష్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ ఛైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు వనమా వాసు, కలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



మణుగూరు, మార్చి 14 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని సింగరేణి అతిధి గృహంలోని ఇల్లందు క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పలు శాఖల అధికారులతో పినపాక నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు, నియోజవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధించిన వివరాలను వారికి సంబంధిత అధికారులు వారికి అందజేశారు, అదేవిధంగా పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగితిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పిటిసి పోశం నరసింహారావు, బూర్గంపాడు జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, అశ్వాపురం జడ్పిటిసి సూది రెడ్డి సులక్షణ, పినపాక మండలం ఎంపీపీ గుమ్మడి గాంధీ, మణుగూరు ఎంపీపీ కారం విజయ కుమారి, ఆళ్లపల్లి ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పక్క రాష్ట్రాలకు ఆదర్శంగా బీఆర్ఎస్ పథకాలు, బీఆర్ఎస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి టౌన్, మార్చి 14 (మనం న్యూస్): సత్తుపల్లి మండలంలోని రామానగరం, తాళ్లమడలో బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కుల పంపిణీతో పలువురికి పరామర్శలు తాళ్లమడ గ్రామానికి చెందిన ఉండవల్లి వెంకటేశ్వరరావు కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాన్ని పరామర్శించి రూ. 2 లక్షల బీమా చెక్కును ఎమ్మెల్యే సండ్ర అందజేశారు. రామానగరంలో ఒరిస్సాలోని కారు ప్రమాదంలో మృతిచెందిన ఒంటెద్దు వెంకటేశ్వర్లు మృతిచెందిన ఆయన భార్య సరోజినికి రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు. సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదానికి గురైన కుటుంబాలు రోడ్డున పడకుండా బీఆర్ఎస్. పార్టీ సభ్యత్వం కలిగిన కుటుంబాలకు రూ. 2లక్షల బీమాను ముం దుచూపుతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందు చూపుతో అందజేస్తున్నట్లు చెప్పారు. కేటీఆర్ విజన్ తో ఈ చెక్కులను ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలను ఆదుకునేందుకు దివ్యదృష్టితో ఈ ఆర్థిక సహాయం అందిసున్నట్లు చెప్పారు. పేదరికమే గీటురాయిగా పార్టీలకు అతీతంగా, అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వం పథకాలను అందిస్తున్నట్లు చెప్పారు. కొన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలు వచ్చినప్పుడు కార్యకర్తలను వాడుకుని వదిలేసే సంస్కృతి ఉంటుంది. కొందరు రాజకీయ నాయకులు పెద్ద పెద్ద మాటలు చెబుతారు కానీ ఆచరణకు వచ్చేసరికి ఉపయోగపడరు. వందశాతం అన్నివిధాల రాజకీయంగా మనకు కలిసొచ్చే గ్రామం రామానగరం. గతంలో ముఖ్యమంత్రి కిరణకుమార్ రెడ్డి వచ్చినప్పటికీ రూపాయి కూడా ఇవ్వలేదు. కానీ ఇప్పుడు సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తనవంతు పాత్రగా గ్రామంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామప్రజలకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలు దగ్గరకు వచ్చాయి కాబట్టి చాలామంది ముఖ్యమంత్రిని, పార్టీని వ్యక్తిగతంగా విమర్శిస్తున్నారు. సిద్ధాంత పరంగా విమర్శించాలని, వ్యక్తిగతంగా విమర్శిస్తే ఏ నాయకుడు కూడా రోడ్లపై తిరగలేడని, వారి చరిత్ర ఏమిటో మాకు తెలుసునన్నారు. వారి నాయకుడి ఆర్థిక వనరుల గురించి చెప్పితో ఎక్కడికో పోతుందన్నారు. మాది సిద్ధాంతపరంగా పనిచేస్తున్న పార్టీ, బీఆర్ఎస్ అన్నారు. ముసుగు వీరులు వచ్చి నేడు ప్రభుత్వాన్ని బదనాం చెయ్యాలని, పార్టీని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. మీకోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతున్న ప్రజలుగా మీరు ఆలోచించాలని కోరారు. సొంత స్థలాల్లో రూ.3లక్షల ఇళ్ల పథకాన్ని రామానగరం గ్రామం నుంచే మొదలు పెడతామన్నారు. ఏ ప్రభుత్వాలు అన్నీ కార్యక్రమాలు చేస్తే మనం చెయ్యడానికి ఏమీ ఉండేవి కావన్నారు. గత సమస్యలను ఎవరూ లేదు. ఈరోజు సామాజిక అవసరాలను తీరుస్తున్న ఏకైక ప్రభుత్వం కేసీఆర్ సర్కారేనన్నారు. కులం మతం లేకుండా ఆర్థిక అసమానతలను దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్ పార్టీ పనిచేస్తుందన్నారు. రాజకీయ స్వార్ధపరులు, అవకాశవాదులు, అవగాహన లేనివారు, ఏదో అవసరం కోసం వచ్చిన వారు, అన్నిరకాలుగా లబ్ధిపొందిన వారంతా ఇప్పుడు విమర్శిస్తున్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ప్రజలకు అందుతున్న ఈ పథకాలు దేశంలో ఎక్కడైనా ఉన్నాయా అని ఆలోచించాలని ప్రశ్నించారు. ఇప్పుడు ప్రజలందరికీ కంటివెలుగు పథకం యొక్క స్ఫూర్తితో ఇతర దేశాలు కాపీ కొట్టి పలుచోట్లా అమలు చేస్తున్నా అందరికీ అందడం లేదన్నారు. రైతుబంధును కాపీ కొట్టిన బీజేపీ ప్రభుత్వం కిసాన్ సమ్మాన్ యోజన అందరికీ ఇవ్వడం లేదు. రూపాయి లంచం లేకుండా రైతుబంధు, కల్యాణలక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ కింద లబ్ది అందుతున్నట్లు చెప్పారు. షుగర్, బీపీ ఉన్నవారికి రెండు రకాల కిట్స్ అందిస్తున్నట్లు చెప్పారు. గతంలో కేసీఆర్ రాకముందు అనారోగ్యంతో ఉన్నవారిని ఎవరైనా ఆదుకున్నారా.. మీ కళ్ల ముందు అభివృద్ధి ఉందని స్మార్థ పరుల విమర్శలను పట్టించుకోవద్దున్నారు. నిరుపేదల ఇళ్లకే వచ్చి కల్యాణలక్ష్మి, రైతుబంధు, రైతుబీమా, బీఆర్ఎస్ పార్టీ ప్రమాద బీమా చెక్కులను నేరుగా ఇస్తున్నామన్నారు. మనందరి ఆలోచన మేరకు మహిళల పేరుమీదనే ఇంటి పట్టాలను సొంత స్థలాల్లో రూ.3లక్షల సాయం మూడు విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుంది అన్నారు. ఇది కేవలం చేయూతే అని ఆలోచించాలన్నారు. యావత్ సమాజంలో స్ఫూర్తినింపేలా దళితుల కోసం 125 అడుగులు ఎత్తున అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని వచ్చే నెలలో ఆవిష్కరించబోతుండగా మీరంతా రావాలని పిలుపునిచ్చారు. 18వ తేదీ తర్వాత ఆత్మీయ సమ్మేళనాలు ఉన్నాయన్నారు. కుట్ర రాజకీయాలను మీరంతా ఆలోచించాలని, మనకోసం ఆలోచిస్తున్న ప్రభుత్వాలను, రాజకీయ నాయకులను గమనంలో ఉంచుకోవాలన్నారు. ఇది తీర్పు ఇచ్చే సమయమని, ప్రజాతీర్పు ఇచ్చే అవకాశం మీపై ఉందన్నారు. ఇక్కడ అమలవుతున్న లెక్కలేనన్ని పథకాలను ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు చేయాలని ప్రజలు ఒత్తిడి తెస్తుంటే ముఖ్యమంత్రి గొప్పతనం మనకుమనం అర్థం చేసుకోవాలని కోరారు. ఈ ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపైన ఉందన్నారు. జరుగుతున్న అభివృద్ధిని కూడా కనపడ్డా కనపడనట్లుగా నటించే కపట సూత్రదారుల చెంపచెల్లు మనిపించేలా మీరంతా ఐకమత్యంతో ఉండి కేసీఆర్కు లబ్ధిదారులు, ప్రజలంతా అండగా ఉండాలని ప్రార్థిసున్నారన్నారు.

# ఖమ్మం కొత్తగూడెం

## మంగలిగుట్ట వద్ద విద్యుత్ సబ్ స్టేషన్‌కు గ్రీన్ సిగ్నల్

ములకలపల్లి, మార్చి 14 (మనం న్యూస్): మంగలిగుట్ట, పొగళ్లపల్లి, తిమ్మంపేట,గుండాలపాడు గ్రామాల ప్రజల చిరకాల కల నెరవేరనుంది.ఈ ప్రాంత ప్రజల విద్యుత్ సమస్యలకు పరిష్కారం దొరకనుంది. మంగలిగుట్ట వద్ద 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేస్తూ ఉన్నతాధికారులు సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రూ.2.93 కోట్ల అంచనా వ్యయంతో దీనిని నిర్మించనున్నారు. ఈ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా చేసే సబ్ స్టేషన్ అత్యధిక దూరం వుండడం మూలంగా అనేక సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి.మండల కేంద్రం నుండి దాదాపు 30 కి.మీ దూరంలో ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా ప్రస్తుతం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ నుండి జరుగుతుంది. సబ్ స్టేషన్ నుండి అత్యధిక దూరం ఉన్న లైన్ల మూలంగా విద్యుత్ సరఫరాలో లోవోల్టేజి ,నిరంతరం విద్యుత్ అంతరాయం ,తరచు వ్యవసాయ మోటార్లు కాలిపోవడం లాంటి అనేక సమస్యలు వేధిస్తూఉండేవి.సబ్ స్టేషన్ మంజూరుతో ఈ సమస్యలు దూరం కానున్నాయి. ఈ ప్రాంత రైతులు,నాయకులు అనేక సంవత్సరాలుగా సబ్ స్టేషన్ కొరకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు.స్థానిక ఎమ్మెల్యే మరియు నాయకుల చొరవతో ఎట్టకేలకు మంజూరు కావడం పట్ల ఈ ప్రాంత ప్రజలు ,రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆంధ్రా పోలీసుల అదుపులో పాల్వంచకు చెందిన దొంగ నోట్ల ముఠా



పాల్వంచ టౌన్, మార్చి 14 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కు చెందిన ఇన్స్టాల్మెంట్ వ్యాపారం చేసే కొంత మంది వ్యక్తులు పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్,ఛత్తీస్గఢ్,ఒరిస్సా రాష్ట్రాలలోని గిరిజనులను టార్గెట్ చేస్తూ దొంగ నోట్లను గుట్టు చప్పుడు కాకుండా మారుస్తున్నారు.ఈ దొంగ నోట్ల ముఠా సభ్యులు ఇన్స్టాల్మెంట్ వ్యాపారం పేరుతో ఫర్నిచర్,హోం నీడ్స్,పరుపులు,దుప్పట్లు తదితర వస్తువుల పేరిట వ్యాపారం చేస్తూ నకిలీ నోట్లను చలామణి చేస్తుండగా అల్లూరి జిల్లా కూనవరం పోలీసులు పట్టుకున్నారు.వీరి వద్ద నుండి భారీ ఎత్తున దొంగ నోట్లు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.గత రెండు రోజుల క్రితం పాల్వంచ తెలంగాణ నగర్ కు చెందిన ఓ వ్యక్తిని,ఇందిరా కాలనీకి చెందిన ఓ వ్యక్తిని, మంచి కంటి నగరకు చెందిన ఓ వ్యక్తిని మొత్తం నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.ఈ ముఠా వెనుక పాల్వంచలో నేనే ప్రముఖ వ్యాపారస్తుడిని అని చెప్పుకునే ఓ వ్యక్తి ఉన్నట్లు తెలుస్తోంది.కాగా పాల్వంచ పోలీస్ పెట్రోల్ బంక్ లో కూడా ఇటీవల దొంగ నోట్లు వచ్చిన దాఖలాలు ఉన్నాయి.పాల్వంచలో కూడా పోలీసులు దొంగ నోట్ల మార్పిడి విషయంలో దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు

## కరాటేలో ప్రతిభ కనబరిచిన తెల్దారుపల్లి విద్యార్థులు



ఖమ్మం రూరల్, మార్చి 14 (మనం న్యూస్): మండలంలోని తెల్దారుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థినిలు కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచారు.ఖమ్మం నగరంలోని వర్తక సంఘం భవనంలో ఈనెల 13వ తేదీన జరిగిన కరాటే పోటీల్లో తెల్దారుపల్లి విద్యార్థినిలు ఎం.శ్రీజ, ఎస్ కే. సన,పి.స్పందన, సిహెచ్.కరుణాశ్రీ,జి. వెన్నెల ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన విద్యార్థినిలను గ్రామ పెద్దలు తమ్మినేని వెంకట్రావు,రంజాన్ పాషా, దరిపల్లి కోటయ్య,యర్రా నరసింహారావు,కరాటే మాస్టర్, జి.రామకృష్ణ, పడిశాల లక్ష్మణ్, దొనకొండ ముత్తయ్య, అప్పారావు తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

## మండల కేంద్రంలో గడ్డివాములు దగ్ధం



ఆళ్లపల్లి, మార్చి 14 (మనం న్యూస్): ప్రమాదవశాత్తు 4 గడ్డి వాములు దగ్ధమయిన సంఘటన మండల కేంద్రంలోని మార్కోడు చింతొని గుంపు గ్రామాలలో మంగళవారం చోటుచేసుకుంది, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మర్కోడు గ్రామానికి చెందిన అనుమోల వెంకన్న, చింతొని గుంపు కు చెందిన కొర్స రామయ్య, కోర్స సతీష్, కొర్స నరేష్, కు చెందిన గడ్డివాములు దగ్ధమయ్యాయని తెలిపారు, ఈ 4 గడ్డివాముల విలువ సుమారు 80 వేలు ఉంటాయని సంబంధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, ఇకనైనా ఎరుగడ్లు పడి ఇటువంటి సంఘటనలు జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రైతులు వేడుకుంటున్నారు..

## గ్రీన్ ఫీల్డ్ హైవే రైతులతో అధికారుల సమావేశం



మధిర, మార్చి 14 (మనం న్యూస్): స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు గ్రీన్ ఫీల్ హైవే రైతులతో అధికారులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండలంలో నిదానపురం, రొంపిమల్ల, గ్రీన్ ఫీల్ హైవే నిర్మాణం కోసం భూమిని కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ధర నిర్ణయించింది. గ్రీన్ ఫీల్ హైవే క్రింద పోయిన భూములకు తక్కువ ధరను నిర్ణయించడంతో ఈ ధరకు ఒప్పుకొని రైతుల అధికారుల నిర్ణయించిన రేటుకు మూడు రెట్లు అధికంగా ఇవ్వాలంటూ డిమాండ్ చేశారు.తక్కువ భూములు కలిగిన రైతులు తమ భూములను గ్రీన్ ఫీల్ హైవేకు ఇవ్వటానికి నిరాకరిస్తున్నట్లు అధికారులకు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. గ్రీన్ ఫీల్ హైవే కింద భూములు పోయే రైతులకు నచ్చజెప్పి మార్కెట్ ప్రకారం ధర్నా నిర్ణయించే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు ఈ సమావేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రవీంద్రనాథ్ తో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారి దర్శించుకున్న నూతన కలెక్టర్



మట్టెవాడ, మార్చి 14, మనం న్యూస్ : వరంగల్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన పి ప్రావీణ్య మంగళవార భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భద్రకాళి దేవస్థానం ఈఓ, ప్రధాన పూజారి ఘనంగా స్వాగతం పలికి ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది.

## వరంగల్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కుడా చైర్మన్



వరంగల్ టౌన్, మార్చి 14, మనం న్యూస్ : వరంగల్ కలెక్టర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ప్రావీణ్య ను కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం రోజున ప్రత్యేకంగా కలిసి బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సకల హంగులతో సమీకృత మార్కెట్లు

### మరింత మెరుగైన సదుపాయాలు కల్పించడమే లక్ష్యం

### -:మంత్రి గంగుల కమలాకర్



కరీంనగర్ ,మార్చి14( మనంన్యూస్)కరీంనగర్ నగర ప్రజలకు మరింత మెరుగైన సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు గంగుల కమలాకర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని రాంనగర్ లో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ నిర్మాణ పనులను నగర మేయర్ సునీల్ రావు తో కలసి సమీకృత మార్కెట్ నిర్మాణ పనులను మంత్రి గంగుల కమలాకర్ పరిశీలించారు.పనుల పురోగతిని మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మూడు నెలల్లో నగరవ్యాప్తంగా నిర్మిస్తున్న నాలుగు సమీకృత మార్కెట్లను ప్రజలకు అందుబాటులో తేవాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ సమీకృత మార్కెట్ల ఏర్పాటుతో ట్రాఫిక్ ఇబ్బందులు తీరడంతో పాటు ప్రజలకు అన్ని రకాల మార్కెట్లు ఒకే దగ్గర అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. నగరప్రజల సౌకర్యార్థం 40 కోట్లతో నగరానికి నాలుగు వైపులా సమీకృత మార్కెట్లు సకహంగులతో నిర్మిస్తున్నామని వెల్లడించారు.నగర వాసులకు నాణ్యమైన పరిశుభ్రమైన వాతావరణంలో ఆహార పదార్థాలు అందించే బల్దియా సమీకృత మార్కెట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని పూలు, పండ్లు, కూరగాయలు, మాంసం ఒకేచోట అందుబాటులో ఉంచే లక్ష్యంతో నగరం నలుమూలల వీటిని నిర్మిస్తోందని అన్నారు. ఒక్కో దానికి రూ. 10 కోట్ల నిధులతో అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్నామని, ప్రజల సౌకర్యార్థం విశాలమైన పార్కింగ్ సౌకర్యంతో పాటు మంచినీటి వసతులు కల్పిస్తున్నామని అన్నారు..ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, కార్పొరేటర్లు ,నేతి రవి వర్మ, నవీన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత దంపతులు

### -చౌడమ్మ కొండూరు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.



నిజామాబాద్ ప్రతినిధి మార్చి 14 (మనం న్యూస్): నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చౌడమ్మ కొండూరు శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి దర్శించుకొని ప్రత్యేక పూజలు కుటుంబ సమేతంగా నిర్వహించారు. మంగళవారం నందిపేట్ మండలం చౌడమ్మ కొండూరు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన స్వామి ఆలయాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని ఆమె అన్నారు. ఈ ఆలయంలో ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా దర్శించుకుని వారి వారి మొక్కులను తీర్చుకోవడం జరుగుతుందని ఆమె అన్నారు. అంతకుముందు ఎమ్మెల్సీ కవిత నందిపేట మండలం చౌడమ్మ కొండూరు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు.. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. కవిత దంపతులు స్వామివారికి అభిషేకము కుంకుమార్చన నిర్వహించారు. గ్రామస్తులు ఎమ్మెల్సీ కవితతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు, మేయర్ నీతు కిరణ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నీరందక రైతన్నలకు ఇక్కట్లు

### -రైతుల నోట్లో మట్టి కొడుతున్న కాంగ్రెస్ నాయకుడు

### -ఎస్సారెస్పీ 5ఆర్ కాల్వకు ఇరువైపులా దారి ఏర్పాటు చేయాలి - రైతులు









పర్వతగిరి, మార్చి 14, మనం న్యూస్ : పర్వతగిరి మండల కేంద్రంలోని కుమ్మరి గడ్డకు చెందిన రైతులకు తమ వ్యవసాయ పంటలు పండించుకోవడానికి తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడింది. దీనికి రైతులందరూ పత్రికా ప్రకటన ద్వారా ఎస్సారెస్పీ నీరు అందించి పంటలు కాపాడాలని విన్నవించుకోగా ఇట్టి విషయాన్ని మండల కేంద్రానికి చెందిన ఎంపీటీసీ మాడుగుల రాజు స్పందించి ఎస్సారెస్పీ అధికారుల దష్టికి తీసుకెళ్లి నిండు సభలో ప్రస్తావించగా దీనికి స్పందించిన ఎస్సారెస్పీ అధికారులు స్థానిక రైతులకు సమాచారం అందించి క్షేత్రస్థాయి సందర్శించారు. కొందరు రైతులు వారి వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లడానికి కాలువ అడ్డుగా ఉన్నందున వారి సొంత ఖర్చులతో కాలువలో పైపులు వేసి దారి ఏర్పాటు చేసుకున్నారు. ఈ పైపులు నీటి లెవెల్ కంటే ఎత్తుగా వేయడం ద్వారా నీరు చివరి కాయకట్ట వరకు వెళ్ళక రైతులు ఇబ్బంది పడినారు. క్షేత్రస్థాయి సందర్శించిన ఎస్సారెస్పీ అధికారి డిఈ రాజు సూచన మేరకు కుమ్మరి గడ్డకు చెందిన రైతులు తమ సొంత ఖర్చులతో జెసిబి ని ఏర్పాటు చేసుకుని ఎత్తుగా వేసిన పైపులను పారే నీటి లెవెల్ కు సమానంగా వేయించి, కాల్వలో ఉన్న చెత్త చెదారాన్ని, తాటి మట్టలను శ్రమదానంతో తొలగించుకొని, దాదాపు వారం రోజులు కష్టపడి తమ పంటలకు నీటిని తీసుకెళ్లారు. ఈ నీరు వెళ్లిన గంట వ్యవధిలోనే, మండల కేంద్రానికి చెందిన ఓ కాంగ్రెస్ నాయకుని భూమి మధ్య నుండే ఉన్నటువంటి ఎస్సారెస్పీ 5 ఆర్ కాల్వ ద్వారా వెళుతున్న నీటిని చూసి ఓర్చుకోలేక, కాల్వకు అడ్డుకట్ట వేసి తన వాణిజ్య పంటకు రైతుల నోట్లో మట్టి కొట్టి తన వాణిజ్య పంటను పారించుకోవడం జరిగింది. ఈ నాయకుడు రైతులు అడ్డుగా వేసిన కట్టను తొలగిస్తారనే ముందు చూపుతో దారికి అడ్డంగా రేగు కంపవేసి తన నియంత ధోరణి చాటుకున్నాడు. అందుకనే ఎస్సారెస్పీ కాల్వకు ఇరువైపులా దారిని ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

**ఆక్రమణకు గురవుతున్న ఎస్సారెస్పీ కాల్వ**

ఎస్సారెస్పీ 5ఆర్ కాల్వకు సెంటర్ నుండి ఇరువైపులా కొంత ఏరియా వరకు 33 ఫీట్లు, మరికొంత ఏరియా 22 ఫీట్ల స్థలము ఉన్నందున, రైతులు ఇతర వ్యాపారస్తులు కాలువను ఆక్రమించుకుంటున్నారని దీనిపై ఎస్సారెస్పీ అధికారులు స్పందించి ఎస్సారెస్పీ 5 ఆర్ కాలువను కాపాడాలని, అలాగే రైతులు, అధికారులు కాల్వను పర్యవేక్షించడానికి ఇరువైపులా దారి ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

# టీఎస్ ఐ పాస్ ద్వారా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించెందుకు

### -మహిళల లబ్ధిదారులకు 45 శాతం సబ్సిడీతో రుణాలు

### -వికారాబాద్ జిల్లాలో కొత్తగా పది యూనిట్లకు ఆమోదం





-వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్, మార్చి 14 ,మనం ప్రతినిధి : టీఎస్ ఐపాస్ ( తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు - ప్రాజెక్ట్ ల మంజూరు ప్రక్రియ ) క్రింద ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న 17 యూనిట్లకు గాను 10 యూనిట్లను కమిటీ ఆమోదించినట్లు ఒక యూనిట్ ను రిజెక్ట్ చేస్తూ, మరో 6 యూనిట్లకు పరిశీలనలో ఉంచడం జరిగిందని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలియజేసినారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించెందుకు గాను దరఖాస్తు చేసుకున్న 17 మంది లబ్ధిదారులలో 10 మంది లబ్ధిదారులకు ఆమోదించినట్లు కలెక్టర్ తెలియజేశారు. ఇంతకు క్రితం కమిటీ ద్వారా ఆమోదం పొందిన 21 మంది లబ్ధిదారులకురూ. 54,50,227 లక్షల సబ్సిడీని ఆమోదించడం జరిగినదని, ఇందులో 08 మంది ఎస్సి లబ్ధిదారులకు 24.75 లక్షల రూపాయలు, 11 మంది ఎస్టి లబ్ధిదారులకు 29.51 లక్షల రూపాయల సబ్సిడీని అలాగే పావలా వడ్డీ క్రింద రూ. 25 లక్షల సబ్సిడీని సమావేశంలో కమిటీ లబ్ధిదారులకు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలియజేసినారు. మహిళా లబ్ధిదారులకు 45 శాతం, పురుషులకు 35 శాతం సబ్సిడీ కల్పిస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. వివిధ శాఖలలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను పద్ధతి ప్రకారంగా స్క్రూటీని చేసి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. దరఖాస్తు చేసుకునే ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల కుల ధ్రువీకరణ నిర్ధారించుకుని ముందుకు వెళ్లాలన్నారు. మంజూరైన యూనిట్ల ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వినయ్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజి, ఎస్సీ కార్పొరేషన్ ఇ.డి బాబూమోజెస్, ఎల్ డి ఎం రాంబాబు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మేఘ,తదితరులు పాల్గొన్నారు.



# ఢిల్లీలో ఘనత చాటిన తాండూరు కంది

### -37వ అంతర్జాతీయ ఆహార ఉత్పత్తుల ప్రదర్శనలో పాల్గొన్న - తాండూర్ ప్రాంత రైతులు



వికారాబాద్ ,మార్చి 14, మనం ప్రతినిధి: దేశ రాజధాని ఢిల్లీలోని ప్రగతి మైదాన్ లో 14 మార్చి నుండి 18 మార్చి వరకు జరుగుతున్నటువంటి 37వ అంతర్జాతీయ ఆహార ఉత్పత్తుల ప్రదర్శనలో ఇటీవల భౌగోళిక గుర్తింపు పొందిన వికారాబాద్ జిల్లా తాండూరు ప్రాంతంలో పండిస్తున్న కంది తన ఘనతను చాటింది. కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొని జిఐ గుర్తింపు పొందిన తాండూరు కందిని ప్రదర్శించేందుకు ఆహ్వానం అందింది. ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన స్థానం తాండూరు శాస్త్రవేత్తలు ఇద్దరు రైతులను ఎంపిక చేసి ఢిల్లీకి పంపడం జరిగింది. యాలాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు గుర్రాల శ్రీనివాస్ రెడ్డి మరియు షేర్ ఎన్జీవో వ్యవస్థాపకుడు మరాఠి నరసింహులు ఈ కార్యక్రమంలో పాల్గొని వికారాబాద్ జిల్లా తాండూరు వ్యవసాయ పరిశోధన స్థానం లో ఉత్పత్తి అవుతున్న ఆర్గానిక్ కందిపప్పును ప్రదర్శించడం జరుగుతుంది. అదేవిధంగా భారత ప్రభుత్వం ద్వారా అందజేయబడ్డ జిఐ ధ్రువీకరణ పత్రాన్ని ప్రదర్శించడం జరిగింది. దేశ విదేశాల నుండి సుమారు 2000 మంది ప్రతినిధులు పాల్గొన్న ఈ ప్రదర్శనలో తాండూరు కంది ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని వ్యవసాయ పరిశోధన స్థానం తాండూరు హెడ్ డాక్టర్ సి. సుధారాణి తెలిపారు. తెలంగాణ నుండి ఎంపికైన ఏకైక వ్యవసాయ ఉత్పత్తి తాండూరు కందిపప్పు కావడం గమనార్హం.




## మెడికల్ కాలేజ్ ఏర్పాట్ల పనుల పరిశీలన

### -ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

### -పరీక్షల నిర్వహణకు జిల్లాస్థాయి ప్రత్యేక అధికారుల నియామకం

### -జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య



జనగామ, ఫిబ్రవరి 14, మనం ప్రతినిధి : జనగామ పట్టణం లోని ప్రభుత్వ ఎబివి డిగ్రీ కళాశాలలో విద్యా సంవత్సరం తరగతుల ప్రారంభం కానున్న నేపథ్యంలో మెడికల్ కాలేజ్ ఏర్పాట్ల కోసం పీజీ బ్లాక్, ఫిజిక్స్ బ్లాక్ లలో కలిపి ఎనిమిది రూములను కేటాయించారు అట్టి పనులను, తరగతుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలన మంగళవారం నాడు సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు కాలేజీ ఏర్పాటు కోసం మౌలిక వసతుల కల్పన సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం బుధవారం నుండి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము, రెండవ సంవత్సరము పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సెంటర్లు తనిఖీ చేశారు రూములలో టేబుల్స్, విద్యుత్తు, త్రాగునీరు సదుపాయాలను పరిశీలించారు ప్రభుత్వ సూచనల మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఇప్పటికే



పలుదాఫాల్లో సమీక్ష సమావేశాలు నిర్వహించామని పరీక్షల సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేసినట్లు ఎన్నికల నిర్వహణ కోసం సర్వం సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ బి శ్రీనివాస్, డాక్టర్ సుగుణాకర్ రాజు, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ గోపాలరావు, ఎబివి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నర్సయ్య, పరిపాలన అధికారి సులేమాన్, స్థానిక తహసిల్దార్ బి రవీందర్, సంబంధిత అధికారులు ఉన్నారు.

## నేతాజీ శిశు మందిర్ పాఠశాలలో ఓపెన్ హౌస్, సైన్స్ ఫెయిర్ ప్రదర్శన



హసన్‌పర్తి, మార్చి 14, మనం న్యూస్ : హసన్‌పర్తి మండల కేంద్రంలోని నేతాజీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం ఓపెన్ హౌస్, సైన్స్ ఫెయిర్ ప్రదర్శన, విద్యార్థులచే పరిశోధనలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ వలస జ్ఞానేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 66 వ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ శిశు మందిర్ పాఠశాల యజమాన్యం మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తున్నారని కొనియాడారు. గత 32 సంవత్సరాల నుండి విద్యా సేవలో మంచి కషిని సాధిస్తున్నారని పేర్కొన్నారు. చదివే మనిషికి మూలం, చదివే మనిషికి జ్ఞానం, విద్యార్థులు ఇష్టపడి చదవాలి కానీ కష్టపడి కాదు అని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు మంచి మేధాశక్తితో మానవాళికి ఉపయోగపడే ప్రదర్శనలను సైన్స్ ఫెయిర్ ద్వారా తెలియజేస్తున్నారని కొనియాడారు. ఇలాంటి పరిశోధనలతో విద్యార్థులు మంచి సైంటిస్టులు కావాలని విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ 66 వ డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు తమ మెదడుకు పదును పెట్టి ఈ సైన్స్ ఫేర్ ద్వారా కనబరచారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 ఎగ్జిబిట్లను ప్రదర్శించడం, సూర్య చంద్ర గ్రహాల ఏర్పాటు, బూమ్ బూమ్ షకలక, కరచాలను వద్దు నమస్కారమే ముద్దు, ప్లాస్టిక్ కాలుష్య రహిత పర్యావరణము, అంతులేని బావి తదితర ఎగ్జిబిట్లను ప్రదర్శించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, ఆత్మకూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మీసం సురేందర్ రెడ్డి, చక్రం రాజేశ్వరరావు, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు దీకొండ బిక్షపతి, హసన్‌పర్తి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పద్వీరాజ్, మల్లాల శ్రీకాంత్, ఆకుల ప్రభాకర్, కందుకూరి సాయి చందు, సాయి కిరణ్, దాసరి రాజు, నల్ల కిరణ్, పెద్దమ్మ శ్రీనివాస్ ,. మరియు పాఠశాల కరస్పాండెంట్ వలస జ్ఞానేశ్వర్, శ్రీవాణి ఉపాధ్యాయులు సంగీత, పావని, సమత, రుచి కల, రజిత, గౌతమి, మనిషా, శ్వేత, జోషిక, స్వప్న పాల్గొన్నారు.

# నిజామాబాద్

## నిరుపేద వధువు వివాహానికి బియ్యం అందజేత

నంగునూరు, మార్చి 14, మనం న్యూస్ః నంగునూరు మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన పెరుమని లక్ష్మి వెంకటయ్యల కుమార్తె రేఖ వివాహానికి మంగళవారం శనిగరం భూలక్ష్మి మెమోరియల్ ట్రస్టు ఛైర్మన్ ఉపాధ్యాయులు శనిగరం కనకయ్య 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య కుటుంబ సభ్యులు, కుల పెద్దలు భూలక్ష్మి మెమోరియల్ ట్రస్టుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూలక్ష్మి మెమోరియల్ ట్రసుట సభ్యులు అంజని ప్రసాద్, వార్డు సభ్యులు పాపిగారి నరేష్, దేవులపల్లి గణేష్, కుల పెద్దలు దేవులపల్లి హరిబాబు, సిద్ధయ్య, రాంచంద్రం, బిక్షపతి, బాలరాజు, చంద్రం, కనకరాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని ఉపాధ్యాయులు

చేర్యాల, మార్చి 14, మనం న్యూస్ః చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలో నలుగురు ఉపాధ్యాయులుంగా కేవలం ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే విద్యార్థులకు ప్రార్థన చేయించడం, మిగతా ఉపాధ్యాయులు గైర్హాజరు కావడం ఏంటని ఏఐఎస్బి మండల అధ్యక్ష కార్యదర్శులు ఆత్మకూరి హరికృష్ణ, భోగి మనోహర్‌లు ప్రశ్నించారు. ప్రార్థన సమయానికి పాఠశాలకు హాజరుకాని మిగతా ముగ్గురు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని గత నెల 28వ తేదీన అన్ని మాధ్యమాల్లో ప్రచురితమైనా, ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, వెంటనే చర్యలు తీసుకోవాలని మంగళవారం ఎఈఓకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నంగి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో స్వయంపాలన దినోత్సవం

కొండపాక, మార్చి 14, మనం న్యూస్ః కొండపాక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమ తోటి విద్యార్థులకు బోధన చేసి స్వీయ అనుభవాలను పొందారు. ప్రధానోపాధ్యాయురాలిగా ఎన్. భవాని, కలెక్టర్గా బి. ప్రీతి, అడిషనల్ కలెక్టర్‌గా టి. అనూష, ఆర్‌జేడిగా వై. సందీప్, డిఈఓగా మానస, డిప్యూటీ డిఈఓగా పి. వివేక్, ఎంఈఓగా ఆర్. శివ ప్రశాంత్ తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ చిట్టి మాధురి, విద్యాకమిటీ ఛైర్మన్ బుద్ధిరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగి సమాజసేవలో పాల్గొనాలన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ, ఉపాధ్యాయులు హారతి, రామస్వామి, మహేందర్‌రెడ్డి, కనకయ్య, జలజ, బాలమల్లయ్య, నిర్మల, బిక్షపతిలు పాల్గొన్నారు.

## రిపోర్టర్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

కొండపాక, మార్చి 14, మనం న్యూస్ః వార్తా సేకరణకు వెళ్లిన ఓ రిపోర్టర్‌పై దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు త్రీ టౌన్ సిఐ భాను ప్రకాష్ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం జప్తినాచారం మధిర గ్రామమైన దోమలోనిపల్లి గ్రామానికి చెందిన కొందరు రైతులు వారు పండించిన పత్తి పంటను అమ్ముకునేందుకు సోమవారం దుద్దెడ శివారులోని మహదేవ్ కాటన్ మిల్‌కు వెళ్లారు. పత్తిని తూకం వేసిన సమయంలో రైతులకు అనుమానం రావడంతో యజమాన్యాన్ని నిలదీశారు. మిల్లులో రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని విలేకరులకు తెలియజేసేందుకు పలువురు విలేకర్లకు ఫోన్ చేసి సమాచారం అందించారు. వెంటనే విలేకర్లు సంఘటనా స్థలానికి చేరుకొని రైతుల పక్షాన నిలబడి వారికి న్యాయం జరిగేలా యాజమాన్యంతో మాట్లాడి వారికి రావాల్సిన డబ్బులను ఇప్పించారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన కొండపాక పిఏసిఎస్ డైరెక్టర్ సురేందర్‌రావు యాజమాన్యానికి మద్ధతుగా మాట్లాడడమే కాకుండా రైతులను, అక్కడికి వెళ్లిన జర్నలిస్టులను నోటికి వచ్చినట్లు బూతులు తిట్టాడు. జర్నలిస్టుల విధులను అడ్డుకోవడంతోపాటు ఇంటికి వెళ్తున్న ఓ జర్నలిస్టును రోడ్డుపై ఆపి దాడికి పాల్పడ్డాడు. దాడి అనంతం కొండపాక మండల విలేకరులు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సురేందర్‌రావుపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. జర్నలిస్టుపై దాడి చేసిన సురేందర్‌రావుపై పోలీసులు కేసు నమోదు చేశారు. జర్నలిస్టుపై దాడి జరిగిన విషయం తెలుసుకున్న జర్నలిస్టు సంఘాల నాకులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. అదేవిధంగా సంఘటనను బీజేపి అధ్యక్షులు శశిధర్‌రెడ్డి, సిఐటియు నాయకులు బాల నరసయ్య, కాంగ్రెస్ నాయకులు విజయ్‌కుమార్‌లు వేరువేరుగా ఘటనను ఖండించారు.

## టీయూలో మంత్రి జన్మదిన వేడుకలు

నిజామాబాద్ రూరల్ మార్చ్ 14 (మనం న్యూస్): తెలంగాణ యూనివర్సిటీలో రాష్ట్ర మంత్రి ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసిన వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ డి.రవీందర్.వర్సిటీ అధ్యాపకులు, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ జమీల్‌కు నేషనల్ అవార్డు

డిచ్పల్లి మార్చ్ 14 (మనం న్యూస్):తెలంగాణ విశ్వవిద్యాలయంలోని హిందీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ ఎండి జమీల్ అహ్మద్ కు వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన అసాన్ సోల్ లో ని నవ్య ఫౌండేషన్ సంస్థ ' రాష్ట్రీయ శిక్షక్ రత్న సమ్మాన్ '' నేషనల్ అవార్డును ప్రకటించి సర్టిఫికెట్ ను ప్రధానం చేసింది. డాక్టర్ ఎండి జమీల్ అహ్మద్ హిందీ భాషాభివృద్ధికి , పరిశోధనల ద్వారా చేస్తున్న కృషికి గాను ఈ అవార్డును నవ్య ఫౌండేషన్ ప్రధానం చేసింది. వారి మూడు పుస్తకాలు మరియు 45 వ్యాసాలు దేశ ప్రసిద్ధ హిందీ జర్నలలో ప్రచురితం అయ్యాయి. ఈ సందర్భంగా డాక్టర్ ఎండి జమీల్ అహ్మద్ ను వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ రవీందర్ మరియు ప్రొఫెసర్ విద్యావర్ధిని రిజిస్ట్రార్, లు అభినందించారు. హిందీ భాషాభివృద్ధికి కృషి కొనసాగాలని వైస్ చాన్స్ లర్ ఆకాంక్షించారు. అధ్యాపకులు డాక్టర్ ఏ నాగరాజు, డాక్టర్ పి నాగరాజు, డాక్టర్ సంపత్, డాక్టర్ ప్రసన్న రాణి తదితరులు డాక్టర్ జమీల్ అహ్మద్ ను అభినందించారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

మాక్లూర్ మార్చ్ 14 (మనం న్యూస్):మాక్లూర్ మండలంలోని మదన్పల్లికి చెందిన చెవుల ఎర్రన్న కు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శంకర్గౌడ్, ఉపసర్పంచ్ రాస మహేష్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరోబార్ సుధాకర్, సాయినాథ్ పాల్గొన్నారు.

## అట్రాసిటీ కేసుల్లో బాధితులకు

# సత్వర న్యాయం జరిపించాలి



నిజామాబాద్ కలెక్టరేట్ మార్చి14 (మనం న్యూస్): ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులకు సూచించారు. కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులోపు చార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కె.ఆర్.నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా అట్రాసిటీ కేసుల పురోగతి పై నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ డివిజన్ ల వారీగా కలెక్టర్ సమీక్షించారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు వీలుగా పకడ్బందీగా దర్యాప్తు జరిపి పూర్తి ఆధారాలను సేకరించి సకాలంలో చార్జ్ షీట్ ఫైల్ చేయాలన్నారు. పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని హితవు పలికారు. సామాజిక బహిష్కరణలు విధిస్తూ, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులకు ప్రభుత్వం తరపున అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందేవిధంగా చూడాలన్నారు. పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. అట్రాసిటీ కేసుల్లో నిందితులు తప్పించుకోకుండా వారికి తగిన శిక్షపడేలా పూర్తి ఆధారాలు సేకరించి న్యాయస్థానంలో సమర్పించాలని అన్నారు. కాగా, విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలని, తద్వారా సమస్యలు జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు ఆస్కారం ఉంటుందని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. కమిటీలోని అనధికార సభ్యులు కూడా క్రియాశీలక పాత్ర పోషించాలని, క్షేత్ర స్థాయిలో అట్రాసిటీ అంశాలతో ముడిపడి ఉన్న సంఘటనల గురించి ఎప్పటికప్పుడు తమ దృష్టికి తేవాలని అన్నారు. ప్రతీ నెల తప్పనిసరిగా గ్రామాల్లో సివిల్ రైట్స్ డే నిర్వహించేలా చూడాలని హితవు పలికారు. పోలీస్ కమిషనర్ కెఆర్.నాగరాజు మాట్లాడుతూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించిన ఘటనలు చోటుచేసుకున్నప్పుడు పోలీస్ శాఖ తరపున బాధితులకు తప్పనిసరిగా పూర్తి న్యాయం జరిపించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇటీవలి కాలంలోనే రెండు కేసుల్లో సమగ్ర సాక్ష్యాధారాలతో ఫైల్ చేసిన చార్జిషీట్ ఆధారంగా న్యాయస్థానం నిందితులకు శిక్షలు విధించిందని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారిణి శశికళ, ఏ సీ పీలు కిరణ్ కుమార్, ప్రభాకర్, కిరణ్ ఆర్డీవోలు రవి, శ్రీనివాస్, డీ టీ డబ్ల్యు ఓ నాగూరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రషీద్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు, విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌లోకి భారీగా వలసలు

ఆర్మూర్, మార్చి14:( మనం న్యూస్ ) పీయూసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆర్మూర్ నియోజకవర్గంలో బీఆర్ ఎస్ లోకి భారీగా వలసలు కొనసాగుతున్నాయి.తాజాగా మాక్లూర్ మండలానికి చెందిన మాల కమిటీ సభ్యులు మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. మాల మహానాడు కమిటీ మాక్లూర్ అధ్యక్షుడు దేగరి రవి, నీరడి గంగాధర్, శశీ కుమార్, చింతల మోహన్, సక్కి ప్రభాకర్, వర్ణ బాస్ తదితరులు బీఆర్‌ఎస్ పార్టీకి జైకొట్టారు. హైదరాబాద్ లోని బంజారాహిల్స్ రోడ్ నెం.12 లో గల మినిస్టర్ క్వార్టర్స్ లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో



ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సమక్షంలో వారు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై తామంతా బీఆర్ ఎస్ లో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే జీవనన్న నాయకత్వంలో పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా వారు 'దేశ్ కీ నేత కేసీఆర్, జైజీవనన్న, జై తెలంగాణ' అని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కాగా పార్టీలో చేరిన వారికి జీవన్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి టీఆర్ ఎస్ లోకి సాదరంగా ఆహ్వానించారు. వారికి తగిన గుర్తింపు కల్పిస్తామని జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు.ముఖ్యమంత్రి కేసీఆర్ గారిపై ఉన్న విశ్వాసం తోనే అన్ని వర్గాల వారు బీఆర్ ఎస్ లో చేరుతున్నారని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మాక్లూర్ మండల ఎంపీపీ మాస్త ప్రభాకర్,నరేందర్, అశోక్, నాగయ్య, సంసన్, శ్రీనివాస్, మేకల అశోక్, మోహన్, నాగేష్, వేణు, ఒడ్డెన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుమారుడు కృష్ణకుమార్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

నిజామాబాద్ కల్చరల్ మార్చ్ 14 (మనం న్యూస్): తల్లి కోరికను తీర్చేందుకు తాను చేస్తున్న ఉద్యోగాన్ని వదిలి స్కూట్పు దేశంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రాలను తల్లికి చూపెడుతున్న దక్షిణమూర్తి కృష్ణకుమార్ ఈ కాలపు కలియుగ శ్రావణ్ కుమార్గా మిగిలాడని, ఇతనిని స్ఫూర్తి తీసుకొని ప్రతి కుమారులు తల్లిదండ్రులను ప్రేమించాలని, గౌరవించాలని మేయర్ దండు నీతు కిరణ్ అన్నారు. కర్ణాటక రాష్ట్రం మైసూర్కు చెందిన కృష్ణకుమార్ తన తల్లికి దేశంలోని అన్ని పుణ్యక్షేత్రాల చూపిస్తూ గత సోమవారం నిజామాబాద్కు చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం నగరంలోని శివాజీనగర్ శ్రీ రామకృష్ణ విద్యాలయంలో కృష్ణకుమార్ అతని తల్లి రత్నమ్మలను నగర మేయర్ దండు నీతూకిరణ్ ఘనంగా సన్మానించారు. ప్రస్తుత కాలంలో కుమారులు తల్లిదండ్రులకు కనీసం మాట్లాడడానికి సమయం ఇవ్వలేక పోతున్నారని కానీ, కృష్ణకుమార్ తన తల్లిని సంతోషంగా ఉంచడానికి 2018 నుంచి భారతదేశ యాత్ర చేయటం ఎంతో గొప్ప విషయమన్నారు.



తల్లిదండ్రులు భారమై రోడ్డుపై వదిలి పెట్టడం లేదా, అనాధాశ్రయాలలో

తల్లిదండ్రులను అప్పగించే కొడుకులు ఉన్న ఈ కలియుగంలో కృష్ణ కుమార్ తన తల్లి కోరిక మేరకు స్కూట్పు యాత్రలు చేయించడం చాలా ఆనందదాయక౯మైనదని, ఇది ఎంతో ప్రోత్సహ దాయకమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం శశిరేఖ, శ్రీనివాస్, మధు, మాధురి తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట

## రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం



మిరుదొడ్డి, మార్చి 14, మనం న్యూస్ః రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందని మోతె సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని మోతె గ్రామంలో ఇటీవల మృతి చెందిన జంగం ఎల్లం కుటుంబాన్ని పరామర్శించి రైతుబీమాకు సంబంధించిన పత్రాలను ఏఈఓ అఖిల్ హుస్సేన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు మృతి చెందితే రైతుబీమా ద్వారా రైతు కుటుంబానికి రూ. 5 లక్షల ఇన్సూరెన్స్ అందించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వాల్లో లేని సంక్షేమ పథకాలను తెరాస ప్రభుత్వం అమలు చేసి రైతులకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మానస రంజిత్, వార్డు మెంబర్లు మాయన చంద్రంతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదివి మంచి పేరు సంపాదించాలి



మిరుదొడ్డి, మార్చి 14, మనం న్యూస్ఃవిద్యార్థులు శ్రద్ధగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని చెప్యాల సర్పంచ్ లక్ష్మి యాదగిరి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చెప్యాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో శ్రీ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు సహకారంతో ఉదయం పూట రాగి అంబలి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా విద్యార్థులకు రాగి అంబలి పంపిణీ చేయడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. వేసవి తాపం నుండి విద్యార్థులు తట్టుకోవడానికి ఈ రాగిఅంబలి ఎంతగానో దోహదపడుతుందన్నారు. విద్యార్థులు ప్రతి రోజు సుమారు 5 లీటర్ల నీటిని తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. సత్యసాయి అన్నపూర్ణ ట్రస్టుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు లోకేశ్వర్, చంద్రశేఖర శర్మ, మల్లేశం, చంద్రమౌళి, ఎస్ఎంసి ఛైర్మన్ రేఖ, అంగన్‌వాడి టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి అధికారులు ఐక్యంగా కృషి చేయాలి

**- విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తుల వినతి**

మిరుదొడ్డి, మార్చి 14, మనం న్యూస్ః గ్రామం అభివృద్ధి కోసం అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని సర్పంచ్ రాములు, ఎంపిటిసి సుతారి నర్సింలు అన్నారు. మంగళవారం మిరుదొడ్డి గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామసభలో ప్రజలు పలు సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా ఒక్క గుంట భూమి ఉన్నా రిజిస్ట్రేషన్ చేసేలా చూడాలని అధికారులను కోరారు. మిరుదొడ్డి సబ్ స్టేషన్ నుండి లక్ష్మీనగర్ గేటు వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు త్వరలోనే పరిష్కరించడం జరుగుతుందని ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. మిరుదొడ్డిని అన్ని రంగాల్లో అభివృద్ధిపరుచుకునేందుకు ప్రజలతోపాటు అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఫయీమ్, ఉప సర్పంచ్ కనకయ్య, పాలకవర్గ సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కంటివెలుగును ప్రారంభించిన సర్పంచి

నిజామాబాద్ రూరల్ మార్చి 14 (మనం న్యూస్) మండలంలోని బర్దీపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచి సుజన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రామస్తులు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచి గంగారెడ్డి, నాయకులు పద్మరావు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్‌వియం ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మిరుదొడ్డి, మార్చి 14, మనం న్యూస్ః పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలందించాలనే ఉద్దేశ్యంతో గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మోతె సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని మోతె గ్రామంలో సర్పంచ్ శ్రీనివాస్



ఆధ్వర్యంలో లక్ష్మక్కపల్లి ఆర్‌వియం ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సుమారు 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. తాను అడగగానే స్పందించి వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు ఆర్‌వియం ఆసుపత్రి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మమత, ఆర్‌వియం వైద్యులు మనోజ్, దివ్య, సంయుక్త, మార్కెటింగ్ మేనేజర్ లక్ష్మణ్,



గణేష్‌రెడ్డి, ప్రకాష్, ఉప సర్పంచ్ మానస రంజిత్, పాలకవర్గ సభ్యులు మయస చంద్రంతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# రికార్డుల కోసం ఆడను..

### మూడేళ్లపాటు సెంచరీ చేయకపోవడం బాధించింది
### స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ



న్యూఢిల్లీ: టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టెస్టుల్లో సెంచరీ కరవు తీర్చుకున్నాడు. దాదాపు 1200 రోజుల తర్వాత సుదీర్ఘ ఫార్మాట్‌లో మూడంకెల స్కోరును అందుకున్నాడు. అతడు ఆస్ట్రేలియాతో జరిగిన నాలుగో టెస్టులో భారీ శతకం (186) బాదాడు. ఈ టెస్టు డ్రాగా ముగియడంతో బోర్డర్-గావస్కర్ ట్రోఫీని భారత్ 2-1 తేడాతో కైవసం చేసుకుంది. మ్యాచ్ ముగిసిన అనంతరం విరాట్ కోహ్లీతో భారత ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ చిట్ చాట్ చేశాడు. ఈ సందర్భంగా 'మూడేళ్లపాటు టెస్టుల్లో సెంచరీ చేయకపోవడం కష్టంగా అనిపించిందా' అని ద్రవిడ్.. కోహ్లీని ప్రశ్నించాడు.దానికి కోహ్లీ.. 'నిజం చెప్పాలంటే.. నా సొంత తప్పిదాలే నేను చాలాకాలం పాటు సెంచరీకి దూరంగా ఉండేలా చేశాయి. మూడంకెల మార్క్‌ని పొందాలనే తపన ఒక బ్యాటర్‌గా మీలో కూడా ఉంటుందనుకుంటున్నా. మనమందరం ఏదో ఒక దశలో ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొన్నాం. అది నా విషయంలో కాస్త ఎక్కువ కాలంపాటు కొనసాగిందని భావిస్తున్నా. నేను 40 లేదా 45 పరుగులతో సంతోషంగా ఉండే ఆటగాడిని కాదు. ఈ మ్యాచ్‌లో నేను 40 పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఇక్కడ 150 పరుగులు చేయగలనని, ఆ రన్స్ నా జట్టుకు ఉపయోగపడతాయని తెలుసు. క్లిష్ట పరిస్థితుల్లో జట్టు కోసం మంచి ప్రదర్శన చేసినపప్పుడల్లా గర్వపడతాను' అని చెప్పాడు.'మూడేళ్ల పాటు టెస్టుల్లో శతకం చేయకపోవడం నన్ను బాధించి ంది. అయితే, రికార్డులు, మైలురాళ్ల కోసం నేను ఎప్పుడూ ఆడను. అసలు వాటి గురించి పట్టించుకోను. కానీ, అందరూ సెంచరీ గురించే మాట్లాడుతున్నారు. నేను వారందరికీ ఎల్లప్పుడూ చెప్పేది ఒక్కటే.. జట్టు కోసం వీలైనంత ఎక్కువ సేపు బ్యాటింగ్ చేయడం, ఎక్కువ పరుగులు చేయడం నాప్రధాన లక్ష్యం. అందులో భాగంగానే సెంచరీ రావాలనుకుంటా. హోటల్ బాయ్ నుంచి బస్ డ్రైవర్, లిఫ్ట్‌లో ఉన్న వ్యక్తి వరకు ప్రతీ ఒక్కరూ మాకు సెంచరీ కావాలని అడిగారు. ఇది నాకు కాస్త ఇబ్బంది కలిగించింది' అని సమాధానమిచ్చాడు.

## నువ్వు బౌలింగ్ చేస్తే.. నేనేం చేయాలి?

### పుజారా బౌలింగ్‌పై అశ్విన్



న్యూఢిల్లీ: బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలోని ఆఖరి టెస్టు మ్యాచ్ డ్రాగా ముగిసిన విషయం తెలిసిందే. ఫలితం తేలేట్లు కనిపించకపోవడంతో ఐదో రోజు చివరి సెషన్‌లో ఛెతేశ్వర్ పుజారా, శుభ్మన్ గిల్‌లతో బౌలింగ్ చేయించాడు టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ. వీరిద్దరూ ఒక్కొక్క ఓవర్ వేయగానే ఇరు జట్ల కెప్టెన్లు మ్యాచ్‌ను ముగించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇక పుజారా బౌలింగ్ చేసిన ఫొటోను ట్వీట్ చేస్తూ రవిచంద్రన్ అశ్విన్ సరదాగా ట్విటర్‌లో ఓ వ్యాఖ్య రాసుకొచ్చాడు. దానికి పుజారా అంతే సరదాగా బదులిచ్చాడు. వరుస ట్వీట్లతో వీరిద్దరి మధ్య జరిగిన సంభాషణ ఇలా సాగింది!అశ్విన్ : నువ్వు (పుజారా) బౌలింగ్ చేస్తే.. నేనేం చేయాలి.. నా జాబ్ వదులుకోవాలా?పుజారా : కాదు.. ఇది నాగ్‌పూర్ టెస్టులో నువ్వు వన్ డౌన్‌లో నైట్ వాచ్‌మ్యాన్‌గా వచ్చినందుకు కృతజ్ఞతగా చేశా.అశ్విన్ : నీ ఉద్దేశం మంచిదే. అయితే దీన్ని ఎలా కృతజ్ఞత అంటారో అర్థం కావడం లేదు?పుజారా : బౌలింగ్‌లో నీకు విశ్రాంతినివ్వడం వల్ల.. భవిష్యత్‌లో అవసరమైతే వన్ డౌన్‌లో మళ్లీ బ్యాటింగ్‌కి వెళ్లొచ్చు కదా.ఇలా ట్విటర్లో వీరి మధ్య సరదాగా జరిగిన సంభాషణ.. క్రికెట్ అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇక ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో అశ్విన్ టాప్ వికెట్ టేకర్ (25 వికెట్లు)గా నిలిచిన విషయం తెలిసిందే. రవీంద్ర జడేజా (22 వికెట్లు)తో కలిసి సంయుక్తంగా ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అందుకున్నాడు.



## ఐపీఎల్ మధ్యలోనే ఆటగాళ్లను ఇంగ్లండ్‌కు పంపిస్తాం

### టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని వరుసగా నాలుగో సారి టీమిండియా కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. సోమవారం నాడు నాలుగో టెస్టు డ్రాగా ముగియడంతో సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో సొంతం చేసుకుంది. అంతేకాకుండా న్యూజిలాండ్‌పై శ్రీలంక ఓడిపోవడంతో ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ బెర్తును కూడా ఖరారు చేసుకుంది. దీంతో ఫైనల్లో ఆసీస్‌తో తలపడనుంది.అయితే వెంటనే ఐపీఎల్, ఆ తర్వాత డబ్ల్యూటీసీ ఫైనల్ ఉండటంతో ఆటగాళ్లపై వర్క్ లోడ్ పడనుంది. ఈ విషయంపై కెప్టెన్ రోహిత్ శర్మ కూడా స్పందించాడు. ప్లేయర్లపై భారం పడకుండా ఉండేందుకు జట్టు మేనేజ్‌మెంట్ ఐపీఎల్ 2023 జరుగుతున్నప్పుడే డబ్ల్యూటీసీ సన్నాహాల్లో భాగంగా కొంతమందిని ముందే ఇంగ్లండ్‌కు పంపిస్తామని తెలిపాడు. 'ఇది మాకు కాస్త ఇబ్బందైన విషయమే. మేము డబ్ల్యూటీసీ ఫైనల్ ఆడబోయే ఆటగాళ్లందరితోనూ నిరంతరం టచ్‌లో ఉంటాము. వారి వర్క్ లోడ్‌ను పర్యవేక్షించి వారికి ఎలా ఉందో చూస్తాం. మే 21 నాటికి లీగ్ మ్యాచ్‌లు ముగుస్తాయి. ఐపీఎల్ ప్లే ఆఫ్ నుంచి ఆరు జట్లు తప్పుకుంటాయి. కాబట్టి ఎవరెవరు అందుబాటులో ఉంటారో వారిని వీలైనంత వరకు ఇంగ్లండ్‌కు పంపిస్తాం. వీలైనంత వరకు కొంత సమయం వారిని పర్యవేక్షిస్తాం' అని రోహిత్ శర్మ అన్నాడు.డబ్ల్యూటీసీలో జట్టు ఎంపిక తను పెద్ద సమస్యని అనుకోవట్లేదని హిట్ మ్యాన్ తెలిపాడు. 'ఐపీఎల్ ఫైనల్లో ఆడే ఆటగాళ్లు డబ్ల్యూటీసీలో ఉండేవాళ్లు కాదనే అనుకుంటున్నా. ఒకవేళ ఉన్నా ఒకరు లేదా ఇద్దరు మాత్రమే. మిగిలినవారంతా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లో ఆడతారు. ఇది పెద్ద సమస్య అని నేను అనుకోవట్లేదు' అని రోహిత్ శర్మ స్పష్టం చేశాడు.సోమవారం నాడు న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టులో శ్రీలంక ఓడిపోయింది. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో లంకేయులు ఓడిపోవడంతో భారత్‌కు మార్గం సుగమమైంది. దీంతో టీమిం డియా డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్తును ఖరారు చేసుకుంది. జూన్ 9న ఇంగ్లండ్‌లోని ఓవల్ వేదికగా జరగనున్న డబ్ల్యూటీసీ ఫైనల్లో ఆస్ట్రేలియాతో తలపడనుంది.

# వన్డే సిరీస్ నుంచి తప్పుకున్న ఆసీస్ కెప్టెన్..




### మరోసారి జట్టు పగ్గాలు ఆయనకే..

న్యూఢిల్లీ: భారత్‌తో టెస్టు సిరీస్‌ను కోల్పోయిన ఆస్ట్రేలియాకు మరో బ్యాడ్ న్యూస్ అందింది. వన్డే సిరీస్‌కు ఆస్ట్రేలియా రెగ్యులర్ సారథి పాట్ కమిన్స్ అందుబాటులో ఉండడని తెలుస్తోంది. ఢిల్లీలో జరిగిన రెండో టెస్టు తర్వాత స్వదేశానికి తిరిగి వెళ్లిన పాట్ కమిన్స్.. ఇప్పుడు భారత్‌తో జరిగే వన్డే సిరీస్‌కు దూరమయ్యాడు. వన్డే సిరీస్ కోసం అతడు భారత్‌కు తిరిగి రావడం లేదని క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. దీంతో వన్డే సిరీస్‌కూ స్మిత్ సారథిగా ఉంటాడని భావిస్తున్నారు. పాట్ కమిన్స్ తన తల్లి ఆరోగ్యం క్షీణించడంతో ఆస్ట్రేలియాకు తిరిగి వెళ్లిన కమిన్స్.. ఆ తర్వాత తల్లి మరణంతో మరలా భారత్‌కు రాలేదు. ఇప్పుడు వన్డే సిరీస్ నుంచి కూడా తప్పుకున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది.

**కమిన్స్ స్థానంలో కెప్టెన్‌గా స్మిత్..**

పాట్ కమిన్స్ గైర్హాజరీలో మరోసారి స్టీవ్ స్మిత్ ఆస్ట్రేలియాకు వన్డే సిరీస్‌లో సారథ్యం వహించనున్నాడు. స్మిత్ కెప్టెన్సీలో ఆస్ట్రేలియా ఇండోర్ టెస్టులో విజయం సాధించింది. ఆ తర్వాత డబ్ల్యూటీసీ ఫైనల్‌కు టిక్కెట్‌ను పొందింది. ఇప్పుడు స్మిత్ ముందు వన్డే సిరీస్ గెలవాల్సిన బాధ్యత నెలకొంది. ఆరోన్ ఫించ్ రిటైర్మెంట్ తర్వాత పాట్ కమిన్స్ ఆస్ట్రేలియా వన్డే కెప్టెన్సీని చేపట్టాడు. ఇప్పటి వరకు కేవలం 2 వన్డేల్లోనే ఆస్ట్రేలియా కమాండ్‌ని అందుకున్నాడు.

**భారత్, ఆస్ట్రేలియా మధ్య 3 వన్డేల సిరీస్..**

భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య 3 వన్డేల సిరీస్ జరగాల్సి ఉంది. ఈ వన్డే సిరీస్‌లో తొలి మ్యాచ్ మార్చి 17న ముంబైలో జరగనుంది. ఆ తర్వాత రెండో మ్యాచ్ మార్చి 19న జరగనుంది. అదే సమయంలో వన్డే సిరీస్‌లో చివరి మ్యాచ్ మార్చి 22న జరగనుంది.

## విశాఖలో భారత్-ఆసీస్ వన్డే.. టికెట్లకు బారులు తీరిన అభిమానులు



విశాఖపట్నం: ఈ నెల 19న విశాఖపట్నంలో జరగనున్న భారత్-ఆస్ట్రేలియా రెండో వన్డే మ్యాచ్ టికెట్ల అమ్మకాలు ప్రారంభమయ్యాయి. ఆన్‌లైన్‌లో ఈ నెల 10 నుంచే అందుబాటులో ఉంచగా.. ఆఫ్‌లైన్‌లో నేటి నుంచి విక్రయిస్తున్నారు. విశాఖ నగరంలోని పీఎంపాలెం క్రికెట్ స్టేడియం-బీ మైదానం, జీవీఎంసీ మున్సిపల్ స్టేడియం, రాజీవ్ గాంధీ క్రీడా ప్రాంగణం వద్ద టికెట్ల విక్రయాలు జరుగుతున్నాయి. టికెట్ కౌంటర్ల వద్ద వేకువజాము నుంచే క్రికెట్ అభిమానులు బారులు తీరారు. టికెట్ల కోసం పలువురు మహిళలు చంటి పిల్లలతోనూ విక్రయ కేంద్రాల వద్దకు వచ్చారు. భారీగా తరలివచ్చిన అభిమానులతో విక్రయ కేంద్రాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. రద్దీని నియంత్రించేందుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కలిసొచ్చిన మాసంలో కనక వర్షం!




కొన్ని సంస్థలకు కొన్ని మాసాలు భలే కలిసి వస్తాయి. అలానే కొన్ని బ్యానర్స్ కు కొన్ని సీజన్స్ అచ్చి వస్తాయి. అప్పట్లో సంక్రాంతి అంటే ఎమ్మెస్ రాజుదే అని అనుకు నేవారు. అలానే 'దిల్' రాజును సమ్మర్ రాజు అని ముద్దుగా పిలుచుకునే వారు. ఇక శివరాత్రి వచ్చిందంటే సూపర్ గుడ్ ఫిలిమ్స్ వాళ్ళ సినిమా ఏదో ఒకటి విడుదలై, విజయం సాధిస్తుందని చెప్పుకునేవారు. అలా చూస్తే సితార ఎంటర్ టైన్ మెంట్స్ కు ఫిబ్రవరి మాసం కలిసొచ్చినట్టు అనిపిస్తోంది. ఎందుకంటే ఈ సంస్థ తాజాగా నిర్మించిన ద్విభాషా చిత్రం 'సార్' సోమవారంతో విజయవంతంగా 25 రోజులు పూర్తి చేసుకుని ఇంకా థియేటర్లలో సక్సెస్ ఫుల్ గా సాగుతోంది. నిజానికి ధనుష్ నటించిన ఈ సినిమా విడుదల కాగానే కొందరు పెదవి విరిచారు. నితిన్ హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో సూర్యదేవర నాగవంశీ నిర్మించిన 'భీష్మ' ఫిబ్రవరి 21, 2020న విడుదలై చక్కని విజయాన్ని సాధించింది. ఆ సినిమా మంచి ఊపులో ఉండగానే కరోనా ఫస్ట్ వేవ్ కారణంగా థియేటర్లు మూత పడటంతో పూర్తి స్థాయి సక్సెస్ ను నిర్మాత పొందలేకపోయారు. అయితే ఆ లోటును గత యేడాది ఫిబ్రవరి 12న విడుదలైన 'డీజే టిల్లు' సినిమా తీర్చేసింది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా విమల్ కృష్ణ తెరకెక్కించిన 'డీజే టిల్లు' యూత్ ను విశేషంగా ఆకట్టుకుని ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడు దానికి సీక్వెల్ కూడా రూపుదిద్దుకుంటోంది. ఇక గత యేడాది ఫిబ్రవరి 25న వచ్చిన పవన్ కళ్యాణ్ 'భీమ్లా నాయక్' సూపర్ ఓపెనింగ్స్ ను పొందింది. ఇక ఆ సెంటిమెంట్ ను నిజం చేస్తూ ఈ యేడాది ఫిబ్రవరి 17న వచ్చిన 'సార్' మూవీ సైతం చక్కని విజయాన్నే అందుకుంది. అయితే దానికి ముందు ఫిబ్రవరి 4న వచ్చిన 'బుట్టబొమ్మ' మాత్రం పరాజయం పాలై నిరాశను కలిగించింది. ఓవర్ ఆల్ గా చూసినప్పుడు ఫిబ్రవరి సితార ఎంటర్ టైన్ మెంట్ కు కలిసొచ్చిన మాసంగా చెప్పుకోవాలి.

### అందరి చూపు ఆ ఒక్క మాటమీదే

## ఆర్ఆర్ఆర్‌పై బన్నీ ప్రశంసల వర్షం..



ఆర్ఆర్ఆర్.. ఆస్కార్ అందుకొని ఇండియా గురించే ప్రపంచం మొత్తం మాట్లాడుకొనేలా చేసింది. నాటు నాటు సాంగ్ బెస్ట్ ఒరిజినల్ సాంగ్‌గా ఆస్కార్ అందుకున్న విషయం తెల్సిందే. ఇకఅవార్డు రావడం ఆలస్యం.. ఇండియా మొత్తం ఒకటే మాట.. ఆర్ఆర్ఆర్. రాజమౌళిని ప్రతి ఒక్కరూ ఆకాశానికి ఎత్తేస్తున్నారు. సామాన్య ప్రజల నుంచి సెలబ్రిటీల వరకు ఆర్ఆర్ఆర్ చిత్ర బృందాన్ని ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. ఇక టాలీవుడ్ స్టార్ హీరోలు, సినీ, రాజకీయ ప్రముఖులు చిత్రబృందానికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అయితే ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మాత్రం అవార్డు వచ్చాకా ఒక ట్వీట్‌తో కూడా వారికి శుభాకంక్షలు తెలపలేదు అని సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే ఆయన పుష్ప 2 షూటింగ్‌లో బిజీగా ఉండడంతో ట్వీట్ చేయడం కొంచెం లేట్ అయిందని తెలుస్తోంది. శుభాకాంక్షలు కొంచెం లేట్‌అయినా లేటెస్ట్‌గా ఆర్ఆర్ఆర్ చిత్ర బృందంలో ఒక్కరిని కూడా మర్చిపోకుండా శుభాకాంక్షలు చెప్పుకొచ్చాడు బన్నీ. కీరవాణి గారు, చంద్ర బోస్ గారు, ప్రేమ్ రక్షిత్ మాస్టర్, రాహుల్, కాళభైరవ మీకు నా అభినందనలు. ప్రపంచాన్ని మీ స్టెప్స్‌తో మైమరిచిపోయేలా చేసిన గ్లోబల్ స్టార్, నా ప్రియమైన సోదరుడు రామ్ చరణ్, ఇండియా ప్రైడ్ ఎన్టీఆర్ మీకు అభినందనలు. ఇక ఈ అద్భుతం వెనుక ఉన్న మనిషి ఎస్ఎస్ రాజమౌళికి అభినందనలు. ఆర్ఆర్ఆర్.. భారతదేశం మొత్తం హృదయానికి హత్తుకునేలా చేసిన ఇండియన్ సినిమా' అంటూ చెప్పుకొచ్చాడు. ఇక ట్వీట్ మొత్తంలో బన్నీ, ఎన్టీఆర్ ను ఇండియా ప్రైడ్ అనడం చాలా అంటే చాలా స్పెషల్ అని అభిమానులు చెప్పుకొస్తున్నారు. ఎన్టీఆర్.. భారతదేశం గర్వించదగ్గ నటుడు అని జక్కన్న ఎన్నోసార్లు చెప్పుకొచ్చాడు. ఇప్పుడు అదే విషయాన్నీ బన్నీ సైతం అంగీకరించి.. మన ఇండియా గర్వం అని రాసుకురావడం అద్భుతమని అభిమానులు చెప్పుకొస్తున్నారు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది.

# మనం సినిమా

## అలా ఉండడానికి ఇష్టపడతాను..

### బ్యూటీ సీక్రెట్ చెప్పిన తమన్నా



మిల్కీ బ్యూటీ తమన్నా తనకు నచ్చిన వస్త్రధారణ గురించి చెప్పింది. ఎప్పుడూ క్యాజువల్‌గా ఉండడానికి ఇష్టపడతానని తెలిపింది. తాజాగా లాక్మే ఫ్యాషన్ వీక్లో పాల్గొన్న ఈ నటి వయ్యారంగా ర్యాంప్ వాక్ చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో తమన్నా మాట్లాడుతూ. తనకు సౌకర్యవంతంగా ఉండే దుస్తులను మాత్రమే ధరిస్తానని తెలిపింది. ''నా జుట్టు అంటే నాకు చాలా ఇష్టం. దాని కోసం ఎక్కువ కాస్మోటిక్స్ ఉపయోగించను. ఎప్పుడూ సహజంగా ఉండేలా చూస్తాను. అందుకే ఉల్లిపాయ రసాన్ని వాడతాను'' అని తన బ్యూటీ సీక్రెట్ చెప్పింది. ఇక గత కొన్ని రోజులుగా ఈ అమ్మడు తరచూ వార్తల్లో ఉంటోన్న విషయం తెలిసిందే. నటుడు విజయ్ వర్మతో రిలేషన్లో ఉందనే వార్త కొన్ని రోజులుగా వైరలవుతుంది. దీనిపై తాజాగా ఈ భామ మీడియాకు కాస్త ఘాటుగానే సమాధానం చెప్పింది. ''మేమిద్దరం కలిసి ఓ సినిమాలో నటించాం. అప్పటి నుంచి మాపై రూమర్స్ ప్రచారం చేస్తున్నారు. దీనిపై అందరికీ స్పష్టత ఇవ్వాల్సిన అవసరం లేదు'' అని వెల్లడించింది ఇక తన అందంతో ప్రేక్షకులను ఆకట్టుకునే తమన్నా ప్రస్తుతం అగ్ర హీరోల సరసన నటిస్తోంది. చిరంజీవితో కలిసి 'భోళా శంకర్'లో ఆడిపాడనుంది. తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్‌తో కలిసి 'జైలర్'లో సందడి చేయనుంది. వీటితోపాటు 'బోలేచుడియన్', 'భంద్రా' చిత్రాల్లో నటిస్తోంది.

## 'ఆహా' కోసం బాలయ్య కొత్త అవతారం..

### న్యూ లుక్ పిక్స్ వైరల్



నందమూరి నట సింహం బాలకృష్ణ ప్రస్తుతం కెరీర్ పరంగా దూసుకెళ్తున్నాడు. ఒకవైపు వరుసగా సినిమాలు చేస్తూనే.. మరోవైపు యాడ్స్.. యాంకరింగ్ చేస్తూ సత్తా చాటుతున్నాడు. ఇప్పటికే ఆయన హోస్ట్‌గా చేసిన టాక్ షో 'అన్‌స్టాపబుల్' సూపర్ హిట్ అయింది. ఆహా ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న ఈ టాక్ షోతో బాలయ్య క్రేజ్ మరింత పెరిగింది. ఇక ఇదే జోష్‌తో మరోసారి ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమయ్యాడు ఈ నందమూరి నటసింహం. ఆహాలో స్ట్రీమింగ్ కాబోతున్న మ్యూజిక్ కాంపిటీషన్ షో ఇండియన్ ఐడల్ రెండో సీజన్‌లో బాలయ్య గెస్ట్‌గా మెరవబోతున్నాడు. ఇప్పటికే ఈ కాంపిటీషన్ షో కోసం 12 మంది కంటెస్టెంట్స్‌ని ఫైనల్ చేశారు. ఈ 12 మందిని పరిచయం చేస్తూ సెకండ్ సీజన్ మొదటి ఎపిసోడ్‌లో నందమూరి బాలకృష్ణ లైవ్ డ్యాన్స్ పర్ఫామెన్స్ ఇవ్వనున్నారు. దీనికి సంబంధించిన ఫోటోలను ఆహా ట్వీట్ చేసింది. గతంలో ఇంతకు ముందెన్నపుడు చూడని బాలయ్యను చూస్తారంటూ ట్విట్టర్‌లో పేర్కొంది. ప్రస్తుతం బాలయ్యకు సంబంధించిన న్యూ లుక్స్ పిక్స్ వైరల్ అవుతున్నాయి.

# టాప్-1లో ఎన్టీఆర్!

### భారీగా పెరిగిన ఆస్కార్స్-2023 వీక్షకులు



95వ ఆస్కార్ అవార్డుల కార్యక్రమం అంగరంగ వైభవంగా ముగిసింది. 'ఆర్ఆర్ఆర్', 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' చిత్రాలు అవార్డులతో మురిశాయి. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమాన్ని ప్రపంచవ్యాప్తంగా సుమారు 18.7 మిలియన్ మంది వీక్షించారట. ఈ ఈవెంట్‌ను ప్రత్యక్ష ప్రసారం చేసిన ఏబీసీ ఈ మేరకు ప్రాథమిక గణాంకాలను వెల్లడించింది. గతేడాదితో పోలిస్తే వీక్షకుల సంఖ్య 12శాతం పెరిగింది. అయితే, గతంలో జరిగిన కొన్ని వేడుకలతో పోలిస్తే ఇది తక్కువే. ఆస్కార్ పురస్కారాల సంబరం మొదలైన తర్వాత హెచ్బీవో, హెచ్‌బీవో మ్యాక్స్‌లలో ప్రసారమైన 'ది లాస్ట్ ఆఫ్ అజ్' ఫినాలేను 8.2 మిలియన్ల మంది వీక్షించడం గమనార్హం. గతంలో నేషనల్ ఫుట్ బాల్ లీగ్ 'సూపర్ బౌల్' తర్వాత అత్యధికమంది వీక్షించే కార్యక్రమం ఆస్కార్ వేడుక. 2018 వరకూ 30 మిలియన్ వ్యూవర్స్‌కు ఏమాత్రం తగ్గేది కాదు. అయితే, 2014 నుంచి ఈ వేడుకను చూసే వారి సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. 2021లో 9.85 మిలియన్ వ్యూవర్స్‌కు పడిపోయింది. గతేడాది 16.6 మిలియన్ల మంది ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని వీక్షించారు. ఆస్కార్ వేడుకలను వీక్షించే వారి సంఖ్య క్రమంగా తగ్గిపోతుండ టంపైనా విమర్శలు వస్తున్నాయి. ఒక్క సెలబ్రిటీ కూడాఈ పురస్కార ప్రదా నోత్సవాన్ని చూడాలని అభిమానులకు విజ్ఞప్తి చేయకపోవడం శోచనీయమని పలువురు విమర్శిస్తున్నారు. ఈ ఏడాది ఆస్కార్ ఉత్తమ చిత్రం రేసులో రెండు బిలియన్ డాలర్లకు పైగా వసూళ్లను సాధించిన 'టాప్‌గన్: మావెరిక్', 'అవతార్: ది వే ఆఫ్ వాటర్' వంటి బ్లాక్ బస్టర్ మూవీలు ఉన్నాయి. ఆ చిత్ర బృందాలు, నటీనటులుఎవరూ కనీసం ప్రచారం కూడా చేయలేదు. మరోవైపు ప్రపంచవ్యాప్తంగా కేవలం100 మిలియన్ డాలర్లను వసూలు చేసిన 'ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్' ఉత్తమ చిత్రంగా అవార్డుతో సహా ఏడు ఆస్కార్లను తన ఖాతాలో వేసుకుంది.

**మొదటి స్థానంలో ఎన్టీఆర్**

ఆస్కార్ అవార్డుల వేడుక సందర్భంగా సోషల్ మీడియా, న్యూస్ మీడియాలోఅత్యధికంగా ప్రస్తావించిన నటుల జాబితా (టాప్ మేల్ మెన్షన్స్)లో ఎన్టీఆర్ నం.1 స్థానంలో నిలిచినట్లు సోషల్‌మీడియాను విశ్లేషించే నెట్‌బేస్ క్విడ్ తెలిపింది. ఆయన తర్వాత రామ్‌చరణ్ ఉన్నారు. ఉత్తమ సహనటుడిగా అవార్డు దక్కించుకున్న 'ఎవ్రీథింగ్' నటుడు కె హుయ్ ఖ్యాన్, ఉత్తమ నటుడు బ్రెండన్ ఫ్రేజర్ (ది వేల్), అమెరికన్ యాక్టర్ పెడ్రో పాస్కల్‌లు తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అలాగే అత్యధిక సార్లు ప్రస్తావించిన సినిమాగానూ 'ఆర్ఆర్ఆర్' నిలిచింది. ఆ తర్వాత 'ది ఎలిఫెంట్ 'విస్పరర్స్', 'ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్', 'ఆల్ క్వైట్ ఆన్ ది వెస్ట్రన్ ఫ్రంట్', 'అర్జెంటీనియా 1985' చిత్రాలు ఉన్నాయి. ఇక నటీమణుల విషయానికొస్తే, మిషెల్ యో, లేడీ గాగా, ఏంజిలా బస్సెట్, ఎలిజిబెత్ ఓల్సెన్, జైమి లీ కర్టిస్లు ఉన్నారు.

## సలార్ కోసం సూపర్ ప్లాన్..



టాలీవుడ్‌లో క్రేజీ కాంబినేషన్లో రూపొందుతోంది సలార్ మూవీ. పాన్ ఇండియా స్టార్స్ గా మారిన హీరో ప్రభాస్, డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తున్న ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. బాలుహుబలితో ఇండియన్ స్టార్ మారాడు ప్రభాస్. ఇక కేజీఎఫ్ తో మోస్ట్ వాంటెడ్ డైరెక్టర్ అయ్యాడు ప్రశాంత్ నీల్. మరి వీరిద్దరి కలయికలో వస్తున్న సినిమా అంటే మాములుగా ఉండదు. ఇప్పటికే చాలా వరకు షూటింగ్ పార్ట్ పూర్తి చేస్తున్న సల్లార్ మూవీ.. తొందరలో థియేటర్లలో సందడి చేయడానికి రెడీ అవుతోంది. కేజీఎఫ్ మూవీని నిర్మించిన హోంబ్యానర్ హోంబలే ఫిలిమ్స్ పై సలార్ తెరకెక్కిస్తున్నారు. ప్రశాంత్ నీల్ సాలార్ కోసం యాక్షన్ సీక్వెన్స్‌తో పెద్దగా వెళ్లాలని ప్లాన్ చేస్తున్నాడు. సాలార్ యాక్షన్ సన్నివేశాల కోసం హోంబలే ఫిలమ్స్ భారీ బడ్జెట్ కేటాయించింది. పాన్ ఇండియా సినిమాగా తెరకెక్కుతున్న సలార్లో శృతిహాసన్ కీ రోల్లో నటిస్తోంది. మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. విజయ్ కిరగందూర్ నిర్మిస్తోన్న ఈ సినిమా పాన్ ఇండియన్ లెవల్లో దక్షిణాది భాషలతో పాటు హిందీలో భారీ స్థాయిలో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో సినిమాకి మంచి బజ్ క్రియేట్ చేయాలని డైరెక్టర్ ప్రశాంత్ నీల్ భావిస్తున్నాడు. సినిమా రిలీజ్ కంటే ముందే సలార్ కోసం భారీ ప్రమోషనల్ క్యాంపెయిన్ నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నాడని టాలీవుడ్ టాక్. ప్రమోష న్లో భాగంగా ఈ సమ్మర్లో సలార్ మువీకి సంబంధించిన పోస్టర్లు, టీజర్, గ్లింప్స్ వీడియో ఓ వైపు సినిమా షూటింగ్ పార్ట్, పోస్ట్, ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ పూర్తి చేస్తూ ప్రమోషన్ పై కూడా చాలా ఫోకస్ పెట్టాడన్న వార్త ఫిల్మ్ నగర్లో చక్కర్లు కోడుతోంది. సలార్ రిలీజ్కు 3 నెలల ముందు నుంచే ప్రభాస్తో కలిసి ప్రమోషన్ చేయాలని ప్లాన్ చేశాడట డైరెక్టర్. బాహుబలి, కేజీఎఫ్తో ప్రభాస్, ప్రశాంత్ నీల్ మార్కెట్ భారీగా పెరిగింది. దీంతో సినిమాకు క్రేజ్ తీసుకురావాలని భావిస్తున్నాడట.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.